


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342 పేజీలు : 10+4 వెల : 6.50



రాహుల్ యాత్రకు మణిపూర్ బ్రేక్ 2లో

జగ్గారెడ్డి హుటాహుటిన ఢిల్లీకి పయనం 3లో


# ప్రపంచ ఆర్థికవృద్ధికి భారత్ మూలస్తంభం

-ప్రధాన మంత్రి మోడీ



బుధవారం వైబ్రెంట్ గుజరాత్ సదస్సులో పలు దేశాధినేతలతో ప్రధాని మోడీ

**గాంధీనగర్,జనవరి 10:** ప్రపంచ ఆర్థికాభివృద్ధికి మూలస్తంభంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోందని ప్రధాని మోడీఅన్నారు. భవిష్యత్తులో ప్రపంచంలోనే తృతీయ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అంతర్జాతీయ ఏజెన్సీల అధ్యయనంలో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన 'గుజరాత్ అంతర్జాతీయ సదస్సు 2014'లో ప్రధాని పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జయిద్ అల్ నహ్యాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాక భారత్-యూఏఈ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మోడీ అన్నారు.' ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్థిరత్వానికి మూల స్తంభంగా, విశ్వమిత్రగా సమస్యలకు పరిష్కారాలు కనుగొనగలిగే సాంకేతిక కేంద్రంగా, ప్రతిభావంతులైన యువత కలిగిన శక్తివంతమైన కేంద్రంగా భారత్‌ను అంతర్జాతీయ సమాజం చూస్తోంది. ఉమ్మడిలక్ష్యాలను నర్దేశించుకుని వాటిని సాధించగలమనే భావనను ప్రపంచ దేశాలకు భారత్ కలిగించింది. ఇటీవలే భారత్ 75ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను చేసుకుంది. రాబోయే 25ఏళ్లు భారత్‌కు అమృతకాలం. ఈ 25ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచంలో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనేందుకు నాది భరోస్థాఅని ప్రధాని మోడీ తెలిపారు. భారతదేశ చరిత్రలో నరేంద్రమోడీ అత్యంత విజయవంతమైన ప్రధాని అని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేశ్ అంబానీ అన్నారు. గుజరాత్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఆయన.. ప్రధాని నాయకత్వంపై ప్రశంసలు కురిపించారు.

## టీఎస్‌పీఎస్‌సి ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు ఆమోదం



### వారంలో కొత్త కమిషన్.. ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి మార్గం సుగమం అయింది. పెండింగ్‌లో ఉన్న తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు ఆమోదం పొందాయి. కమిషన్ ఛైర్మన్, ముగ్గురు సభ్యుల రాజీనామాలను గవర్నర్ తమిళ సై బుధవారం ఆమోదించారు. కమిషన్ ఛైర్మన్, ముగ్గురి సభ్యుల రాజీనామా ఆమోదంలో తప్పుడు ప్రచారం జరుగు తున్న నేపథ్యంలో గవర్నర్ కార్యాలయం స్పష్టత ఇచ్చింది. గవర్నర్‌కు టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డితో పాటు సభ్యులు ఆర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ బండి లింగారెడ్డి, కారెం రవీందర్‌రెడ్డి రాజీనామాలపై బిజినెస్ రూల్స్ ప్రకారం ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించడం. వాటిపై ఏజీతో న్యాయ సలహా తీసు కోవడం అలాగే ఇప్పటికే టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీల నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో వారి రాజీనామాలపై ≫2

# ఇక కొత్త విద్యుత్ పాలసీ

### నిపుణులతో చర్చలు

### 24 గంటల పాటు నిరంతర కరెంటు

### 200 యూనిట్ల ఉచిత సరఫరాకు గ్రీన్ సిగ్నల్

### విద్యుత్ సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి



బుధవారం విద్యుత్ శాఖపై సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త విద్యుత్ పాలసీని తీసుకురావాలని రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా శాసనసభతో పాటు, విద్యుత్ రంగ నిపుణులతోనూ విస్తృతంగా చర్చ జరపా లని భావిస్తోంది. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్ పాలసీలను అధ్యయనం చేసి వాటిలో మెరుగైన విధానాలను క్రోడీకరించనుంది. తదుపరి ఈ చర్చలు, అధ్యయనంలో వచ్చిన అంశాల ఆధారంగా విద్యుత్‌కు నూతన పాలసీకి సంబంధించి విధివిధానాలను రూపొందించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబుతో కలిసి విద్యుత్ శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, 24 గంటల విద్యుత్ సరఫరా, విద్యుత్ సంస్థల ఉత్పత్తి, కొత్తగా ఉత్పత్తి చేయడా నికి తీసుకోవాల్సి నచర్యలు, ఎన్నికల్లో ఇచ్చినహామీమేరకు గృహజ్యోతి ≫2

## పిసిసి చీఫ్ రేసులో ఆరుగురు!

**హైదరాబాద్, జనవరి 10,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టడంతో టిపిసిసి ప్రెసిడెంట్ పోస్టుపై ఆశలు పెంచుకునే నాయకులు రోజురోజుకు పెరుగుతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యలు చేపట్టి నెలరోజులు గడిచాయి. ఐఎఎస్,ఐపిఎస్, ఐఎఫ్‌ఎస్ తోపాటు గ్రూప్ వన్ క్యాడెర్ అధికారులు బదిలీ చేసి కార్యనిర్వాహక టీమ్ తనదైన శైలిలో ఏర్పాటు ≫2

## కాళేశ్వరం రికార్డులపై వారంలో నివేదిక

### క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు

**హైదరాబాద్, జనవరి10,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం సాంకేతిక, ఆర్థిక నిర్వహణలోపాలు విశ్లేషించే పనిలో పద్దారు విజిలెన్స్ అధికారులు. విజిలెన్స్ అధికారులు జలసౌధ కార్యాలయం నుంచి మొదలు కొని మేడిగడ్డవరకు 12 కార్యాలయాల్లో పది బృందాలు 50మంది అధికారులు మంగళవారం ఏకకాలంలో దాడులు చేశారు. మంగళవారం దాదాపు అర్ధరాత్రి వరకు ≫2

## షిండేదే శివసేన



2లో

### 40 మందిపై అనర్హత వేటు పిటిషన్లు డిస్మిస్

### నిర్ణయాన్ని ప్రకటించిన మహారాష్ట్ర స్పీకర్



6లో

## నాంపల్లి స్టేషన్‌లో వాల్‌ను ఢీ కొన్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్

### పట్టాలు తప్పిన మూడు బోగీలు.. పలువురికి గాయాలు





VISIT YOUR NEAREST NEXA DEALERSHIP OR LOG ON TO WWW.NEXAEXPERIENCE.COM TO BOOK YOUR TEST DRIVE.

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

CONTACT YOUR NEAREST NEXA DEALER: HYDERABAD: NEXA MALAKPET (GEM MOTORS INDIA PVT LTD PH: 04047474949), NEXA KUKATPALLY (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), NEXA GACHIBOWLI (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), NEXA QCITY ROAD (SAI SERVICE PVT LTD PH: 04066588133), NEXA BANJARA HILLS (VARUN MOTORS PH: 04067263433), NEXA JUBLIEE (RKS MOTORS PH: 04066588489), NEXA LB NAGAR (KALYANI MOTORS PH: 04071326633), NEXA MUSHEERABAD (THE MITHRA AGENCIES PH: 04067263455), NEXA RAIDURGAM (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), NEXA LUMBINI PARK (RKS MOTORS PH: 04067263307), BEGUMPET: NEXA BEGUMPET (VARUN MOTORS PH: 040-71327598), ATTAPUR: NEXA ATTAPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071328907), MIYAPUR: NEXA MIYAPUR (JAYABHERI AUTOMOTIVE PH. 9100053502), SECUNDERABAD: NEXA BOWENPALLY (AUTOFIN LIMITED PH: 04071326637), NEXA SAINIKPURI (VARUN MOTORS PH: 04071326630), WARANGAL: NEXA WARANGAL EAST (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), KARIMNAGAR: NEXA RAMPUR (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), NIZAMABAD: NEXA NIZAMABAD EAST (VARUN MOTORS PH: 04071326631), NALGONDA: NEXA NALGONDA NORTH (PAVAN MOTORS PVT LTD PH: 04071326557), KHAMMAM: NEXA WYRA ROAD (PARAMSHIVA MOTORS PH: 04071326638), MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320).

Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only.



2400 కిలోలతో తయారు చేసిన భారీ గంటలు అయోధ్యలోని రామాలయంలో ప్రతిష్ఠించడానికి సిద్ధంగా ఉన్న దృశ్యం

## పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల క్లియరెన్స్‌కు 31వరకు గడువు పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు క్లియర్ చేసుకునేందుకు గడువును సర్కారు ఈ నెలాఖరు వరకు పొడిగించింది. గత నెల 26వ తేదీన మొదలైన ఈ పథకం బుధవారం సాయంత్రంతో ముగియగా చివరి రోజున అనేక మంది చలాన్లు చెల్లించేందుకు ముందుకు రాగా సాంకేతిక కారణాల వల్ల జరిమానాలు చెల్లించలేక పోయారు. దీనిపై వాహనదారుల నుంచి అందిన విజ్ఞప్తుల మేరకు చలాన్ల చెల్లింపు గడువును ప్రభుత్వం జనవరి 31వ తేదీ వరకు పొడిగించింది. గడచిన 14 రోజుల వ్యవధిలో కేవలం 35 శాతం మేరకు పెండింగ్ చలాన్లు క్లియర్ అయ్యాయి. మొత్తం మీద మూడు కోట్ల 59 లక్షల పెండింగ్ చలాన్లు వుండగా ఇందులో ఇప్పటి వరకు కోటి ఐదు లక్షలకు పైగా చలాన్లు క్లియర్ అవ్వగా దీనిద్వారా సర్కారు ఖజానాకు సుమారు 107 కోట్ల రూపాయలు జమా అయ్యాయి. ఈ పథకంలో భాగంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, ఫోర్ వీలర్లకు 60 శాతం, ఆర్టీసీ బస్సులు, తోపుడు బళ్లకు 90%, భారీ వాహనాలకు 50 శాతం రాయితీ ఇస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం విదితమే. గత ఏడాది రాయితీ ప్రకటించిన సమయంలో 45 రోజుల వ్యవధిలో 300 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. ఇదిలావుండగా పెండింగ్ చలాన్ల చెల్లింపు విషయంలో వాహనదారులకు ఏమైనా సందేహాలు వుంటే 040 27852721, 8712661690 (వాట్సాప్) నంబర్లలో సంప్రదించాలని అధికారులు వెల్లడించగా ఈ నంబర్లకు ఫోన్ చేస్తే ఎవరూ స్పందించడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ఇందులో మొదటి నంబర్ పనిచేయక పో గా రెండవ నంబర్ రింగ్ అవుతున్నా ఎవరూ ఫోన్ తీయడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

## టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్, సభ్యుల రాజీనామాలు ఆమోదం

>> నిర్ణయం తీసుకోవడానికి ఎదురు చూసినట్లు గవర్నర్ కార్యాలయం స్పష్టం చేసింది. గవర్నర్ కార్యాలయంలో ఎక్కడా ఆలస్యం జరగలేదని స్పష్టం చేసింది. వివరాలను తెలుసుకునే క్రమంలో సమయం పట్టిందని.. మొత్తం వివరాలను తెలుసుకుని న్యాయ సలహా అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం కమిషన్ ఛైర్మన్‌తోపాటు.. ముగ్గురు సభ్యుల రాజీనామాల ఆమోదం కోసం ఈ నెల 9న పంపించారని.. ఫైల్ వచ్చిన వెంటనే గురువారం ఇప్పటికే ప్రశ్నాపత్రాల లీకేజీలో కొనసాగుతున్న విచారణలు, మరియు భవిష్యత్‌లో జరిగే ఎలాంటి క్రిమినల్ ప్రొసీడింగ్స్‌కి పక్షపాతం లేకుండా నలుగురి రాజీనామాలను గవర్నర్ ఆమోదించినట్లు గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ ప్రక్రియలో నిరుద్యోగ యువత ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగ యువతకు హామీ ఇస్తున్నట్లు గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. టీఎస్‌పీఎస్సీ నిర్వహించే వివిధ పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి రావడంతో కమిషన్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన అంశంలో ఛైర్మన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఛైర్మన్‌ను తొలగించడంతోపాటు బోర్డును ప్రక్షాళన చేయాలని రాజకీయ పార్టీలు నిరుద్యోగులు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, ముగ్గురు సభ్యుల రాజీనామాను గవర్నర్ ఆమోదించడంతో కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మార్గం సుగమమయింది. ఇప్పటికే కమిషన్‌ను ప్రక్షాళన చేయాలని భావించిన సర్కార్‌కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గవర్నర్ నిర్ణయంతో కొత్త కమిషన్‌ను నియమించడం సులువు కానుంది. అయితే ఇప్పటికే కూడా మరో ఇద్దరు సభ్యులు కోట్ల అరుణకుమార్, సుమిత్ర ఆనంద్ తనోబా సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా ప్రభుత్వం నియమించబోయే ఛైర్మన్‌తోపాటు ఎంత మందిని సభ్యులను నియమిస్తారో చూడాల్సి ఉంది. ఇద్దరు సభ్యులు ఉన్నందున మరో 8 మంది సభ్యులతోపాటు ఛైర్మన్‌ను నియమించుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేసిన తరువాత ఉద్యోగాల నియామక ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, ముగ్గురు సభ్యుల రాజీనామాలను గవర్నర్ ఆమోదించిన నేపథ్యంలో కొత్త కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఛైర్మన్, సభ్యుల నియామకాలను చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నట్టు తెలిసింది. కొత్త ఛైర్మన్, సభ్యుల ఎంపిక ప్రక్రియ వారం నుంచి 10 రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న ఇద్దరు కమిషన్ సభ్యుల తొలగింపు కోసం నిరుద్యోగులు కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## వారంలో నివేదిక

>> తనిఖీలు నిర్వహించిన అధికారులు కంప్యూటర్ హార్డ్‌డిస్క్, ఇతర రికార్డులు సీజ్ చేసివాటిని హైదరాబాద్‌కు తరలించారు. బుధవారం మధ్యాహ్నం నుంచి తీసుకొచ్చిన సమాచారం విశ్లేషణ చేసే పనిలో వున్నారు. సాంకేతిక పరమైన అంశాల కోసం జెఎన్‌టియు ఇంజనీరింగ్ హైదరాబాద్ అధికారులను ఆర్థిక పరమైన లోపాలను విశ్లేషించేందుకు సిఎల సహకారం విజిలెన్స్ అధికారులు తీసుకుంటున్నారు. వారి ఇచ్చే సూచనలు నమోదు చేసి వారం పదిరోజుల్లో నివేదికను ముఖ్యమంత్రికి ఇచ్చే అవకాశం వుంది. దాని ఆధారంగా ఆయా పోలీస్ స్టేషన్లలో బాధ్యులపై కేసులు కూడా నమోదు చేసే అవకాశం వుందని నిపుణులు అంటున్నారు.

**విజిలెన్స్ విచారణ హర్షణీయం: నిరంజన్**

మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు కారణమైన సాంకేతిక ఆర్థిక అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేయడం హర్షణీయమని టిపిసిసి సీనియర్ నేత నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ సిట్టింగ్ జడ్జితో విచారణ జరపడానికి ముఖ్యమంత్రి లేఖరాయడం జరిగిందని ఆయన తెలిపారు. కాళేశ్వరం నుంచి రెండు టిఎంసిలు నీటిని తరలించడలేదు మూడో టిఎంసి నీటిని తరలించడానికి ఏర్పాట్లు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. సమగ్రవిచారణ వీటిపై జరుపాలని ఆయన కోరారు.

# షిండేదే శివసేన

### 40 మందిపై అనర్హత వేటు పిటిషన్లు డిస్మిస్

### నిర్ణయాన్ని ప్రకటించిన మహారాష్ట్ర స్పీకర్

**ముంబయి, జనవరి 10:** ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన అసలైన శివసేన పార్టీ అని మహారాష్ట్ర శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ప్రకటించారు. 2022 నుంచి నడుస్తున్న ముఠాల నేపథ్యంలో ఇరువర్గాలు సుప్రీం కోర్టువరకూ వెళ్లాయి. ఈనేపథ్యంలో 40 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్‌థాకరే వర్గం స్పీకర్‌కు సైతం ఫిర్యాదుచేసింది. సుదీర్ఘకాలం పాటు నలిగిన ఈ వివాదంలో ఎట్టకేలకు స్పీకర్ నర్వేకర్ షిండేవర్గమే అసలైన శివసేన అని తీర్పు చెప్పారు. వారిని సస్పెండ్‌చేయలేమని ప్రకటించారు. రాజ్యాంగం నిబంధనలనూ అనుసరించి ఎన్నికల కమిషన్ నివేదికలను పరిగణనలోకి తీసుకుని నాయకత్వ క్రమాన్ని నిర్ణయించగలమని అన్నారు. ఇరువర్గాల వాదనలను పరిశీలించిన స్పీకర్ ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని వర్గమే అసలైన శివసేన అని ప్రకటించారు. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయలేమని కూడా స్పష్టంచేసారు. పార్టీ రాజ్యాంగంలో కూడా అధ్యక్షుడుగా ఉద్ధవ్‌థాకరేకు ఏక్‌నాథ్‌షిండేను తొలగించే అధికారాలు లేవని పార్టీరాజ్యాంగప్రతిలో కూడా ఎక్కడకూడా పొందుపరచలేదని అన్నారు. అంతేకాకుండా థాకరే కూడా రాజ్యాంగప్రతిని ఎన్నికల కమిషన్‌కు ఇవ్వలేదన్నారు. గత ఏడాదిజూన్‌నుంచి పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ వాటిని డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించారు. శివసేన వైరి వర్గాలు ఏక్‌నాథ్‌షిండే బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేసారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్‌షిండేను గద్దెదించి షిండే పదవిలోకి వచ్చారు. ఎన్నికలకమిషన్‌నుంచి వచ్చిన రాజ్యాంగ ప్రతులను అనుసరించి తన నిర్ణయాలనుప్రకటిస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు సుదీర్ఘంగా విన్న తర్వాత షిండేవర్గమే అసలైన శివసేనగా గుర్తించినట్లు వెల్లడించారు

# ఇక కొత్త విద్యుత్ పాలసీ

>> పథకానికి 200 యూనిట్లను అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి,వివిధ విద్యుత్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, రత్యక్షంలో విద్యుత్ వినియోగం, డిస్కమ్‌ల పనితీరు,ఆర్థిక పరిస్థితిపై కూడా వివరాలను సిఎంకు అధికారులు అందించారు. ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలు,వాటిలోని అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కువ ధర చెల్లించే విధంగా జరిగిన ఒప్పందాలకు కారణాలేమిటో కూడా నివేదించాలని ఆదేశించారు. బహిరంగ మార్కెట్‌లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో, ఈ కంపెనీల నుంచే విద్యుత్ కొనుగోళ్లు చేయాలని సిఎం ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యుత్ రంగ నిపుణులు, వివిధ రాష్ట్రాల విద్యుత్ విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసిన శాసనసభలో చర్చించి తెలంగాణ రాష్ట్ర సమగ్ర విద్యుత్ విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి వరకూ సరైన విద్యుత్ పాలసీని రూపొందించకపోవడంతో వివిధ రకాల సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న విద్యుత్ విధానాలను అధ్యయనం చేసి, ఆయా రాష్ట్రాల్లోని విద్యుత్ పరిస్థితులు, మెరుగైన విధానం ఏ రాష్ట్రంలో ఉందో లోతుగా పరిశీలించి నివేదికలను సమర్పించాలన్నారు. అలాగే తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి, విద్యుత్ కంపెనీల మధ్య ఆర్థిక సంవత్సరాల వారీగా జరిగిన ఒప్పందాలు, వాటిలోని కీలక అంశాలు, విద్యుత్ కొనుగోలు నిమిత్తం చెల్లించిన ధరలు తదితర వాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి వాటి పూర్తి వివరాలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడ తక్కువ ధరకు విద్యుత్ లభిస్తుందో ఆ కంపెనీల నుండి కొనుగోలు చేయాలని చెప్పారు. తాము ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహ జ్యోతి పథకం ద్వారా ఇంటికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ పరంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి, మరిన్ని ఉత్పత్తి సంస్థలను ఏర్పాట్లు చేయడానికి ఉన్న అవకాశాలను, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న వాటి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. విద్యుత్ దుర్వినియోగాన్ని అరికట్టాలని, నాణ్యత పెంచాలని సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్‌కో సిఎండి రిజ్వి, ఎస్పీడీసీఎల్ సిఎండి ఫారూఖి, ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్‌బొజ్జా, సీఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుధవారం లండన్‌లోని స్వామినారాయణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# పిసిసి చీఫ్ రేసులో ఆరుగురు!

>> చేసుకున్నారు. మరోవైపు మేడిగడ్డ ఘటనపై విజిలెన్స్ విచారణ, ఫార్ములా ఈ రేసులను రద్దుచేయడంతో పాటు సదరు బాధ్యులైన అధికారికి షోకాజు నోటీసులు జారీచేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాలనపై క్రమంగా పట్టు సాధిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు త్వరలోనే జరుగబోతున్న తరుణంలో ముఖ్యమంత్రి పదవితో పాటు పార్టీ నిర్వహణ చేయడం రేవంత్‌కు కష్టం కాగలదేమో అన్న మిషతో ఆ పదవిని ఆశించే వారు చర్చను లేవనెత్తారు. సామాన్య కార్యకర్తలు మాత్రం లోక్‌సభ ఎన్నికల వరకు రేవంత్‌రెడ్డిని టిపిసి అధ్యక్షపదవిలో కొనసాగిస్తే కనిష్టంగా 12 ఎంపి స్థానాలు గరిష్టంగా 16 ఎంపి స్థానాలు గెలుసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు. వచ్చే నాలుగనెలల పాటు టిపిసిసి అధ్యక్షుడి మార్పు చేయాల్సిన అవసరం లేదని కార్యకర్త మనోగతం. ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్‌రావ్‌ఠాక్రేను మార్పు చేసి దీపాదాస్ మున్షీ నియమించడంతో, ఇక టిపిసిసి చీఫ్ పోస్ట్ మార్పువుంటుదనే ఆశతో సీనియర్ నేతలు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ మొదలు పెట్టారు. టి పిసిసి చీఫ్ పోస్ట్ రేస్‌లో టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పుజయప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యేలు గడ్డం వివేకానంద, కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ టి.సంతోష్‌కుమార్‌లు పోటీ పడుతున్నారు. జగ్గారెడ్డి సంగారెడ్డి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఓటమిపాలైనారు.జీవన్‌రెడ్డి జగిత్యాలలో పోటీ చేసి ఓడిపోయారు. ఓటమి కారణంగా మంత్రి పదవి దక్కని జీవన్‌రెడ్డి కనీసం టిపిసిసి అధ్యక్షపదవైనా పొందాలని కాంక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దక్షిణ తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఉత్తర తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే వారికి టిపిసిసి అధ్యక్షపదవి ఇవ్వాలనే యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలిసింది. ఎస్సీ,బిసి వర్గాలకు చెందిన వారిని టిపిసిసి అధ్యక్షపీఠంపై కూర్చోబెట్టాలని బలంగా హైకమాండ్ కట్టుబడి వున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. దీనితో మాజీ ఎమ్మెల్సీ మున్నూరుకాపు సామాజికవర్గం అజాతశత్రువు టి.సంతోష్‌కుమార్ పేరును రాహుల్‌గాంధీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది.బిజెపి మాజీ అధ్యక్షుడు కరీంనగర్ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కి ధర్మపురి అరవింద్‌కు బంధువు కావడం కూడా ఆయనకు ప్లస్‌పాయింట్ కాగా బిఆర్‌ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లోకి తిరిగి రావడం ఆయన ఎంపికకు మైనస్‌పాయింట్ అని అంటున్నారు.అదేవిధంగా వరంగల్‌కు చెందిన కొండమురళీధర్‌రావు పేరు కూడా టిపిసిసి చీఫ్ రేసులో వున్నజాబితాలో రాజకీయ పరిశీలకులు చేర్చారు. ఏది ఏమైనా టిపిసిసి అధ్యక్షపదవి బిసి,ఎస్సీ వర్గాలకు దక్కే అవకాశం వుంది. లోక్‌సభ ఎన్నికల తరువాత మార్పు చేస్తే ఎస్సీ, బిసిలకు అంతకు ముందు మార్పు చేస్తే ఓసిలకు మాత్రమే ఈ పదవి దక్కుతుంది. పార్టీ నిర్వహణకు నిధులు సమకూర్చడం కూడా అత్యంత అవసరం.

# రాహుల్ యాత్రకు మణిపూర్ బ్రేక్

**ఇంఫాల్, జనవరి 10:** కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టనున్న భారత్‌న్యాయ్ యాత్రకు ఆదిలోనే హంస పాదు ఎదురైంది. ఈ భారత్ న్యాయ్ యాత్రను మణిపూర్ నుంచి ముంబై వరకు నిర్వహిం చాలని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మణిపూర్‌లో భారత్ న్యాయ్ యాత్ర చేపట్టడానికి అక్కడి ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ముందుగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన ప్రకారం ఇంఫాల్ తూర్పు జిల్లా హట్టాకంగ్జిబుంగ్ నుంచి ఈ నెల 14నుంచి భారత్ న్యాయ్ యాత్ర ప్రారంభంకావాల్సి ఉంది. అయితే ఈ యాత్రకు మణిపూర్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. భారత్ న్యాయ్ యాత్రకు అనుమతి ఇవ్వాల్సిందిగా మణిపూర్ కాంగ్రెస్ కమిటీ చీఫ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘచంద్ర తమ పార్టీ నేతలతో కలిసి సిఎం ఎన్ బీరేన్‌సింగ్‌తో సమావేశం అయ్యారు. రాహుల్‌గాంధీ మణిపూర్‌లో చేపట్టనున్న యాత్రకు అనుమతి ఇవ్వాల్సిందిగా కాంగ్రెస్ నేతలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అయితే మణిపూర్‌లో ప్రస్తుతం నెలకొన్న శాంతి భద్రతల పరిస్థితి కారణంగా యాత్రకు అనుమతి ఇవ్వడం కుదరదని కాంగ్రెస్ నేతలకు సిఎం బీరేన్ సింగ్ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అమావాస్య సా.5.27,పూర్వాషాఢ సా.5.38
వ.రా.12.51-2.18, దు.ఉ.10.31-11.16
2) మ.2.59-3.44, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం :** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న అవసరాలకు డబ్బు అందుతుంది. ధనలాభం.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం :** ఇతరుల విషయంలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు. వాహన యోగం.

**మకరం :** కాంట్రాక్టులు లభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సిఎంఒ అధికారులకు శాఖల కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రభుత్వం మరో కార్యదర్శిని నియమించింది. ఐఏఎస్ అధికారి మాణిక్‌రాజ్ సిఎం కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆరుగురు కార్యదర్శులు, ఓఎస్డీకీ ముఖ్యమంత్రి కార్యాలయం శాఖలను కేటాయించింది. సిఎం ముఖ్యకార్యదర్శి ఐఏఎస్ వి.శేషాద్రి: ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణ, సమన్వయంతో పాటు జిఏడీ, శాంతిభద్రతలు,హోం,ఆర్థిక, ప్రణాళిక,న్యాయ, అసెంబ్లీ, ల్యాండ్ రెవెన్యూ విభాగాలు, కార్యదర్శి కె.మాణిక్‌రాజ్: విద్యుత్,ఇరిగేషన్, విద్య, ఎక్సైజ్,వాణిజ్య పన్నుల,గనుల శాఖలు, సిఎం కార్యదర్శి,ఐఎఫ్‌ఎస్ డి. జి. చంద్రశేఖర్‌రెడ్డి: అటవీ,పర్యావరణం,శాస్త్ర, సాంకేతిక,వ్యవసాయ, పశుసంవర్ధక, పౌరసరఫరాలు,రవాణా, ఆర్‌అండ్‌బీ, హౌజింగ్, పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖలు,సిఎం కార్యదర్శి,ఐపిఎస్ అధికారి షానవాజీ ఖాసీం: ముఖ్యమంత్రి భద్రతా వ్యవహారాలతో పాటు బీసీ, మైనారిటీ సంక్షేమం, విపత్తుల నిర్వహణ,క్రీడల విభాగాల బాధ్యతలు, సిఎం ప్రత్యేక కార్యదర్శి,ఐడిఈఎస్ అధికారి బి.అజిత్‌రెడ్డి: ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్లు, సిఎంఆర్‌ఎఫ్,మున్సిపల్, పరిశ్రమలు, ఐటీ, కార్మిక,ఉపాధి,సమాచార శాఖలు కేటాయించారు.

## సిఎం వెంట దావోస్‌కు వెడుతున్న అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. 15 నుంచి 18 వరకు దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు సిఎం హాజరు కానున్నారు. దావోస్‌కు సిఎం రేవంత్‌రెడ్డితో పాటు సిఎంవో ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, ఐటీ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్,సిఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి(ఐడిఈఎస్) పెట్టు బడుట ప్రోత్సాహాఖ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఇ.విష్ణువర్ధన్‌రెడ్డి(ఐఎఫ్‌సి), చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ తఫ్సీర్ ఇక్బాల్,భద్రతా అధికారి గుమ్మి చక్రవర్తి, మీడియా ప్రతినిధి క్రి శ్రీరాం, సపోర్టెడ్ స్టాఫ్ ఉదయ్ సింహా తదితరులు వెళ్లనున్నారు.
సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ నుంచి లండన్ వెళ్లి అక్కడి నుంచి మూడు రోజులు పర్యటించే అవకాశం ఉంది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 344833
2nd Prize Rs.7000/- 13359
3rd Prize Rs.3500/-
09588 21608 23914 24574 26544
75866 76553 77082 79115 92981
4th Prize Rs.200/-
0512 3095 3276 3878 5487 5836 6892
7580 7930 9433
5th Prize Rs.100/-
1063 1848 4225 4445 5805 6827 7767
7972 9572 9875
6th Prize Rs.50/-
0072 2140 4123 5423 6593 8329 9444
0305 2190 4304 5441 6660 8535 9479
0360 2329 4311 5537 6706 8599 9483
0484 2473 4356 5673 6709 8640 9510
0537 2620 4534 5695 6782 8725 9521
0566 2767 4625 5762 6899 8753 9532
0726 2996 4628 5779 7060 8870 9577
0975 3119 4674 5940 7165 8953 9728
1056 3254 4760 6006 7264 8987 9985
1066 3341 4782 6103 7282 9079 9986
1255 3476 4858 6258 7290 9237
1298 3669 4967 6297 7882 9255
1593 3796 5074 6475 7921 9268
1911 3839 5175 6552 8124 9336
2039 3928 5185 6582 8201 9398

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 116784
2nd Prize Rs.7000/- 16950
3rd Prize Rs.3500/-
06399 22887 28234 54102 56260
66621 67818 71902 73121 92779
4th Prize Rs.200/-
1075 1699 2228 2810 3587 4391 5025
5191 9488 9832
5th Prize Rs.100/-
2329 2349 2499 2692 4299 5632 6516
7248 8288 9518
6th Prize Rs.50/-
0021 1067 2706 4513 6166 7732 8864
0165 1098 2998 4700 6290 7928 9018
0279 1299 3051 4705 6298 7960 9022
0289 1455 3477 4900 6609 8004 9250
0311 1503 3617 4984 6814 8121 9270
0333 1620 3634 4991 6904 8153 9349
0415 1638 3651 5286 6922 8267 9478
0500 1662 3719 5359 6928 8319 9590
0567 1730 3763 5713 6990 8376 9865
0632 1782 3802 5740 7035 8439 9990
0660 1852 3860 5741 7260 8469
0664 1936 4107 5806 7331 8522
0703 2218 4276 5813 7429 8680
0741 2342 4433 6080 7468 8682
0786 2683 4437 6095 7721 8727

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 588692
2nd Prize Rs.7000/- 19148
3rd Prize Rs.3500/-
10385 16185 17186 35330 44123
51056 65741 67258 68550 80702
4th Prize Rs.200/-
0487 1687 1740 2268 3404 3869 4671
5736 5779 9828
5th Prize Rs.100/-
1729 1850 2680 2974 3122 4312 4721
6768 9095 9152
6th Prize Rs.50/-
0292 1966 3581 4852 6801 7999 9301
0407 2260 3766 4928 6878 8007 9446
0526 2604 3768 4971 6983 8215 9518
0530 2860 3784 5444 7163 8236 9709
0703 2885 3788 5521 7197 8324 9746
0901 2915 3831 5627 7467 8605 9839
0957 2937 3883 5756 7539 8694 9852
1388 3025 4016 5863 7576 8702 9889
1441 3041 4183 5869 7585 8794 9954
1555 3077 4504 6058 7708 8976 9956
1722 3184 4571 6162 7718 9015
1747 3202 4731 6164 7763 9022
1754 3325 4769 6171 7787 9037
1805 3381 4776 6484 7815 9088
1904 3445 4835 6629 7846 9123

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 483861
2nd Prize Rs.7000/- 59986
3rd Prize Rs.3500/-
09089 28622 32208 44058 48234
51614 57008 60280 61520 68372
4th Prize Rs.200/-
1739 2079 2957 4650 5698 6215 6552
7121 8674 9727
5th Prize Rs.100/-
0235 1800 2327 5266 5881 7324 7418
9455 9501 9973
6th Prize Rs.50/-
0020 1746 3088 4456 5662 6731 8755
0205 1802 3210 4855 5720 6909 9216
0221 1826 3293 4896 5787 7350 9249
0479 1886 3305 5161 5907 7469 9424
0637 1938 3462 5230 5943 7656 9535
0696 1948 3497 5251 6015 7672 9706
0903 2054 3501 5281 6039 7743 9717
1058 2066 3504 5299 6227 7790 9797
1196 2101 3652 5499 6229 7851 9839
1267 2594 3669 5517 6336 8009 9881
1355 2644 3692 5530 6377 8151
1357 2689 3969 5546 6380 8227
1419 2946 4102 5581 6514 8298
1548 3010 4123 5585 6577 8311
1744 3038 4396 5659 6694 8743

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 275835
2nd Prize Rs.7000/- 26464
3rd Prize Rs.3500/-
02106 05152 28822 30809 50570
52388 53789 70161 86661 95374
4th Prize Rs.200/-
0311 1108 1180 1943 4094 5876 6063
7706 7813 8249
5th Prize Rs.100/-
2107 3339 4391 4438 6217 6675 6902
7564 7949 8458
6th Prize Rs.50/-
0013 1626 2449 3667 4644 6311 8821
0081 1706 2591 3851 4778 6346 8984
0309 1720 2609 3920 5005 6366 8994
0548 1756 2788 3953 5129 6500 9055
0880 1964 2892 3959 5192 6884 9169
0963 1994 2909 4010 5224 6969 9178
1049 2022 2935 4019 5330 7310 9400
1065 2086 3031 4148 5349 7889 9448
1067 2124 3037 4163 5408 8079 9883
1091 2220 3084 4255 5480 8340 9970
1120 2221 3113 4336 5500 8342
1363 2296 3274 4420 5823 8370
1536 2362 3424 4454 5850 8426
1566 2370 3518 4471 6064 8562
1569 2446 3650 4504 6300 8579

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 831733
2nd Prize Rs.7000/- 05262
3rd Prize Rs.3500/-
06385 26203 26470 32709 34458
63202 64681 65800 77213 90284
4th Prize Rs.200/-
0052 0167 1253 1362 1878 2372 3472
4800 5779 9151
5th Prize Rs.100/-
0706 2618 3278 4729 5882 6538 7934
7974 8678 9633
6th Prize Rs.50/-
0062 1501 2498 4325 5231 6905 8720
0242 1585 2542 4386 5237 6940 8972
0341 1594 2549 4565 5315 6979 9030
0403 1716 2572 4648 5344 7357 9081
0410 1881 2607 4659 5354 7530 9097
0547 1900 2663 4661 5686 7687 9477
0580 1906 2698 4672 5836 7826 9552
0583 2003 2993 4685 6276 7850 9602
0616 2079 3241 4799 6659 7882 9872
0647 2155 3555 4874 6676 8045 9959
0850 2180 3575 4905 6690 8048
0961 2181 3888 5058 6758 8311
1073 2286 3996 5162 6793 8474
1302 2425 4004 5193 6811 8609
1494 2452 4316 5197 6860 8682

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 619236
2nd Prize Rs.7000/- 57609
3rd Prize Rs.3500/-
00114 00554 09943 14256 52102
55136 56500 71640 74623 95002
4th Prize Rs.200/-
0525 1740 1969 2005 2658 3483 4865
4956 5067 6265
5th Prize Rs.100/-
0330 2458 2559 3647 4473 5311 6176
7699 7726 8709
6th Prize Rs.50/-
0000 1948 3414 5107 6225 7596 9196
0139 2011 3709 5164 6270 7715 9249
0195 2086 3719 5271 6295 7903 9290
0776 2533 3829 5324 6382 8058 9358
0875 2576 3936 5390 6440 8232 9371
1030 2691 4101 5398 6646 8307 9385
1131 2746 4108 5460 6964 8329 9456
1159 2761 4157 5583 6966 8347 9519
1421 2870 4312 5654 7084 8376 9558
1461 2906 4476 5713 7104 8403 9805
1493 2969 4556 5758 7120 8494
1674 3054 4645 5859 7139 8565
1682 3061 4909 6011 7274 8591
1688 3167 4970 6057 7359 8714
1812 3260 5049 6086 7405 9014

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 742680
2nd Prize Rs.7000/- 87735
3rd Prize Rs.3500/-
12779 20096 35709 56537 56963
60332 71880 75818 81544 82799
4th Prize Rs.200/-
0431 3202 4594 4925 5266 6206 6602
7440 8307 8905
5th Prize Rs.100/-
0063 0329 0687 1224 2901 3945 5889
7334 7584 7860
6th Prize Rs.50/-
0174 2051 3383 4741 6045 7310 9128
0365 2070 3567 4823 6132 7348 9184
0527 2490 3617 4835 6239 7496 9240
0646 2513 3777 4936 6264 7557 9300
0651 2562 3844 4950 6508 7678 9374
0676 2608 3995 4967 6525 7988 9770
0983 2847 4125 5195 6540 8150 9783
1027 2946 4213 5271 6629 8365 9807
1355 3068 4276 5277 6674 8436 9863
1492 3178 4425 5350 6715 8505 9906
1619 3211 4438 5421 6980 8533
1713 3240 4453 5462 6985 8726
1761 3262 4499 5583 7122 8948
1919 3312 4633 5662 7156 8952
1992 3365 4660 5865 7301 9124

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:10/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 939638
2nd Prize Rs.7000/- 58814
3rd Prize Rs.3500/-
13853 24197 31528 41522 53360
53578 56847 69137 86147 96676
4th Prize Rs.200/-
0572 1085 1909 2887 4312 4376 5064
7507 8839 8977
5th Prize Rs.100/-
2095 4247 4538 4684 5753 6048 6323
6879 7913 8176
6th Prize Rs.50/-
0329 1474 3296 4019 6145 7598 8714
0334 1476 3339 4549 6164 7802 8855
0347 1595 3372 4759 6374 7867 8947
0393 1678 3424 4777 6426 7917 9096
0554 1739 3455 4948 6450 7943 9115
0639 2132 3613 5089 6559 8036 9119
0646 2238 3627 5173 6611 8188 9656
0658 2406 3630 5467 6646 8260 9780
0662 2551 3650 5520 6756 8328 9837
0700 2877 3815 5577 6842 8457 9946
0710 2996 3864 5582 6882 8483
0712 3076 3871 5702 7025 8579
0773 3092 3886 5891 7321 8639
1034 3149 3907 6033 7365 8668
1305 3172 4017 6047 7473 8693

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 837622
2nd Prize Rs.7000/- 54725
3rd Prize Rs.3500/-
02138 07667 10617 12846 29896
34859 37309 40728 90905 95194
4th Prize Rs.200/-
0491 1813 2092 2433 3102 4108 4777
5906 7532 8077
5th Prize Rs.100/-
0978 3726 4194 4803 6665 7835 8245
8447 9139 9403
6th Prize Rs.50/-
0011 1428 2762 4086 5272 6731 8367
0018 1582 2805 4167 5288 7174 8540
0033 1632 2864 4265 5436 7197 9068
0107 1640 2877 4358 5450 7257 9138
0156 1798 2940 4561 5592 7345 9159
0204 1877 2991 4632 5657 7367 9196
0255 1965 3078 4681 5869 7549 9496
0329 2015 3086 4719 5898 7656 9727
0411 2017 3147 4727 5943 7718 9759
0576 2071 3555 4739 5993 7990 9800
0733 2207 3614 4835 6195 8026
1125 2307 3646 4875 6251 8038
1191 2429 3746 4939 6376 8169
1256 2439 3767 4951 6454 8209
1333 2653 4059 5189 6517 8272

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:10/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 965896
2nd Prize Rs.7000/- 76383
3rd Prize Rs.3500/-
19557 21612 32805 43347 54238
65182 65748 76609 87448 98417
4th Prize Rs.200/-
1172 1388 2829 2872 4920 5493 6513
8378 8877 9252
5th Prize Rs.100/-
0506 2409 5121 5507 5727 5794 6006
6064 8056 9242
6th Prize Rs.50/-
0071 1007 2592 4190 5977 7823 9212
0108 1080 2685 4434 6026 7840 9275
0167 1105 2742 4471 6254 7857 9589
0195 1122 2852 4798 6301 7912 9619
0218 1312 3004 5066 6392 7919 9640
0281 1493 3078 5084 6510 7997 9659
0426 1519 3615 5109 6577 8079 9701
0519 1619 3713 5227 6717 8084 9793
0632 1635 3729 5412 6892 8477 9981
0648 1647 3809 5486 6940 8496 9991
0652 1678 3863 5496 6999 8661
0667 1695 3931 5557 7207 8688
0682 1975 3948 5602 7324 8868
0692 2209 4132 5660 7335 9122
0981 2446 4141 5755 7559 9180

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 831431
2nd Prize Rs.7000/- 64153
3rd Prize Rs.3500/-
18989 29554 31846 42341 53179
64860 75790 86253 86868 97349
4th Prize Rs.200/-
0658 1788 2115 3333 3453 4001 4060
5480 7770 8715
5th Prize Rs.100/-
1839 2551 3594 3832 4032 5578 5741
8197 8370 9451
6th Prize Rs.50/-
0037 1674 2859 4162 5494 8220 9610
0050 1692 2920 4301 5514 8239 9657
0354 1713 2986 4518 5580 8402 9726
0361 1785 3054 4617 5623 8523 9740
0557 1836 3097 4655 5971 8563 9770
0558 1852 3111 4742 5981 8565 9832
0647 1915 3138 4763 6464 8592 9853
0846 1984 3291 4799 6959 8904 9910
0902 2150 3867 5130 7160 9017 9911
1010 2153 3906 5156 7628 9112 9947
1035 2458 3919 5314 7703 9146
1102 2461 3947 5356 7717 9262
1134 2496 4018 5401 7731 9336
1368 2523 4088 5427 7784 9375
1636 2857 4121 5446 8131 9439

# సంక్రాంతి సెలవులతో జనం పల్లెబాట

### బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో పెరిగిన రద్దీ

### సొంత ఊళ్లకు వెళుతున్న వారు జాగ్రత్తలు పాటించాలంటున్న పోలీసులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండగ సందడి మొదలవడంతో నగర వాసులు పల్లెబాట పట్టారు. హైదరాబాద్‌తో పాటు శివార్లలోని లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు బయలుదేరడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో క్రమేపి రద్దీ పెరుగుతోంది. వచ్చే సోమవారం సంక్రాంతి పండగ కావడంతో నాలుగు రోజుల ముందు నుంచే పట్నంవాసులు పల్లెబాట పట్టగా దీనివల్ల బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ పెరగసాగింది. సంక్రాంతి పండగకు ఊళ్లకు వెళ్లే వారు ఎక్కువగా ఉండడంతో ఇదే అదనుగా ప్రైవేటు ట్రావెల్స్ సాధారణ ఛార్జీలకంటే అధికంగా ఛార్జీలు వసూలు చేయసాగాయి. మరోవైపు హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లేవారు తమ ఇళ్లకు జాగ్రత్తగా తాళాలు వేయాలని, అక్కడి గస్తీ పోలీసులతో పాటు స్థానిక సంక్షేమ సంఘాల నేతలకు సమాచారం ఇవ్వాలని ఆయా ప్రాంతాల పోలీసులు కోరసాగారు. ఇదే సమయంలో సంక్రాంతి పండగ వేళ కాలనీలు, బస్తీలలో ఆయా ప్రాంతాల పోలీసులు గస్తీని పెంచారు.

ఈ ఏడాది సంక్రాంతి పండగ సోమవారం వస్తుండడం, ముందుగా ఒకరోజు ఆదివారం సెలవు దినం కావడంతో ముందుగానే ప్రజలు పల్లెలకు పయనమవ్వసాగారు. గ్రేటర్ హైదరాబాద్ నుంచే తెలుగు రాష్ట్రాలకు 40లక్షల మందికి పైగా ప్రజలు పల్లెలకు తరలి వెళతారని అంచనా. గ్రేటర్ హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లేవారిలో 80 శాతం మంది ఏపికి చెందిన వారు కాగా 20శాతం మంది తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారుగా గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లలో రద్దీ పెరగసాగింది. మరోవైపు జంట నగరాలు శివారు ప్రాంతాలలో అనేక కాలనీలలో ప్రజలు సొంత ఊళ్లకు వెళుతుండడంతో ఆయా ప్రాంతాలలో పోలీసులు పహారా పెంచారు. సొంత ఊళ్లకు వెళ్లే వారు ఇళ్లకు తాళాలు వేయాలని, సిసి కెమెరాలు వుంటే అవి పనిచేసేలా చూడాలని, వీటిని దొంగలు గమనించని ప్రాంతాలలో వుంచాలని, తమ ఇళ్లపై నిఘా వుంచాలని పొరుగువారికి చెప్పాలని పోలీసులు కోరారు. దిన పత్రికలతో పాటు పాలు పోసే వారు పండగ ముగిసే వరకు ఇళ్లకు రావద్దని ముందుగానే చెప్పాలని, ఇలా చేయడం వల్ల దొంగల ఉనికి తగ్గుతుందని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు పండగల సీజన్‌లో ప్రజలు ఊళ్లకు వెళ్లిన సమయంలో దొంగలు స్వైర విహారం చేసిన ఉదంతాలు వుండడంతో ఆయా ప్రాంతాల పోలీసులు ముందు జాగ్రత్తగా గస్తీ పోలీసులను అప్రమత్తం చేశారు. కాలనీల లో సంక్షేమ సంఘాల వారు కూడా కాలనీలలో నిఘా వుంచాలని, అపరిచితులకు సంబంధించిన సమాచారం తమకు ఇవ్వాలని పోలీసులు కోరసాగారు.

# పులుల వరుస మరణాలతో హైఅలర్ట్

### గాలింపు చేపట్టిన 14 బృందాలు

### 22 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు

### కనిపించిన పులి పాదముద్రలు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త నెట్‌వర్క్:** ఆసిఫాబాద్ కొమరంభీం జిల్లా దరిగాం అటవీ ప్రాంతంలో వరుసగా పులులు మృతి చెందుతూ ఉండటంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే రెండు పెద్దపులులు మృతి చెందాయి. అందులో ఒక గాయాలతో మృతి చెందగా మరొకటి విషప్రయోగం వల్ల ప్రాణాలు కోల్పోయిందని అధికారులు గుర్తించారు. సోమవారం లభించిన పెద్దపులి కళేబరానికి సమీపంలో ఒక పశువు మృతి చెంది ఉండటాన్ని గమనించడం, అక్కడ వాలిన కొన్ని ఈగలు కూడా చనిపోయి ఉండటంతో పక్కా ప్రణాళికతో వేటగాళ్ళు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. పైగా ఈ పెద్దపులి మెడలో ఇనుప ఉచ్చును కూడా కనుగొన్నారు. అటవీ శాఖ నిబంధనల ప్రకారం వాటిని అక్కడే పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేశారు. పశుకళేబరం వద్ద నాలుగు పులులు సంచరించినట్లు గుర్తించారు. వీటిలో రెండు మృతి చెందడంతో మిగిలిన వాటి పరిస్థితి ఏమిటన్న అంశంపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ తరుణంలో బుధవారం 73వ క్యాంప్ సిబ్బంది బృందానికి పులి పాదముద్రలు కనిపించాయి. దీనితో ఈ పరిసరాల్లోనే పులులు సంచారం ఉందని గ్రహించారు. దీనితో 22 ట్రాప్ కెమెరాలను ఉపయోగించి పులుల కదలికలను బంధించే ప్రయత్నం చేస్తున్నారు. పులుల కోసం గాలించేందుకు మొత్తం ఇప్పటి వరకు 14 బృందాలు ఏర్పాటుచేశారు. పులుల జీవన విధానాన్ని పూర్తి స్థాయి అవగాహన కలిగిన అధికారులు ఈ బృందాలకు నేతృత్వం వహిస్తున్నారు. దరిగాం అటవీ ప్రాంతంలో ప్రస్తుతం పులులు మృతి చెందిన పరిసరాల్లో తరచూ పులులు సంచరిస్తూ ఉంటున్నట్లు అటవీ శాఖ అధికారులు గతంలోనే గుర్తించారు. ప్రధానంగా సంతానోత్పత్తి కోసం పెద్దపులులు ఈ ప్రాంతానికి వస్తుంటాయి. ఈ ప్రాంతంలో పెద్దపులుల జంటకు రెండు పులి పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. పులి పిల్లలు రెండు సంవత్సరాలు వచ్చే వరకు పేరెంట్ పులులతో కలిసి తిరుగుతాయి. ప్రధానంగా తల్లి పులి తన కూనలకు ఆహారం అందించే బాధ్యత తీసుకుంటుంది. క్రమంగా సంవత్సరం దాటిన తరువాత పులులు వేటకు అలవాటు పడతారు. రెండేళ్లు అయ్యే సరికి అవి పేరెంట్ పులుల నుంచి విడిపోయి స్వతంత్రంగా జీవనం సాగిస్తుంటాయి. పులులను పూర్తి స్థాయిలో సంరక్షణ కల్పించి వాటి జనాభాను పెంచేందుకు అటవీ శాఖ అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది. దీనితో పులులను గుర్తించడమే కాకుండా అవి ఎక్కడెక్కడ సంచరిస్తున్నాయన్న విషయాలను సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తుంటారు. పరిసరప్రాంతంలో అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు సంచరించినా, వేటగాళ్ల కదలికలు కనిపించినా అటవీ శాఖ అధికారులు వారిని అదుపులో తీసుకుని ప్రశ్నిస్తుంటారు. ప్రస్తుతం ఒక పులి విషప్రయోగం వల్ల మృతిచెందడం, మెడకు ఉచ్చు లభించడం వంటి ఘటనలతో వేటగాళ్ళు ఈ ప్రాంతంపై దృష్టి సారించినట్లు అధికారులు భావిస్తున్నారు.

**గ్రామస్తుల్లో ఆందోళన:** కాగా ఈ ప్రాంతంలో పెద్దపులుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గ్రామస్తులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పుడు పులుల జోలికి వెళ్లకూడదని, అటవీ చట్టాల ప్రకారం ఏదైనా ఘాతుకానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనితో పులుల వల్ల తమ గ్రామాలను ఖాళీ చేయించే ముప్పు ఉందని సమీపంలో తండాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే పులులను చంపడం ద్వారా అవి రాకుండా చూడాలని కొందరు గ్రామస్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దరిగాం, కడంబా అటవీ ప్రాంతాలు పులుల ఆవాసాలకు ఎంతో అనుకూలంగా ఉంటాయి. మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో పులులు ఇక్కడకు వస్తుంటాయి. ఇక్కడ జలవనరులు ఎక్కువగా ఉండటం, సహజసిద్ధమైన రాతిగుహాలు, దట్టమైన చెట్లు, మానవ సంచారం తక్కువగా ఉండటం, ఎక్కువ సంఖ్యలో శాకాహార జంతువులు ఉండటంతో ఆహారలభ్యత ఇక్కడ ఉండేందుకు ఆసక్తి చూపుతుంటాయి. ఆసిఫాబాద్, మంచిర్యాల, ఆదిలాబాద్, బల్లార్ష వంటి ప్రాంతాల నుంచి పులులు ఇక్కడకు వస్తున్నాయి. క్రమంగా పులుల సంచారం పెరుగుతూ ఉండటంతో పశువుల కాపర్లు, స్థానికుల్లో ఆందోళన పెరుగుతోంది. దీనితో గత ఆరేళ్లలో 8 పులులు మృత్యువాత పడ్డాయి. 2021 లో అధికారుల అంచనాల ప్రకారం 16 పెద్ద పులులు ఇక్కడ పుట్టి పెరిగినట్లు గుర్తించారు. పులుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటి సంరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడం లేదన్న విమర్శ ఉంది.

## కోర్టును తప్పుదోవ పట్టించారా, లేదా?

### గతేడాది పాటు ప్రయాణం చేసిన వివరాలివ్వండి

### చెన్నమనేనికి హైకోర్టు ఆదేశం, విచారణ12కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** జర్మనీ పౌరసత్వంతో పాటు ఇతర అంశాలపై కోర్టును తప్పుదోవ పట్టించారా? లేదా? చెప్పాలని మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌ను హైకోర్టు ప్రశ్నించింది. గత సంవత్సరం చేసిన పర్యటన వివరాలను సమర్పించాలని కోరింది. చెన్నమనేనితో పాటు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఆయన విదేశీ పర్యటన వివరాలు సమర్పించాలని బుధవారం ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. చెన్నమనేని పౌరసత్వంపై ఇవాళ మరోమారు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది రవికిరణ్ వాదించారు. 2018 ఎన్నికల సందర్భంగా చెన్నమనేని జర్మనీ పౌరసత్వం ఉన్న పాస్‌పోర్టు మీద ప్రయాణించేశారని, 2019 లో ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ ) కార్డుకు దరఖాస్తు చేసే సమయంలో జర్మనీ పౌరసత్వం ఉందని, అదే పౌరసత్వంపై ప్రయాణం చేశారని కోర్టుకు నివేదించారు.

ఈ సందర్భంగా జర్మనీ పౌరసత్వంపై ప్రయాణం చేశారా? లేదా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని చెన్నమనేని న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. బాధ్యత గల వ్యక్తులు కూడా కోర్టులను తప్పుదోవ పట్టిస్తే ఎలా అని ప్రశ్నించింది. విచారణను ఈ నెల 12కి వాయిదా వేసింది.

## ఢిల్లీకి హుటాహుటిన జగ్గారెడ్డి

### కాంగ్రెస్ వర్గాల్లో చర్చ

**హైదరాబాద్, జనవరి10,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బుధవారం హుటాహుటిన రైలులో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మంగళవారం ఆయన ప్రత్యేకంగా 20 నిమిషాల పాటు సమావేశమైన తరువాత ఆయన న్యూఢిల్లీకి వెళ్లడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రితో సమావేశం అయిన తరువాత కూడా మీడియాకు ఆ వివరాలు వెల్లడించకుండా వెల్లడం కూడా చర్చనీయాంశమైంది. రేవంత్‌రెడ్డి మంత్రి మండలిలో ఖాళీగా వున్న ఏడు మంత్రి పదవులలో ఒకటి జగ్గారెడ్డి ఆశిస్తున్నట్లు ఆయన అభిమానులు చర్చించుకుంటున్నారు. జగ్గారెడ్డి ఢిల్లీ పర్యటన వెనుక ఆంతర్యం ఎమ్మెల్సీ, లేదంటే టిపిసిసి పదవిని ఇవ్వాలనే డిమాండ్ హైకమాండ్ ముందు ఉంచడానికే అని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన వారికి రాజకీయ పునరావాసం కల్పించడం కోసం కాకుండా పార్టీ సంస్థాగత అభివృద్ధి కోసం పనిచేసిన వారికి, అసెంబ్లీ సీట్లు త్యాగం చేసిన నాయకులకు ఎమ్మెల్సీ, ఇతర నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని ఇప్పటికే ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ తెలంగాణ ముఖ్యమంత్రికి దిశను నిర్దేశించారు.కొంత మందికే పదేపదే అవకాశాలు కల్పించడం కూడదనే వాదం కూడా కాంగ్రెస్ వర్గాల్లో కొనసాగుతోన్నది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా కాంగ్రెస్ బలోపేతం చేసే వ్యక్తులకు మాత్రమే అవకాశం కల్పించాలనే పట్టుదలతో ఉన్నారు. దీనితో తూర్పు జయప్రకాశ్ రెడ్డి తప్పనిసరిగా ఢిల్లీ ప్రయాణం చేయాల్సి వచ్చింది. మెదక్ ఎంపిగా తన కూతురు జయారెడ్డి లేదంటే భార్య సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని జగ్గారెడ్డి హైకమాండ్‌ను అభ్యర్థించుకోవడానికి వెళ్లినట్లు సమాచారం.

## సీపీఎస్ రద్దు కోరుతూ ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె: సుభాష్ లంబ

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న జాతీయ సమ్మెను చేపడుతున్నట్టు అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ అధ్యక్షులు సుభాష్ లంబ, టీఎన్‌జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ తెలిపారు. టీఎన్‌జీవో కేంద్ర కార్యాలయంలో బుధవారం ఫిబ్రవరి 16 సమ్మె సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో టీఎన్‌జీవో కేంద్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, జాతీయ కార్యవర్గ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. గత నెల డిసెంబర్ 28 నుంచి 30 వరకు కలకత్తాలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశాల్లో చేసిన తీర్మానాన్ని అనుసరించి సీపీఎస్ రద్దు, ఉద్యోగుల ఆదాయపు పన్ను రూ. 10లక్షల వరకు పెంపుతోపాటు పెండింగ్ డీఏల మంజూరు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, ప్రైవేటీ కరణ రద్దు,కార్మిక చట్టాల రద్దుకు వ్యతిరేకంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులర్ చేయడం లాంటి అనేక డిమాండ్‌ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16నజాతీయసమ్మెచేస్తున్నట్లు తెలిపారు.

## పాత విధానంలో యూనివర్సిటీ అధ్యాపకుల నియామకాలు

### రిక్రూట్‌మెంట్ బోర్డుకు ఆమోదం లభించకపోవడంతో సర్కార్ నిర్ణయం!

### పార్లమెంట్ ఎన్నికల అనంతరం నియామక ప్రాసెస్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం ఇప్పటి వరకు కొనసాగుతున్న విధానంలో కొనసాగనుంది. గత ఏడాదిలో రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకాల కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన చట్టం తీసుకురావడానికి బిల్లును రూపొందించారు. అయితే అందుకు సంబంధించిన బిల్లును గవర్నర్ ఆమోదించకపోవడంతో రిక్రూట్‌మెంట్ బోర్డు నియామకం నిలిచిపోయింది. దీంతో రాష్ట్రంలోని యూనివర్సిటీలోలన చేపట్టాల్సిన నియామకాలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో గత ఏడాది నవంబర్‌లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగడం.. ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో విద్యా శాఖను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి తనదగ్గరనే ఉంచుకున్నారు. దీంతో కొద్ది రోజుల క్రితం విద్యాశాఖపై సమీక్షను ముఖ్యమంత్రి నిర్వహించారు. ఈ సమయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం అలాగే యూనివర్సిటీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంపై వివరాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయుల నియామకం కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు.. యూనివర్సిటీల్లోని నియామకాల కోసం ఏర్పాటు చేయాలనుకున్న రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లుకు ఆమోదం లభించకపోవడంపై అధికారులు వివరించారు. దీంతో కొత్తగా రిక్రూట్‌మెంట్ ఏర్పాటు చేయడం కోసం వెళితే ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం ఉంటుందని కాబట్టి పాత విధానంలోనే నియామకాలను చేపబడితే ఇబ్బందులు వస్తాయా? అని అధికారులను, ఉన్నత విద్యా మండలి వారిని కోరారు. అయితే అందుకు ఇబ్బందులు ఏమీ ఉండవని అధికారులు స్పష్టం చేశారు. దీంతో యూనివర్సిటీల్లో ఇప్పటికే నియామకం కోసం అనుమతి పొందిన సుమారు 1106 అధ్యాపక పోస్టులకు అలాగే మరికొన్ని నాన్‌టీచింగ్ సిబ్బంది నియామకాలకు సంబంధించిన నియామకాలు కూడా త్వరలో చేపట్టడానికి అధికారులు సమాయత్తం అవుతున్నారు. అయితే ఈ నియామకాలకు సంబంధించిన నియామక ప్రక్రియను పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తరువాత విద్యార్థులకు పరీక్షలు ముగియగానే ఏప్రిల్, మే నెలల్లో ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## రాజీనామా చేసిన టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్, సభ్యులను పేపర్ లీకేజీలపై విచారించాలి

### రాజకీయాలకు అతీతంగా నూతన బోర్డును ఏర్పాటు చేయాలి: ప్రభుత్వానికి ఏఐఎస్‌ఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఛైర్మన్, సభ్యుల రాజీనామాను గవర్నర్ ఆమోదించడం సరైనదేనని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తెలిపింది. కానీ వారు తెలంగాణ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని, వారి హయాంలో జరిగిన పేపర్ లీకేజీలకు సంబంధించి జరుగుతున్న విచారణలో వారిని కూడా విచారించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేపర్ లీకేజీల విచారణను జాప్యం చేయకుండా విచారణను వేగవంతం చేసి భవిష్యత్తులో ఎవరు కూడా పేపర్ లీకేజీలకు పాల్పడకుండా ఉండేటట్టు ప్రస్తుత లీకేజీదారులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. పాత ఛైర్మన్, సభ్యుల రాజీనామాతో నూతనంగా ఏర్పాటు చేసే బోర్డు పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు.

బోర్డులో విద్యావంతులు, మేధావులను ఉండేటట్టు ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా బోర్డు ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకా నోటిఫికేషన్లను, ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేయాలని పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే వాయిదా పడిన గ్రూప్స్ పరీక్షలు, డీఎస్సీ నిర్వహించి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## పార్లమెంట్ ఇంచార్జీలకు ఏఐసిసి పిలుపు, నేడు ఢిల్లీకి పయనం

**హైదరాబాద్,జనవరి 10,ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అఃలభారత కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారతదేశంపై ప్రత్యేక దృష్టిని సారించింది. కర్నాటక,తెలంగాణ, కేరళ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సంపాదించి ఎలాగైనా కేంద్రంలో పాగావేయాలనే కృతనిశ్చయంతో కాంగ్రెస్ నాయకత్వం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆదరించడంతో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు ఇక్కడి నుంచి గెలుచుకోవచ్చనే అంచనాతో కాంగ్రెస్ వుంది. తెలంగాణ ప్రభావం పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌పై కూడా పడుతుందని దీనివల్ల అక్కడ కూడా ఖాతా తెరిచే అవకాశం వుంటుందని అఖిలభారత కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. కర్ణాటక గెలుపు తెలంగాణ ఫలితాలను ప్రభావితం చేసినట్లు రాబోయే జమిలీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌ను ఈ రెండు రాష్ట్రాల ఫలితాలు ప్రభావితం చేసే దిశగా వుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో దీనికి అనుగుణంగా తెలంగాణ పార్లమెంట్ ఇంచార్జీలను సన్నద్ధం చేయడానికి దశదిశ నిర్దేశించడానికి ఏఐసిసి కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా పార్లమెంట్ ఇంచార్జీలను గురువారం ఢిల్లీకి రావాలని ఏఐసిసి వర్తమానం పంపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క, రాష్ట్ర ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, పార్లమెంట్ ఇంచార్జీలుగా కొనసాగు తున్న మంత్రులు గురువారం ఢిల్లీకి వెళ్తున్నారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపై న్యూఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో కీలక సమావేశం జరగనుంది. పార్టీ సమన్వయకర్తలతో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సమావేశం కానున్నారు. తెలంగాణలో 17 స్థానాలపై అత్యంత శ్రద్ధతో దృష్టి కేంద్రీకరించాలని ఏఐసిసి ఇప్పటికే మార్గనిర్దేశం చేసింది. మరోవైపు గాంధీ కుటుంబం నుంచి సోనియాగాంధీ లేదా ప్రియాంక గాంధీ పోటీ చేస్తే ఈ మొత్తం స్థానాలను గంపగుత్తాగా గెలుచుకోవచ్చనే టిపిసిసి సూచనలపై కూడా గురువారం మేధోమధనం జరుపనున్నారు. ప్రియాంక గాంధీపోటీ చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్‌పై కూడా దీని ప్రభావంపడేఅవకాశం వుంటుంది. ఇప్పటికే వైఎస్‌శర్మిల కాంగ్రెస్‌లో చేరడంలో జగన్‌ను వ్యతిరేకించే రాజశేఖర్ రెడ్డి అభిమానులు శర్మిల నాయకత్వంలో కాంగ్రెస్‌లో సంఘటితమవుతున్నారు. రఘువీరారెడ్డి వంటి కాంగ్రెస్ నాయకులు వ్యవసాయక్షేత్రాల నుంచి ప్రజాక్షేత్రాలోకి అడగులు వేస్తున్నారు. రేపటి సమావేశం తెలుగురాష్ట్రాల నుంచి హస్తినలో కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంను నిర్ధేశించేదిగా మారబోతున్నది.

## ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ కట్టుబాటు

### తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్‌మున్షీ

**హైదరాబాద్, జనవరి 10,ప్రభాతవార్త:** ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు కాంగ్రెస్ కట్టుబడి వుంటుందని రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అత్యధిక స్థానాలలో గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడానికి కృషిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ ఏఐసిసి జనరల్ సెక్రటరీ దీపాదాస్‌మున్షి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఆమె ఆర్టీసి రిటైర్డు ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి రిటైర్డు ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు టిపిసిసి ప్రచార కమిటి ఛైర్మన్ మధుయాష్కీ, అధ్యక్షుడు ఏంఏ రహమాన్, బివి కోటయ్య, బుచ్చిరెడ్డి, మునగాల మనోహర్,భూపాల్‌రెడ్డి, పూస నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తేనే సామాజిక న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు. కార్మికుల హక్కులు పరిరక్షణ చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆమె అన్నారు.

## సెలవులో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

### ఇన్‌ఛార్జి ఇఒగా వీరబ్రహ్మంకు బాధ్యతలు



**తిరుమల,జనవరి 10ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం కార్యనిర్వహణాధికారి, అదనపు ఇఒ ఏవి ధర్మారెడ్డి దీర్ఘకాలిక శెలవుపై వెళ్లారు. ఆయన వ్యక్తిగత కారణాలతో 16రోజులు పాటు సెలవు పెట్టి అమెరికా వెళుతున్నారనేది సమాచారం. బుధవారం తన విధుల నుండి ఆయన సెలవుపై వెళ్లారు. ఆ స్థానంలో ఇన్‌ఛార్జి ఇఒగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మంకు బాధ్యతలు అప్ప గించారు. 2019లో విధుల్లో చేరిన ధర్మారెడ్డి ఎక్కువ రోజులు సెలవుపెట్టడం ఇదే తొలిసారి. టిటిడి కార్యకలాపాలు, దర్శనాలు, ఇతరత్రా కార్యక్రమాలు ఇన్‌ఛార్జి ఇఒ గా వీరబ్రహ్మం పర్యవేక్షిస్తారు.

## ఫారెస్టు అధికారులపై దాడిని ఖండించిన మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, జనవరి 10 ప్రభాత వార్త:** భద్రాద్రి జిల్లా ఇల్లందు ఫారెస్టు డివిజన్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న మాఫియాను అడ్డుకునేందుకు వెళ్లిన ఫారెస్టు అధికారులపైన ట్రాక్టర్‌తో ఎక్కించి చంప డానికి చేసిన కుట్రలను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో దోషు లు ఎంతటివారైనా ఉపేక్షించం, కఠిన చర్యలు తీసుకుం టామని హామి ఇచ్చారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జరిగిన ఘటనను పూర్తిగా విచారణకు ఆదేశించారు.అవసరం అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని ఎలాంటి చర్యలు తీసుకోవాలో వాటిని త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

## ప్రజాపాలనలో స్వీకరించిన ప్రతి దరఖాస్తు ఆన్‌లైన్‌లో ఎంట్రీ

### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేస్తున్నట్లు జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో బేగంపేట, సికింద్రాబాద్ సర్కిళ్లకు సంబంధించిన దరఖాస్తుల డేటా ఎంట్రీ సెంటర్‌లను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను ఒక్కొక్క దరఖాస్తు డేటా ఎంట్రీ చేయడానికి ఎంత సమయం పడుతుందని అడిగారు. కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉన్న దరఖాస్తులు నమోదు చేయడానికి 10 నుంచి 15 నిమిషాల సమయం పడుతుందని, తక్కువ మంది కుటుంబ సభ్యులు ఉన్న ఆధార్ పేరు వివరాలు నమోదు చేయడానికి తక్కువ సమయం పడుతుందని కమిషనర్‌కు వివరించారు. 8గంటల షిఫ్టు సమయంలో 70 నుంచి 80 దరఖాస్తులను డేటా ఎంట్రీ చేయడం జరుగుతుందని ఆపరేటర్లు కమిషనర్‌కు వివరించారు. అక్షరం తప్పుపోకుండా డేటా ఎంట్రీలు చేయాలని కమిషనర్ ఆపరేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ మొత్తంలో 24లక్షల 74వేల 325 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో ఐదు హామీలకు సంబంధించిన అభయహస్తం అప్లికేషన్ 19లక్షలకు పైగా ఉండగా, మిగిలిన 5.73లక్షల దరఖాస్తులు రేషన్‌కార్డు, ఇతర సమస్యలపై వచ్చినట్లు కమిషనర్ వివరించారు. అందులో ఇప్పటి వరకు 6.50లక్షల దరఖాస్తులు డేటా ఎంట్రీ పూర్తయిందన్నారు. డేటా ఎంట్రీ ప్రభుత్వం నిర్దేశించిన కాలవ్యవధిలో చేయడానికి సర్కిల్ వారీగా ఎక్కడికక్కడే ఎంట్రీ చేస్తున్నట్లు వివరించారు. మొత్తం 635 డేటా సెంటర్‌లను ఏర్పాటు చేసి 5000 మందితో డేటా ఎంట్రీ చేయించడం జరుగుతుందన్నారు. జిహెచ్‌ఎంసి డేటా ఎంట్రీ ఆపరేటింగ్ చేసేవారు సుమారు 300 మంది మాత్రమే ఉన్నారని, మిగిలిన వారిని ఏజెన్సీల నుంచి తీసుకున్నట్లు తెలిపారు.

## సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి : కోదండరాం

**హైదరాబాద్,జనవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని టిజెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్నయాదవ్ అధ్యతన "కెసిఆర్ పాలనలో సర్పంచ్‌ల ఆత్మహత్యలు"అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ కోదండరాంతోపాటు కాంగ్రెస్ నేత మల్లురవి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచ్‌ల పరిస్థితి ఉప్పర్ షేర్వాని ..అందర్ పరేషాని అన్న విధంగా ఉందన్నారు. లక్షలు పెట్టి పనులు చేసినప్పటికీ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజాక్షేత్రంలో ఎన్నో ఆశలతో,ఆశయాలతో గెలుపొందిన సర్పంచ్‌లు గత ప్రభుత్వ హాయాంలో తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. రాష్ట్రంలో చేసిన పనులకు బిల్లులు రాక దాదాపు 13మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. భూమన్న యాదవ్ మాట్లాడుతూ సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్ జాయింట్ చెక్‌పవర్ తీసివేసి పంచాయితీ కార్యదర్శిని సర్పంచ్‌తోపాటు జాయింట్ చెక్ పవర్ పెట్టాలన్నారు. అలాగే సర్పంచ్ ఎన్నికలు జరిగే వరకు ప్రస్తుత సర్పంచ్‌లను పర్సన్ ఇన్‌చార్జ్‌గా కొనసాగించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు నత్తినరేష్, రాష్ట్ర కార్యదర్శి గోర్త రాజేందర్, సంయుక్త కార్యదర్శి బీర్ల శంకర్, కార్యదర్శి పాండు గౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జిపి, స్టాండింగ్ కౌన్సిల్ పోస్టుల్లో సామాజిక న్యాయం పాటించాలి

### మంత్రి కొండా సురేఖకు న్యాయవాదుల వినతి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** హైకోర్టులో త్వరలో భర్తీ చేయనున్న జిపి, ఎజిపి, స్టాండింగ్ కౌన్సిల్ పోస్టుల భర్తీలో సామాజిక న్యాయం రాష్ట్ర ప్రభుత్వానికి లాయర్స్ ఫర్ సోషల్ జస్టిస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోషల్ జస్టిస్ సంస్థ న్యాయవాదులు బుధవారం సచివాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ పోస్టుల నియామన ప్రక్రియలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు, మహిళా న్యాయవాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని తమ వినతిపత్రంలో కోరారు.

## హెచ్‌ఎండిఏ అర్బన్ ఫారెస్టు డెరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్ కుమార్ శెట్టి

**హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్‌ఎండిఏ) అర్బన్ ఫారెస్టు డైరక్టర్ ఎస్.వి. ప్రదీప్‌కుమార్ శెట్టి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత డైరక్టర్ డా.బి.ప్రభాకర్ ఆయనకు అర్బన్ ఫారెస్టు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎండిఏ అర్బన్ ఫారెస్టు ఉద్యోగుల సహకారంతో హెచ్‌ఎండిఏ ప్రాముఖ్యత పెంచేందుకు కృషి చేస్తానని డైరక్టర్ ప్రసాద్‌కుమార్ శెట్టి తెలిపారు.

## బిసిలకు ఏపి సిఎం జగన్ వెన్నుదన్ను: సజ్జల

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అగ్రవర్ణాలతో పోటీ పడేలా చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితపన పడుతున్నారని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న స్కీమ్‌ల నుంచి అత్యధికంగా లబ్ధి పొందుతున్నది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలేనని చెప్పారు. తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన రజకుల ఆత్మీయ సమావేశంలో సజ్జల పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగయ్య అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ స్కీమ్‌లను పరిశీలిస్తే నాలుగున్నరేళ్ల కాలంలో 18 లక్షల రజక కుటుంబాలకు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో 5600కోట్ల రూపాయలు వేశాం. నాన్ డీబీటీలను కూడా కలుపుకుంటే 17 వేల కోట్ల రూపాయలు రజక కుటుంబాలకు ఇచ్చాం. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త సగర్వంగా చెప్పుకోవచ్చు. దేశంలో బీసీలు సీఎంలుగాఉన్నా ఏపీలో ఇచ్చినన్ని నామినేటెడ్ పదవులు బీసీలకు ఇవ్వలేదనే వాస్తవాన్ని గమనించాలి. రాజకీయ పార్టీలు ఆయా వర్గాలను కేవలం ఓటు బ్యాంకులు గానే చూశాయి. గతంలో రజకులకు చంద్రబాబు కేవలం ఐరన్ బాక్సులు ఇచ్చి మభ్యపెట్టాడు. బీసీల సమస్యల పరిష్కారం కోసం వెళ్తే అవమానించారు. మళ్లి ఇప్పుడు మాత్రం జయహో బీసీ అంటూ సభలు పెట్టి ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. బీసీలు ముమ్మాటికి చంద్రబాబును నమ్మేస్థితిలో లేరన్నారు.

వార్త

సంకల్ప బలం ఉన్నవారు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతారు.

- గోథే

# తెలుగు వెలగాలి..

దేశభాషలందు తెలుగులెస్స.. కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయలు ఆరు శతాబ్దాల క్రితం తెలుగు భాషకు అగ్రాసనం ఇస్తూ అన్నమాటలివి. నాటి నుంచి నేటి వరకు తెలుగు భాష గురించి మాట్లాడే ఏ వేదిక మీద చూసినా మొదటగా వినిపించే మాటలు కూడా ఇవే. కొత్త సంవత్సరం మొదలు కాగానే 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగిన రెండవ అంతర్జాతీయ మహాసభలలో కూడా అడుగడుగునా, ప్రతినోటా ఇవేమాటలు ప్రతిధ్వనించాయి. గోదావరీ తీరం, రాజరాజనరేంద్రుని రాజధానిలో మూడు రోజులు ఎంతో అట్టహాసంగా ఈ సభలు జరగడం అన్ని తెలుగు హృదయాలను ఎంతో పులకింపచేసిందంటే అతిశయోక్తికాదు. తెలుగు భాషలోని అన్ని ప్రక్రియలను ప్రదర్శించేలా ఈ సభలు జరగడం ఒక విశేషమైతే, తెలుగు నుడికారానికి గుడికట్టేలా సాహిత్య సమావేశాలు జరగడం మరో విశేషం.తెలుగు సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరం లో ఇంతటి భారీ స్థాయిలో తెలుగుసభలు జరగడం ఇదే మొదటిసారి అయినా,ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనితర సాధ్యంగా జరగడం చెప్పుకోదగిన మరో విశేషం. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలోని కొన్ని వందల మంది భాషాప్రతినిధులు,పండితులు,కవులు, కళాకారులు, ఆధ్యాత్మిక వేత్తలు ఈ సభలకు హాజరై తమ వాణిని వినిపించారు.పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, న్యాయమూర్తులు కూడా పాల్గొని తమ సందేశాలు వినిపించారు. ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు, అలరించిన తెలుగురుచులు సరేసరి. కానీ తెలుగుకు ఇలాంటి సభలలో కనిపించే ఆదరణ వాటి వెలుపల ప్రభుత్వ సంస్థలలో గాని, విద్యా సంస్థలలోగాని ఎంత కనిపిస్తున్నదన్నదే సందేహం. గతం లోను కొన్నిసార్లు ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌లో 1975లో మొదటిసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సభల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఒక తపాల బిళ్లను కూడా విడుదల చేసింది. అప్పట్లో ఆ సభలు భాషాపరంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రభావితం చేశాయి. తర్వాత 1981 వరకు మళ్లీ అటువంటి సభల ఊసేలేదు. రెండవ ప్రపంచ తెలుగు సభలు ఆ సంవత్సరంలో జరిగిన తర్వాత మళ్లీ 1990 దాకా పెద్ద విరామం. ఆ తర్వాత నాల్గవ సభలు 2012లో గాని మళ్లీ జరగలేదు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' అనే తెలుగు స్ఫూర్తిని చాటే అద్భుతమైన గీతం మొదటిసారి మొదటి సభలలోనే వినిపించింది. తెలుగు గడ్డపై జరిగిన ఆ సభల తర్వాత రెండో సభలు కౌలాలంపూర్‌లోను, మూడవ సభలు మారిషస్‌లోను జరగడంతో తెలుగు భాషాభిమానులకు ఆ వార్తలు తెలిసాయి తప్ప, వాటిలో పాల్గొన్న వారు అతి తక్కువ. ఆ తర్వాత నాల్గవ సభలు తిరుపతిలోను, ఐదవ సభలు 2017లో మళ్లీ హైదరాబాద్‌లోను జరిగాయి. ఆ తర్వాత మళ్లీ కదలిక తగ్గింది. ఆ దశలో ఆంధ్ర సారస్వత పరిషత్ 'అంతర్జాతీయ తెలుగు మహాసభలు' పేరుతో 2022లో భీమవరంలోను, తర్వాత రెండేళ్లకు ఇప్పుడు రాజమహేంద్రవరంలోను నిర్వహించింది. ప్రభుత్వం గాని, పరిషత్ వంటి భారీ సంస్థలు గాని ఇంత విరామంతో నిర్వహించడం వల్ల ఆ వేదికలపై చేసే తీర్మానాలు గాని, తీసుకొనే నిర్ణయాలు గాని ఆ సభల వరకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వినబడుతోంది. అధికారభాషా సంఘం చట్టం 1966లోనే రూపొందించినా 1974లోగాని తెలుగు అధికార భాషా సంఘం అనేది ఏర్పాటు కాలేదు. తెలుగు భాషాభివృద్ధి కోసమే ఏర్పడిన ఈ సంస్థ కొంత కృషి చేసినట్లు కనిపించినా, ప్రభుత్వ కార్యాలయాలలో వినిపించే, కనిపించే తెలుగు 30 శాతం కంటె ఉండదేమో! ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం గాని, సారస్వత పరిషత్ వంటి సంస్థలు గాని నిర్ణీత కాలానికి ఒకసారి తప్పనిసరిగా ప్రపంచ స్థాయి సభలు నిర్వహిస్తేనే ఏదైనా ప్రయోజనం కనిపించవచ్చు. అంతేకాదు, ఆ సభలలో చేసిన తీర్మానాలు, నిర్ణయాలు ప్రభుత్వపరంగా గాని,ఇతర సాంస్కృతిక సంస్థలతో కలిసి గాని అమలుజరిగే బాధ్యత కూడా తీసుకోవాలి. ప్రతి ప్రధాన పట్టణం, నగరాల్లో ఈ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులందరు ప్రాథమిక దశ నుంచి తెలుగు తప్పని సరిగా చదివేట్లు చర్యలు తీసుకొంటేనే భాష పదికాలాల పాటు వర్ధిల్లుతుంది. యునెస్కో చెప్పినట్లు అంతరించి పోయే భాషల్లోకి తెలుగు చేరకుండా ఉండాలంటే ప్రతి అడుగులోను తెలుగు నుడికారం వినిపించేలా రెండు తెలుగుప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే సభలు జరపడంవల్ల తగిన ప్రయోజనం సిద్ధిస్తుంది. రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అద్వితీయంగా జరిగిన మాట నిజమేఅయినా, సారస్వత పరిషత్ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలలో సభలునిర్వహించడానికి ప్రయత్నిస్తే తెలుగు వెలుగులు దశదిశలా ప్రసరిస్తాయి. ప్రాచీన తెలుగు కళా రూపాలను పునరుద్ధరించడం, ప్రజలలో వ్యాప్తి చెందేలా చర్యలు తీసుకోవడం కూడా అవసరం.ఇందుకు ప్రభుత్వం కూడా పూనుకోవాలి.ఇతర దేశాలలోని తెలుగువారుకూడా మాతృభాషను మరువకుండా యథాశక్తి కృషి చేయడం అవసరం.కొంత కృషి జరుగుతోంది. ఇంకా జరగాలి. అన్నిటికంటె, ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు వారందరు తల్లిభాషలోనే మాట్లాడు తామనే ప్రతిజ్ఞ చేయాలి. తెలుగు మరింతగా వికసించాలంటే అదే ప్రధానం.

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

సంస్కారం సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

# రైతు భరోసాను సవరించండి!

**రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు.**



పులిరాజు

అప్పటి తెలంగాణ ప్రభుత్వం 10 మే 2018లో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద ఒక పంటకు ఒక ఎకరానికి ఐదువేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా 10వేల రూపాయలుగా నేరుగా రైతు ఖాతాలోకి నగదును అందించే ప్రక్రియను 'రైతుబంధు' పేరుతో ప్రారంభించారు. దీనిని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' పేరుతో ఒక ఎకరాకు 15వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం జనవరి 6వ తేదీవరకు 25 లక్షల మంది రైతుల ఖాతాలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున వేసింది. తెలంగాణ రాష్ట్రం భౌగోళిక విస్తీర్ణం సుమారు 2,76,94,787 ఎకరాలు. వ్యవసాయ యోగ్యమైన భూమి సుమారు 1,67,65,311 ఎకరాలు ప్రస్తుతం సాగుచేస్తున్న భూమి 1,35,89,842 ఎకరాలు. 2023 వానాకాలం సీజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం 68,94,486 మంది రైతులకు 7,62,474 కోట్ల రూపాయలను రైతుబంధు కింద పట్టాదారులకు పంపిణీ చేసింది. ఇప్పటివరకు రైతుబంధు పథకాన్ని 10 దఫాలుగా గత ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి 73,81,704 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. అంటే దాదాపు గత రాష్ట్ర బడ్జెట్లో రైతుబంధు పథకం కింద ఒక సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలను కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో 7624.74 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పంపిణీ చేసింది. అంటే ఒక కోటి 52 లక్షల ఎకరాలకు పంపిణీ చేసినట్లు లెక్క. సుమారు ప్రతి యాసంగికి, వానాకాలానికి కేవలం ఆరు లక్షల ఎకరాల సాగుభూమి పెరిగింది అన్నమాట. కానీ వాస్తవానికి వానాకాలంలో సుమారు ఒక కోటి 35 లక్షల ఎకరాల భూమిని సాగు చేస్తే అందులో సగం మాత్రమే యాసంగిలోసాగు చేస్తారు. అంటే దాదాపు సగం భూమికి సాగు చేయకుండా రైతుబంధు ఇస్తున్నారు. సుమారు 3,750 కోట్ల రూపాయల ప్రతి యాసంగి సీజన్లో కోల్పోతున్నాం. వానాకాలంలో కూడా దాదాపుగా ఒక కోటి 30లక్షల ఎకరాల భూమిని మాత్రమే సాగు చేస్తున్నారు. అంటే దాదాపుగా 33లక్షల ఎకరాల సాగు చేయని భూమికి కూడా రైతుబంధును అంటే సుమారు 3,300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటాయి. లక్షల ఎకరాలను పట్టణ ప్రాంత వాసులు కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాలు పెట్టుకొని అందులో పంటలు పండించకుండా, బంజరు భూములకు కూడా రైతుబంధు తీసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరు మీద సంవత్సరానికి లక్ష ఎకరాలు వ్యవసాయభూమి వ్యవసాయ తరపున మారుతుంది. ఆ భూములను ప్లాట్ల రూపంలో అమ్మి కూడా రైతుబంధును పొందుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత భూములు పట్టణ ప్రాంతానికి చెందిన ధనవంతులు కొనుగోలు చేస్తున్నారు. ఇందు



లో పెద్ద పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు (గతంలో ఒక మాజీ మంత్రి ఒకసభలో మాట్లాడుతూ నాకు 600 ఎకరాల భూమి ఉంది అని సభాముఖంగా ప్రకటించాడు. ఒక పార్టీ అని కాదు అన్ని పార్టీల నాయకులకు వందల ఎకరాల భూములు ఉన్నాయి. వీరందరూ కూడా రైతుబంధును పొందుతున్నారు) ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులు, ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్న వ్యాపారస్తులు కూడా రైతుల రూపంలో రైతుబంధు తీసుకున్నవారిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నియమించింది. వీరి ద్వారా పంటలు సాగు చేస్తున్న భూమిని సర్వే చేపించి రైతుబంధు ఇస్తే బాగుంటుందని అదే విధంగా 10 ఎకరాల లోపు వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులలో రైతుసంఘాల చర్చజరుగుతుంది. ఐదు ఎకరాల నుండి 10ఎకరాల లోపు భూమి విస్తీర్ణం 30,94,854.59, పట్టదారుల సంఖ్య 4,65,298 మంది. 10 ఎకరాల నుండి 20 ఎకరాలలోపు ఉన్న విస్తీర్ణం 11,09,304. 63. పట్టాదారుల సంఖ్య 84.606 అదే విధంగా 20 ఎకరాలపైన ఉన్న భూవిస్తీర్ణం 3,87,864.26 పట్టాదారుల సంఖ్య 14,046 ( పై వివరాలు 2020 శాసనమండలిలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వెల్లడించారు) ఐదు ఎకరాలలోపు ఉన్న పట్టదారులకు 'రైతు భరోసా' ఇస్తే సంవత్సరానికి సుమారు 2300 కోట్ల రూపాయలు మిగులుతాయి. లేదా 10ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే సుమారు ప్రతిసంవత్సరం (15 లక్షల ఎకరాల డబ్బుల) సుమారు 750 కోట్ల రూపాయల మిగులుతాయి. కేవలం యాసంగి, వానాకాలం సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతుబంధు ఇస్తే దాదాపు నాలుగువేల నుండి 4,500కోట్ల రూపాయలు మిగులుతాయి. పై విషయాలన్నీ రాష్ట్రప్రభుత్వానికి తెలియని అంశాలుకావు. ఒకసారి ఆలోచించవలసిందిగా రాష్ట్ర రైతాంగం విజ్ఞప్తి చేస్తుంది. రైతు భరోసా పథకాన్ని సవరించి నిజమైన సాగుదారులకు మాత్రమే పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 15వేల చొప్పున అందించగలిగితే అటు కౌలు రైతులకు ఇటు వాస్తవ సాగుదారులకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపైన ఆర్థికపరమైన భారం తగ్గుతుంది.ఈ పథకం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నయా భూస్వాములకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టే స్కీముగా మారిపోతుందని రైతులు, రైతు సంఘాలు ప్రతిపక్షాలు అంటున్నాయి. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారికి గత రైతుబంధుతో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ముఖ్యంగా పట్టణాలలో నగరాల్లో నివసించే పట్టేదారు కౌలుకు ఇస్తే ఒక ఎకరాకు 20వేల చొప్పున కౌలుదారు ఇస్తాడు. అదే విధంగా రైతు భరోసా 15వేల రూపాయలు అంటే ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి 35వేల రూపాయలు లబ్ధి పొందుతారు. రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు. ◆

# 'వికసిత భారత్' ప్రజల ఆకాంక్ష

డాక్టర్ తిరునహరి శేషు

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77 సంవత్సరాలలో భారత దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలవటానికి అలవాటుపడిపోయినాం. కానీ ప్రపంచంలోనే ఆదర్శవంతమైన సంస్కృతి సంప్రదాయాలు సుదీర్ఘమైన నాగరికత అతిపెద్ద ప్రజాస్వామ్య మార్కెట్ వ్యవస్థగల భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం తన సంకల్పంగా తీసుకొని రాబోయే 25 సంవత్సరాలు అంటే 2047 నాటికి వికసిత భారత్ స్వప్నం సహకారం కావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. 143కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో మానవ సహజ వనరుల లభ్యత పుష్కలంగా ఉన్నా భారతదేశం ఎందుకు ఆశించిన స్థాయిలో అభివృద్ధివైపు పయనించలేదనే సందేహాలు, దశాబ్దాలుగా వ్యక్తం అవుతూనే ఉన్నాయి. చర్చ జరుగుతూనే ఉన్నది. భారత ఆర్థికవ్యవస్థ ఒక దశాబ్ద కాలంలో పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థవైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో దేశ ప్రజలకివికసిత భారత్‌పై నమ్మకాలు కలుగుతున్నాయి. 2030 నాటికి జర్మనీ జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని భారత్ వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంది. కరోనా ఆర్థిక తిరోగమనం లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలబడింది. కాబట్టి 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి నీతి ఆయోగ్ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు ట్రిలియన్ డాలర్ల భారత ఆర్థిక వ్యవస్థను 2030 నాటికి 6.7 2040 నాటికి 16.1, 2047 నాటికి 29 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలని భారత ప్రభుత్వం ఆశిస్తుంది. సమ్మిళిత వృద్ధి సామాజిక ప్రగతి పర్యావరణంతో కూడిన సుస్థిరాభివృద్ధి సుపరిపాలనతో ఎనిమిదినుండి తొమ్మిదిశాతం వార్షిక వృద్ధిరేటుని సాధించగలిగితే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవటం అసాధ్యమేమి కాదని ప్రభుత్వం భావిస్తుంది.వికసిత భారత్ సహకారాన్ని చేరుకోవాలంటే దేశంలో గత శక్తి ప్రణాళిక ద్వారా



బలమైన అవస్థాపన నిర్మాణంతోపాటు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంలో నూతనఆవిష్కరణలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగటం తద్వారా వ్యవసాయ తయారీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం ప్రస్తుతం ఉన్న తన నాలుగుశాతం వాటాను 10 శాతానికి పెంచుకోవడంతోపాటు దేశ ప్రగతికి అవరోధాలుగా నిలబడుతున్న నిరుద్యోగం పేదరికం ధరలపెరుగుదల రూపాయి విలువ పతనం అసమానతలను అదుపు చేయగలగాలి. 25 సంవత్సరాల దీర్ఘకాలిక లక్ష్యంతో వీటిని సాధించడం అసాధ్యం ఏమీ కాదు. భారత్ విశ్వగురువుగా ప్రపంచంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అడుగులు వేయడానికి కొవిడ్ లాంటి సంక్షోభ సమయంలో ఆర్థిక మాంద్య సమయంలో భారత్ వ్యవహరించిన తీరు రష్యా,ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ హమాస్‌పై దాడులు చేసిన సమయంలో భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల వలన ప్రపంచ వాణిజ్యంలో ఎదుగుదల సహాయపడిందనే చెప్పాలి. భారతదేశం మిడిల్ ఇన్‌కంట్రాప్ నుండి బయటపడి డిజిటల్ ఎకానమీకి ప్రాధాన్యతనిస్తూ దేశంలో ఉన్న 40 శాతం యువశక్తిని ఉత్పాదకంగా ఉపయోగించుకోగలిగితే భారత్ తన లక్ష్యాన్ని సాధించే అవకాశం లేకపోలేదు.భారతదేశం అవలంబిస్తున్న విదేశాంగ విధానం కూడా ప్రపంచంలో భారత దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత బలంగా నిలబెడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో అమెరికా, ఫ్రాన్స్,జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్ యూఎఈలు భారత్‌కి వ్యూహాత్మకమైన వ్యాపార భాగస్వాములుగా మారిన తరుణంలో అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్‌కి కలిసొస్తోందననే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా భారత వ్యతిరేక శక్తులుగా చైనా, పాక్‌లే మిగిలిపోయాయి.భారత్ వ్యూహాత్మకంగా ఎదుగుతుందని ప్రపంచ ఆర్థికవ్యవస్థలో క్రియాశీలకంగా మారిందని చైనా స్టేట్ మీడియా ఏజెన్సీ అయిన గ్లోబల్ టైమ్స్ భారత ప్రగతిపై కథనాన్ని ప్రచురించిందంటే భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతిపథం వైపుకి వడివడిగా అడుగులువేస్తుందని చైనా కూడా ఒప్పుకున్నట్లుగానే భావించాలి. విజన్ ఇండియా 2047 కి భారత్ చేరుకోవాలంటే బలమైన రాజకీయ సంకల్పం ప్రజల సహకారం కూడా కావాలి.ప్రజలలో సాధించాలనే తపన (డిజైర్ టు డెవలప్) ఉండటంవల్లనే పాశ్చాత్యదేశాలు ప్రగతి పదంవైపు పయనించాయని ఆర్థికవేత్త హెగెన్ అభిప్రాయబడినారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్ష ప్రభుత్వం సంకల్పంనెరవేరాలని భారత దేశం దాల్ సరస్సులో వికసించిన కమలం లాగా వికసించాలని ఆశిద్దాం. ◆

# ఇండో-ఇజ్రాయెల్ సంబంధాలు బలపడేనా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్ట విస్తరించింది. రాబోయే ప్రపంచ దేశాల సంబంధాలన్నీ ఆసియా ఖండంలోనే నిర్ణయించబడతాయి. భారతదేశమేకాగా వివిధ దేశాల వాణిజ్యం, వ్యాపారం ఆర్థికం సంబంధాలన్నింటికి పరిష్కార నిర్ణయాలను తీర్చుటలో ముందుంటదనేది వాస్తవం. ప్రపంచ దేశాలు శాంతి సమాధానం, నిరీక్షణలన్నియు నిర్ణయాలకు భారత్‌వైపు చూస్తున్నాయి. వివిధ రకాలైన అంతర్జాతీయ రవాణాలో ఏర్పడిన ప్రతిబంధకాల పరిష్కారం అది ఆయిల్ రవాణా, వస్తువుల చేరవేత, ఎగుమతులు, దిగుమతుల అంశాలు ఆటంకం లేకుండా జరుగుటకు ఆయా దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో విధించిన రిస్ట్రిక్షన్ గాని, ఇజ్రాయెలు-హమాస్ యుద్ధంలో ఎర్రసముద్రము-సూయజ్ కాలువ రవాణా వద్ద తూర్పు-పశ్చిమ దేశాల ఫ్రీ-రవాణాను నడిపించుటకు ఆయా దేశాలు చివరకు పశ్చిమ దేశాలు కూడా భారత్ మధ్యవర్తిత్వాన్ని కోరుకుంటూన్నాయి. యుద్ధం వలన నిలిచిపోయిన, ఆగిపోయిన నౌకాయానం పునరుద్ధరించుటలో భారత్‌ను సహాయం కోరుట ఆ భారత్‌పై పెట్టుకొన్న నమ్మకాన్ని సూచించుతున్నాయి. భారత్ సంభాషణ దౌత్యాన్ని విజయంను ప్రపంచం గుర్తించింది. ఎర్రసముద్రంలో వస్తురవాణ నౌకలను నిలిపివేయడం వలన ఇరువైపు దేశాలు ఇబ్బందులను ఎదుర్కోవటమేకాక ఆహార వస్తువు కొరతను ఎదుర్కొంటున్నాయి. ఆ విషయాలలో భారత్‌ను మధ్యవర్తిత్వాన్ని వహించి డెడ్‌లాన్‌ను తొలగించమని కోరుతున్నాయి. ఆసియా ఖండంలోని దేశాలలోనే రాబోయే ప్రపంచ దేశాల నడక నిర్ణయించబడతాయి. నేరా నీతిశాస్త్రజ్ఞుని హెన్స్ మార్గంలో మాటలు నెరవేరుట జరుగుతున్న ఆసియా దేశమైన రష్యాకాని మధ్యఆసియా దేశాల సమస్యలు కానీ ఇండో-చైనా సమస్యలన్నింటికి పరిష్కారాన్ని భారత్ చూపగలదని ఆశించుతున్నాయి. ఆ క్రమంలోనే ప్రపంచ దేశాలకు ఇజ్రాయేలు దేశం అంటే భయముంది. ఇజ్రాయెల్ దేశం అటు యుద్ధంలోనైన, పరిష్కార నిర్ణయాలు చేయుటలోనైన ఇజ్రాయేలు ఎప్పుడు ఓడిపోదు. అటులనే భారత్ కూడా వివిధ దేశాల మధ్య సమస్య పరిష్కరించుటలో భారత్ విఫలము కాలేదు. అందుకే ఎర్రసముద్రంలో నిలిచిపోయిన సరుకుల రవాణా ఓడల కదలికలను పునరుద్ధరించేందుకు సహకరించాలని భారత్‌ను కోరాయి. అందుకు భారత్ అంగీకరించిన ప్రధాని మోడీ నాయకత్వంలోయుద్ధనౌకను పంపి ఆడెడ్‌లాక్‌ను తొలగించాలంటే భారత్ శక్తిని ప్రపంచ దౌత్యంలో ఎంతపెంచుకోంది అర్థం చేసుకొనవచ్చు. ఇజ్రాయేల్ దేశ పాలకులు యూదులు అన్నింటికి సమర్థులు వారిపై జరిగిన హమాస్ దాడిని తిప్పి కొట్టడంలో హమాస్,హిజ్బుల్లా ఉగ్రవాదులను అణచివేయుటతో చాకచక్యంగా వ్యవహరించుట ఇజ్రాయెల్‌ని మాతృత్వదేశంతో భారత్ ప్రధాని ఆధర్యంలో ఎన్నోనూతన చొరవ తీసుకొన్నాయి. విజయవంతంగా నడుస్తున్నాయి.ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు మధ్య పరస్పర అవగాహన, సంబంధాలు ఉగ్రవాదులను అరికట్టుటలో ఎంతగాను ఉపయోగపడుతున్నాయి. ప్రధాని మోడీ ఉగ్రవాదనిర్మూలన ప్రతిపాదలు అటు అమెరికా, ఐక్యరాజ్య సమితి అన్నిదేశాలు కూడా అంగీకరించే దిశగా పనిచేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు ఇజ్రాయెల్ చుట్టు ఉన్న ఉగ్రవాద సంస్థలు హమాస్,హుజ్బుల్లాలు,జాషే మహ్మద్, తాలిబన్, ఐఎస్ఇలుకు లింకులున్నాయి అందువలనే ఈ ఉగ్రవాద సంస్థలు ముఖ్యంగా హమాస్‌ను ఇజ్రాయెల్‌లకు రాబోయే కాలంలో కూడా తనపై దాడులు చేయకుండా నాశనం చేయాలని ఇజ్రాయెల్ ఐ.డి.ఎఫ్. ఇజ్రాయేలు డిఫెన్స్ సర్వీసెస్‌టార్గెట్ పెట్టుకొన్నాయి. అందుకు మోస్సాద్ అంతర్జాతీయ ఒపీనియ కూడగడుతుంది. హమాస్‌కు అరబ్బు దేశాలు సహయపడి టన్నెల్ మార్గాలునిర్మించి దాని ద్వారా ఇజ్రాయెల్ దేశమే లేకుండా చేయాలని హమాస్ ఉద్దేశం. అందుకు ప్రోత్సాహం రష్యా ఆయుధాలలో ఇరాన్‌కు తోడ్పతుంది. భారత్ ఇజ్రాయెల్‌లో సాంకేతిక, కంప్యూటర్ సంబంధాలు పెట్టుకుని ఆ టెక్నాజీ సహాయంతోనే పెగాసిస్ మిన్స్, ఆయుధ సామాగ్రితో తనను తాను ఉగ్రవాదం నుంచి దూరం చేసేందుకు ప్రధాన మంత్రి సలహాదారు అజీత్ రావత్ ఇజ్రాయెల్‌ను దర్శించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విదేశీ గడ్డపై కుట్ర కూడా అణచివేయులకు ప్రణాళికబద్ధంగాపోతుంది.ముఖ్యంగా ఖలిస్తాన్ ప్రత్యేకవాదులు నాలుగు దశాబ్దాల తరువాత తిరిగి వేచి ఇండియాను దెబ్బతీసున్నారు. ముఖ్యంగా ఇండియా పరువు విదేశీ గడ్డపై పాడుచేయుటకుపొంచి ఉన్నాయి. వాటిని తరిమికొట్టాలి. భారత్ విధానాలు గతంలో వలె ఆచితూచి వేయడం కాదు. నిర్ణయాలు త్వరతగతిన తీసుకొని కౌంటర్ ఇచ్చుతున్నది. ఇజ్రాయెల్ డిఫెన్సన టెక్నాలజీని పొందుకోడానికి టెల్‌ఆవీవ్‌తో ఒప్పందాలను రెండు దేశాలు కుదుర్చుకున్నాయి. భారత ప్రధాని ఆహ్వానంతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు వారి బృందం 2022 రిపబ్లిక్ డేకి ఇండియా వచ్చారు. ప్రధాని రాకతో భారత్ ఇజ్రాయెలీల మధ్య వ్యవసాయా రిసెర్చ్ - డెవలప్‌మెంట్‌పై పలు ఒప్పందాలు కుదిరాయి.డిఫెన్స్, ఎలక్ట్రానిక్ రంగంలోకూడా రెండు దేశాల మధ్య ఆయుధ టెక్నాలజీ మార్పులు జరిగాయి. అంతకు ముందు 2014-15 నుంచి ఇజ్రాయెలు సాంకేతిక రంగంలో సూక్ష్మ సాంకేతిక, ఒప్పందాలు, టెలికమ్ సెక్టార్‌లో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. రక్షణ మంత్రి 2014-15లో ఇజ్రాయెల్ సందర్శించి పలు పెట్టుబడి ఇక్విప్‌మెంట్ సరఫరా మనకు తగిన సమయాలలో మద్దతుగా నిలబడి తమ సేవలు దేశ రక్షణకు ఉపయోగించాలి. అదే రీతి ఇజ్రాయెల్ ప్రధానితన శక్తిని ఉగ్రవాదాన్ని ఆసియా ఆ దేశాలలో అరికట్టాలని ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ 2022 చివరలో టెల్‌ఆవీవ్ సందర్శించి ఆ దేశంలో ఒప్పందాలు చేసుకొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఖండించాయి. ఇలాంటి సంఘటన జరుగకుండా ఇజ్రాయెల్‌కు మద్దతులో ఇండియా హద్దులలో నిఘానుపెంచింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతోమొదట ఇజ్రాయెలు(దాడులకు గురైన దేశం)కు మద్దతు ప్రకటించి ఆ తరువాత ఉపసంహారించుకొని పాలస్తీయులకు మద్దతుని మార్చుకుంది. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంను అన్నిదేశాలు ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపును కోరుకుంటుంది.ఏది ఏమైనా భారత్ ప్రధాని మోడీ నాయకత్వాన ఇజ్రాయెల్‌లో సంబంధాలు బలపడ్డాయి. ◆

# ప్రజావాక్కు



## ఒక్కసారి ఆలోచించండి!

ఉచిత పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం అటుంచి, వారి బతుకులు మరింత భారమవుతున్నాయి. ఈ పథకాలు వికలాంగులకు, వృద్ధులకు,పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏరాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంతసేపుతమ ఓటుబ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించని నాయకులు అధికారం కోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు. మనిషికి అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సాధ్యమైనంతవరకు నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నీటి వృధాని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు వది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది.పండుగలు,పబ్బాల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది.గతకొన్ని సంవత్సరాలుగా అతివృష్టివర్షాలకుహైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు సమృద్ధిగా ఉండడం వలన నీటి మట్టం పెరిగిందని అందరికీ తెలిసిన విషయమే. ఫలితంగా నీటిమట్టం పెరిగి ఇళ్లల్లోని బోరుబావుల్లోనీరు సమృద్ధిగా ఉంటున్నది.గత టిఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలోని అందరికీ ఉచితంగా నెలకు 20వేల లీటర్ల నీరు సరఫరా పథకం ప్రవేశపెట్టింది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

## టెస్టులు నిర్వహించాలి

కేరళలో కరోనావైరస్ కొత్త సబ్‌వేరియంట్ జెఎన్-1 కేసులు వెలుగు చూశాయి. భారత్‌సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్‌ని గుర్తించినట్లు కేంద్రఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి. కొత్త కేసులపై నిఘా ఉంచాలి.ఆర్‌టిసిఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలి. అందులో జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ప్రజలు గుణపాఠం చెప్పినా..

రాష్ట్రవిభజన జరిగిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే పేద ప్రజలకు సేవ చేయడంలో వేగాన్ని కనబరిచింది. రెండు గ్యారంటీలను అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను సేకరించింది. వారంరోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడానికి కృషిచేస్తుంది. అందుకు వందరోజుల సమయం ఉంది.అయితే బిఆర్ఎస్,బిజెపిలు ఇప్పటికిప్పుడు ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరాలంటున్నారు. ఈగ్యారంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేపనిగా విమర్శిస్తున్నారు. అవును మరి అలాచేయకపోతే అవి ప్రతిపక్షలెందుకు అవుతాయి.

-మిథునం, హైదరాబాద్

## అందరూ ఆచరించాలి

అయోధ్య శ్రీరామజన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో 22జనవరి 2024వ తేదీన నూతన విగ్రహాప్రాణప్రతిష్ఠ గావింపబడుతున్నందుకు ప్రపంచంలోని శ్రీరామ భక్తులే కాదు ప్రతి హిందువు ఎంతోసంతోషిస్తున్నాడు. ఆనాడు ప్రతి ఊర్లోని దేవాలయంలో భజనలు,కీర్తనలు, హారతులు, పూజలు చేసుకోవాలని, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయాలని, భక్తితో నిండిన హృదయాలతో ఆ దినమంతా గడపాలని కొందరు భక్తులు సూచించారు. తు.చ తప్పకుండా ఆచరిస్తే యావత్ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానాన్ని చేరుకోదా?

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

## అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయింది. గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారికి 4,072 మందికి మినిమమ్ టైమ్‌స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు.అయితే డిఎస్సీ 98లో అర్హతకలిగిన వారు మరో2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్లు పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధికశాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్






## బిజెపి, ఆరెస్సెస్‌పై మండిపడిన నేతలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి వెళ్లాలా వద్దా అని డైలమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చివరికి తేల్చేసింది. రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లేది లేదని స్పష్టం చేసింది. ఈ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని బిజెపి, ఆరెస్సెస్‌లు తమ సొంత కార్యక్రమంగా భావిస్తున్నారని మండిపడింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశంలోని ప్రముఖులు, రాజకీయ నేతలు, సాధువులు, క్రీడాకారులు, సినీ హీరోహీరోయిన్లు సహా 7 వేల మందికి ఆహ్వానాలు పంపించింది. అయితే అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలకు కూడా ఆ ఆహ్వాన పత్రికలను అందించింది. ఈ నేపథ్యంలోనే రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అయోధ్యలో జనవరి 22వ తేదీన రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గేతో పాటు ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందించింది. అయితే వీరు రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అనే విషయంపై ఇన్ని రోజులు తర్జన భర్జన పడ్డారు. తాజాగా ఆ పార్టీ ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌లపై తీవ్ర విమర్శలు చేసింది.

బిజెపి, దాని రాజకీయ గురువు అయిన ఆరెస్సెస్ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని ఒక రాజకీయ ప్రాజెక్టుగా చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక ఈ రామాలయ ప్రారంభోత్సవం బిజెపి, ఆరెస్సెస్ ఈవెంట్ అని హస్తం పార్టీ అభివర్ణించింది. ఈసందర్భంగా అయోధ్య ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్న మల్లిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరి ముగ్గురు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావడాన్ని తిరస్కరించినట్లు హస్తం పార్టీ తెలిపింది. మన దేశంలో మతం అనేది వ్యక్తిగత విషయమని, కానీ ఆరెస్సెస్, బిజెపిలు చాలా కాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చేశాయని దుయ్యబట్టింది. ఇంకా పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకోని అయోధ్య రామమందిరాన్ని ప్రారంభించి దాని నుంచి రాజకీయంగా లబ్ధిపొందాలని బిజెపి చూస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మండిపడ్డారు. 2019 సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి శ్రీరాముడిని పూజించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవిస్తూ మలిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరిలు స్పష్టంగా ఆరెస్సెస్, బిజెపి ఈవెంట్ ఆహ్వానాన్ని తిరస్కరించారని తెలిపారు.



## నాసా మానవసహిత జాబిల్లి యాత్ర వాయిదా

### పెరిగ్రిన్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, జనవరి 10:** దాదాపు 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి ల్యాండర్‌ను పంపాలని అమెరికా చేసిన ప్రయోగం విఫలమైన విషయం విదితమే. ఇంధన లీకేజీ కారణంగా పెరిగ్రిన్ వ్యోమనౌక ప్రయోగాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఈ వైఫల్యంతో నాసా భవిష్యత్తులో చేపట్టే జాబిల్లి యాత్రలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ యేడాదిచివర్లో చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరిగేందుకు నలుగురు వ్యోమగాములను పంపాలని భావించిన నాసా, దాన్ని 2025కు వాయిదా వేసింది. ఈ యేడాది చివర్లో ఆర్టెమిస్-2 యాత్రను నిర్వహిస్తామని నాసాగతంలో ప్రకటించిన విషయం విదితమే.

ఇందులో నలుగురు వ్యోమగాములను జాబిల్లి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరం లోని కక్ష్యలోకి పంపించనున్నారు. తాజా పరిణామాలతో ఈ ప్రయోగాన్ని వచ్చేయేడాది సెప్టెంబరుకు వాయిదా వేసినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ తెలిపింది. 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మనుషులను పంపించే ఆర్టెమిస్-3 యాత్ర 2026కు వాయిదా వేసింది. ఈ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములను చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపించాలని నాసా సన్నాహాలు చేస్తోంది. ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ అభివృద్ధిచేసిన పెరిగ్రిన్ ల్యాండర్‌ను గత సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ఇంధనాన్ని కోల్పోవడం వల్లే ఈ సమస్య ఎదురైనట్లు గుర్తించిన శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని విరమించుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆర్టెమిస్ యాత్రలకు నాసా ప్రైవేటు కంపెనీలపై ఆధారపడింది. తాజాగా విఫలమైన పెరిగ్రిన్ ల్యాండర్‌లో జాబిల్లి ఉపరితలాన్ని శోధించే అనేక సైన్స్ పరికరాలున్నాయి. ఆర్టెమిస్ యాత్రలో వెళ్లే వ్యోమగాములు దిగాల్సిన ప్రదేశాన్ని నిర్దేశించడం కూడా దీని ప్రయోగ లక్ష్యాల్లో ఒకటి. ఈ ప్రయోగం విఫలం కావడం వల్లే నాసా తదుపరి యాత్రలను ఆలస్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో మరో ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేసిన ల్యాండర్‌ను నాసా ప్రయోగించనుంది.



## కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

**న్యూఢిల్లీ, జనవరి 10:** వన్‌నేషన్‌వన్ ఎలక్షన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్యానెల్‌కు ప్రజలనుంచి ఐదువేలకుపైగా సూచనలు అందినట్లు ప్రకటించారు. ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహణకు సంబంధించి కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. అందుకోసం రాష్ట్రాలవారీగాకూడా ప్రజాభిప్రాయసేకరణచేసిన కమిటీకి ప్రస్తుతం ఐదువేలకుపైగా సిఫారసులు అందినట్లు తేలింది. ఈనెల 15వ తేదీవరకూ అందిన సిఫారసులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని కోవింద్‌కమిటీ వెల్లడించింది.

గత ఏడాది సెప్టెంబరులో రూపొందించిన ఈ కమిటీ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అభిప్రాయసేకరణ జరుపుతోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలకు కూడా లేఖలురాసింది. పరస్పరం అంగీకారయోగ్యమైన తేదీన సమావేశం నిర్వహించేందుకు లేఖరాసినట్లు కమిటీ ప్రకటించింది. స్పందనరాకపోవడంతోమరోసారి లేఖరాసింది. మొత్తం ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్రపార్టీలు, ఏడు రిజిస్టరు అయిన గుర్తింపులేని పార్టీలకు కూడా లేఖలు రాసినట్లు తేలింది. ఇప్పటి వరకూ లాకమిషన్ సిఫారసులు,అభిప్రాయాలను మాత్రమే తీసుకున్న కమిటీ మరోసారి లాకమిషన్‌ను హాజరుకావాలని కోరింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు కమిటీ అధ్యయనంచేస్తోంది. రాజ్యాంగంలోని వెసులుబాటును ఆసరా చేసుకోవడంతోపాటు చట్టపరమైన ఉన్న సదుపాయాలను కూడా ఇందుకోసం వినియోగించి అవసరమైతే రాజ్యాంగ సవరణకు నిర్దిష్టమైన సవరణలుచేసేందుకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని కేంద్రం కోరింది. ప్రజల ప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం కూడా ఇందుకు వెసులుబాట్లను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు రాజ్యాంగ సవరణ అనేది ఏరూపంలో ఏవిధానంలో చేయాలో అన్నది స్పష్టంగాసూచించాలని కమిటీ లాకమిషన్‌ను కోరింది.

# ప్రాణం తీసిన బొగ్గుల కుంపటి

## కుటుంబంలో ఐదుగురు చిన్నారుల దుర్మరణం!



**లక్నో, జనవరి 10:** మన జీవితంలో కొన్ని సంఘటనలు మనం అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగిపోతాయి. కొన్ని మంచి జ్ఞాపకాలను మిలిగిస్తే కొన్ని భరించలేని బాధకు దుఃఖానికి కారణం అవుతాయి. ఒక బొగ్గుల కంపెనీ ఐదురుగు ప్రాణాలు తీస్తుందని ఊహించని కుటుంబం చేసిన పని ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆ రోజంతా పిల్లలతో సంతోషంగా గడిపిన కుటుంబం ఊహాకందని దారుణ విషాద ఘటనతో షాక్‌కు గురైంది. బొగ్గుల కుంపటి కాలయముడై ఐదుగురి చిన్నారుల ప్రాణాలకు యమపాశమైంది. అసలే చలికాలం కావడంతో ఎముకలు కొరికేస్తున్న చలిలో చలి బాధ నుంచి కాపాడుకోవడం కోసం ఒక కుటుంబం చేసిన పని అయిదుగురి ప్రాణాలను హరించింది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దారుణ సంఘటన స్థానికులను కన్నీటి పర్యంతం చేసింది. చలి నుంచి ఉపశమనం కోసం ఇంట్లో ఏర్పాటు చేసుకున్న బొగ్గుల కుంపటి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిన్నారుల ప్రాణాలను హరించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అమ్రోహా జిల్లాకు చెందిన కుటుంబం చలిని తట్టుకోలేక రాత్రి పడుకునే ముందు ఇంట్లో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని ఏర్పాటు చేసుకుంది. ఇంటి తలుపులు, కిటికీలు మూసివేసి కుటుంబ సభ్యులంతా గాఢనిద్రలోకి మునిగిపోయారు. కాసేపటికీ బొగ్గుల కుంపటి నుంచి దట్టమైన పొగలు ఇల్లంతా వ్యాపించాయి. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకుని ఇంటి తలుపు తీసి బయటకు వచ్చేలోపే ఇంట్లో పడుకుని నిద్రపోతున్న ఐదుగురు చిన్నారులు ఊపిరాడక మృత్యువాత పడ్డారు. వేడిగా ఉండడం కోసం పెట్టుకున్న బొగ్గుల కుంపటి ఐదుగురి ప్రాణాలు హరించడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఐదుగురు చిన్నారులు నిద్రలోనే విగతజీవులుగా మారటం అక్కడి వారందరినీ ఆవేదనకు గురి చేసింది. చిన్న బొగ్గుల కుంపటి వల్ల జరిగిన దారుణ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా అయింది. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. అందుకే చలిగా ఉందని వేడి కోసం మంటలు వేసుకునేవారు, కుంపట్లు పెట్టుకునే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించబడింది.

# బిల్కిస్ బానో కేసు దోషుల్లో 9 మంది మిస్సింగ్



**గాంధీనగర్, జనవరి 10:** బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షాకాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందిన వారు. గోద్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకు వీరంతా ఊర్లోనే కనిపించినట్లు స్థానికులు తెలిపారు. సుప్రీంతీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్‌నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు. ఈ వార్తలపై దాహోద్ ఎస్పీ స్పందిస్తూ దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడిం చారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీం కోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. 2002 గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది.

బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. అయిదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15 ఏళ్ల కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబటింది. వారి విడుదల చెల్లదని తీర్పు వెలువరించింది.



### ఫీల్డింగ్‌చేస్తూ బాల్ తగిలి

## వెటరన్‌క్రికెటర్ మృతి

**ముంబయి, జనవరి 10:** మైదానంలో వెటరన్ క్రికెటర్ ఫీల్డింగ్‌చేస్తుండగా పక్కనే ఉన్న మరో పిచ్‌నుంచి బంతి ఎగిరివచ్చి తలను తాకడంతో ప్రాణాలుకోల్పోయాడు. ముంబయిలోని మాతుంగా దాద్కర్‌మైదానంలో జరిగిన ఈసంఘటన అందరినికలిచివేసింది. దార్‌పార్టీకాలనీ స్పోర్టింగ్‌క్లబ్ గ్రౌండ్‌లో జయేష్ సవాలా ఫీల్డింగ్‌చేస్తుండగా బంతి ఆతని చెవి వెనుకకు తగిలిందని అక్కడే ఉన్న పలువురు తెలిపారు. కిందపడిపోయిన ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే జయేశ్‌చనిపోయాడని వైద్యులుప్రకటించారు. కుచి వీసా ఓస్వాల్ వికాస్ లెజెండ్ కప్‌లోభాగంగా 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్నవారికోసం టి20 టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. స్థలాభావంతో ఒకే మైదానంలో పక్కపక్కనే ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు సాధారణంగా నిర్వహిస్తారు.

ఈ టోర్నీలోను అదేవిధంగా జరి గాయి. మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్లకు గాయా లయిన సందర్భాలున్నా ప్రాణాపాయం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనగా పోలీసులు కేసు నమోదుచేసారు. మృతదేహాన్ని స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకోసం తరలించారు. అయితే ఎటువంటి కుట్రలేదని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# ఎన్నికల షెడ్యూలుకు ముందే మోడీ సుడిగాలి పర్యటనలు

**న్యూఢిల్లీ, జనవరి 10:** రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ ఈసారి తన వ్యూహాలను మరింతపదునుపెడుతోంది. బిజెపికి ప్రధానమంత్రి ప్రచార అంబాసిడర్‌కావడంతో ఈసారి మొత్తం రాష్ట్రాలన్నింటినీ చుట్టివచ్చే ప్రణాళికను బిజెపి సిద్ధంచేసింది. ఇప్పటికే మోడీ, తమిళనాడు, లక్షద్వీప్, గుజరాత్, కేరళ రాష్ట్రాలు పర్యటించగా ఈనెల 13వ తేదీ మహారాష్ట్ర, బీహార్‌లలో పర్యటించనున్నారు. అలాగే 13వ తేదీ తర్వాత జార్ఖండ్‌లో కూడా పర్యటించేవిధంగా బిజెపి రూట్‌మ్యాప్ సిద్ధంచేస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, సదస్సులు సమావేశాలతోపాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా జరిగే సభల్లో మోడీ తన ఎన్నికల ప్రచారం కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఇపుడు బిజెపి ప్రణాళిక కూడా కార్యాచరణకు వస్తోంది. ఫిబ్రవరి ఐదో తేదీలోపు అన్ని రాష్ట్రాలను ఒక విడత తన పర్యటనలు పూర్తిచేయాలని మోడీ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చిన్నరాష్ట్రాలు కూడా ఆయన పర్యటనలో ఉన్నాయి. ఇటీవలే రాజస్థాన్‌ను కూడా పర్యటించారు. అక్కడ డిజిపి ఐజిపిల సదస్సులో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చర్చలుజరిపారు. ఇకపై ఆయన జరిపే పర్యటనల్లో రోడ్‌షో లేదా బహిరంగసభలను కూడా నిర్వహించాలనిచూస్తున్నారు. ఇప్పటికే వైబ్రంట్ గుజరాత్ పేరిట జరుగుతున్న ఇన్వెస్టర్ల సదస్సులో గుజరాత్‌లో



పాల్గొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రారంభిస్తారు. నాశిక్‌లో జాతీయ యువజనోత్సవాలను ప్రారంభిస్తారు. నాశిక్‌లోనే ఆయన రోడ్‌షో కూడా ఉంటుంది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్, బెట్టియా, బీహార్‌లలో కూడా 13వ తేదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీ అయోధ్య పర్యటనలో రామమందిరంలో విగ్రహప్రతిష్ఠాపన వేడుకల్లో పాల్గొంటారు. పనిలోపనిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈరాష్ట్రాల్లో పర్యటించి సంస్థాగత సమావేశాలు నిర్వహిస్తారు.

షా ఆరు రాష్ట్రాల్లో పర్యటన చేయనున్నారు. ఉత్తరాన ఉన్న జమ్మునుంచి మొదలుపెట్టి ఈశాన్యంలో ఉన్న మేఘాలయలోకూడా పర్యటిస్తారు. తొమ్మిదవ తేదీ జమ్ములో ఎన్నికల సన్నద్ధతపై చర్చలుజరుపుతారు. త్రిపురలో ఈనెల 11వ తేదీ, 12వ తేదీ గుజరాత్‌లోమూడురోజుల పర్యటనకు వస్తున్నారు. ఇక జనవరి 18వ తేదీ పంజాబ్, 19,20 తేదీల్లో అస్సాం మేఘాలయల్లో పర్యటిస్తారు.

# సిబిఐ, ఇడి, ఐటిలకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దు

## జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ ఆదేశాలు

**రాంచి, జనవరి 10:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇడి పదే పదే తనకు సమన్లు జారీ చేస్తున్న వేళ జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ సంచలన ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఎలాంటి సమాచారాన్ని అడిగినా ఇవ్వకూడదని జార్ఖండ్ ప్రభుత్వంలోని అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలను క్యాబినెట్ సెక్రటరీ లేదా విజిలెన్స్ శాఖకు రిపోర్ట్ చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని జార్ఖండ్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ సిఎం ప్రధాన కార్యదర్శి వందనాదడేల్ ఒక లేఖను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఇచ్చే నోటీసులకు నేరుగా అధికారులు సమాధానం ఇవ్వరాదని, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ లేఖలో పేర్కొన్నారు. అలా ఇస్తే సమాచారం అసంపూర్ణంగా ఉండే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే యాంటీ కరప్షన్ బ్యూరో ఉందని ఆ ఏజెన్సీ తమ శాఖకు నేరుగా రిపోర్టు చేస్తుందని వందనా దడేల్ పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా అధికారికి ఇడి, సిబిఐ, ఐటి నుంచి లేఖ వస్తే వాళ్లు తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆ లేఖలో వెల్లడించారు. అయితే ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు 7 సార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆ సమన్లను పట్టించుకోని హేమంత్ సోరెన్ విచారణకు హాజరు కాలేదు. జార్ఖండ్‌లో ప్రస్తుతం హేమంత్‌సోరెన్‌నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్ పార్టీ మేజర్ భాగస్వామిగా కొనసాగుతోంది.

## భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌తోనే

# మాల్దీవుల్లో గెలుపు

### పిపిఎంపిఎన్సీ సంకీర్ణంపై ఇయూ ఎన్నికల మిషన్ నివేదిక




**మాలే, జనవరి 10:** మాల్దీవుల అధికార ప్రొగ్రెసివ్‌పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపుకోసం దేశం మొత్తం భారత్ వ్యతికరేక సెంటిమెంట్‌ను ప్రచారం చేసినట్లు యూరోపియన్ యూనియన్ ఎన్నికల సర్వే మిషన్ ప్రకటించింది.ఐరోపా ఎన్నికల పరిశీలక మిషన్ ఈసమగ్ర నివేదికను విడుదల చేసింది. సెప్టెంబరు తొమ్మిది 30వ తేదీల్లో రెండు విడతలుగా అధ్యక్ష ఎన్నికలు జరిగాయని తేల్చింది. హిందూ మహాసముద్రంలోని ఈద్వీపకల్ప దేశంలో ఈయూ ఈఓఎంలు ప్రత్యేకించి పిపిఎం, పిఎన్‌సి సంకీర్ణకూటమి చేసిన ప్రచారాలను విశ్లేషించింది. తమ దేశంపై భారత్ ప్రభావం ఎక్కువ పడుతున్నదన్న భయంతో ఎన్నికల్లో భారత్ వ్యతిరేకప్రచారం ఎక్కువచేసినట్లు తేల్చింది. దేశంలో భారతీయ మిలిటరీ సిబ్బంది ఉనికిని ఈ కూటమి జీర్ణించుకోలేకపోయింది. అలాగే నిధులసమీకరణ, ఆర్థిక అసమానతలతో ఈసంకీర్ణకూటమి వ్యవహారించిందని, కొంత మీడియా కూడా పాక్షికంగా ఏకపక్షంగా వ్యవహారించినట్లు ఈ పరిశీలక మిషన్ వెల్లడించింది. భారత్‌కు వ్యతిరేక ప్రచారానికి ఈ రెండు పార్టీలు కూడా విశేష కృషిచేసినట్లు ఈయూ మిషన్ వెల్లడించింది. ప్రభుత్వహామీలు ఇప్పటికీ నెరవేకర్చలేదని కొంత, పిపిఎం ప్రభుత్వాన్ని అణిచివేస్తున్నారన్న విషప్రచారం మరికొంత భారత్‌ను అవమానపరిచేందుకు దోహదంచేసాయి. అవినీతి, విదేశీ జోక్యం పెరిగిందని, అంతేకాకుండా భారత మిలిటరీ తమ దేశంలో పదేపదే రావడాన్ని తమ దేశ సార్వభౌమత్వంపై భారత్ పట్టుపెంచుతోందన్న విమర్శలతో భారత్‌వ్యతిరేకప్రచారం మరింతగా చేసారు. 11 వారాల సుదీర్ఘపరిశీలనతో జాతీయ స్థాయి సంస్థల ఆహ్వానంమేరకు ఆదేశంలో పర్యటించి అధ్యయన నివేదికను రూపొందించి విడుదలచేసారు. అలాగే కించపరిచే భాషా ప్రయోగం జరిగిందని కూడా ఈయూ గుర్తించింది. వారి ప్రచారం మొత్తం భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌పైనే ఉందని, ప్రత్యేకించి మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండటంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టి ప్రచారం చేసాయని ఈయూ మిషన్ ఆరోపించింది. అప్పటివరకూ ఉన్న అధ్యక్షుడు ఇబ్రహీం సోలేహ్ మరోసారి ఎన్నికయ్యేందుకు కసరత్తులు చేసినా 54శాతం ఓట్లతో పిపిఎం పిఎన్‌సి సంకీర్ణం ఆయనన్న ఓడించింది. ఈయూ పార్లమెంట్ సభ్యుడు నాచో శాంచెజ్ ఆమోర్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష ఎన్నిక సాంకేతికంగా పటిష్టంగా జరిగినట్లు భావించాలని, ఎన్నికల కమిషన్ అదే తీరులో పనిచేసిందన్నారు. ఈయూ పరిశీలక మిషన్ 20 సిఫారసులు కూడాచేసింది. మాల్దీవుల్లో భవిష్యత్ ఎన్నికలు మరింత పారదర్శకంగా జరగాలంటే నిజనిర్ధారణ జరగాలని సమాచార లోపం ఉండకూడదని, మహిళలను నాయకత్వ స్థాయిల్లోకి మరింతగాపెంచాలని, రాజకీయంగాను మహిళలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈయూ పరిశీలక కమిటీ వెల్లడించింది.

# అజయ్‌మిశ్రాపై హత్యకేసు అప్పీలును కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 10:** కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాపై దాఖలయిన హత్యకేసుకు సంబంధించి యుపి ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలును కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. 2004 సంవత్సరంలో అజయ్ మిశ్రాపై ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ యుపి ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్‌ఖేరి జిల్లాలో ప్రభాత్‌గుప్తా అనే వ్యక్తి హత్యకు గురవడంతో కేంద్ర మంత్రి అజియ్‌మిశ్రాపై కేసు నమోదయింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, పంకజ్ మిఠల్‌లు మాట్లాడుతూ లక్నోబెంచ్ హైకోర్టు, విచారణకోర్టులు గుర్తించిన వాస్తవాలు నిజనిర్ధారణ అంశాలను కాదనలేమని ప్రకటించారు. సీనియర్ కౌన్సెల్ కపిల్ సిబాల్ పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. హైకోర్టు బెంచ్, దిగువకోర్టులు ఇచ్చిన తీర్పులలో జోక్యంచేసుకునే ఆధారాలు లేవని, అందువల్ల ప్రభుత్వం దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషపన్లను డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించింది. విచారణచేసిన దిగువకోర్టు అజయ్‌మిశ్రాను 2004లో కొట్టివేస్తూ తీర్పుచెప్పింది. అయితే రాష్ట్రప్రభుత్వం ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేసింది. హైకోర్టుసైతం డిస్మిస్‌చేసింది. దీనిపై రాజీవ్‌గుప్తా అనే మృతుడి కుటుంబీకుడు 2023 మేనెలలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. హైకోర్టు సైతం తనతీర్పులో దిగువ కోర్టు జారీచేసిన ఉత్తర్వుల్లో ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించింది.

## రైల్వే బోర్డు కొత్తకార్యదర్శి బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, జనవరి 10:** భారతీయ రైల్వే పర్సనల్ సర్వీస్ విభాగం 1987వ బ్యాచ్ అధికారి అరుణా నాయర్ రైల్వే బోర్డుకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈనెల ఆరవ తేదీనే ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగేఆపరేషన్స్, వాణిజ్యవృద్ధి విభాగం సభ్యురాలిగా సీమాకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ట్రాక్షన్, రోలింగ్ స్టాకన్ విభాగం సభ్యులుగా సతీష్‌కుమార్‌కూడా అదేరోజు బాధ్యతలు స్వీకరించారు. వీరందరిని రైల్వే మంత్రిత్వశాఖ ఈ నెల మొదటివారంలోనే నియమించింది. అరుణా నాయర్ రైల్వేబోర్డులో అదనపు సభ్యురాలిగా సుదీర్ఘకాలం పనిచేసారు.

సిబ్బంది పర్యవేక్షణ విభాగంలో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. కేబినెట్ నియామకాల కమిటీ ఈ నెల తొలిఆరంలోనే రైల్వే బోర్డుకు ఆమెను కార్యదర్శిగా నియమించింది. ఐఆర్‌పిఎస్ మొట్టమొదటి అధికారిగా ఆమె రైల్వేబోర్డులో బాధ్యతలు స్వీకరించారు.



బుధవారం హుస్నాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

# ఇండియా కూటమిలో భాగస్వాములం

## శ్రీరాముని అక్షింతల పేరిట బిజెపి రాజకీయం సిగ్గుచేటు: చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జనవరి10,ప్రభాతవార్త:** బిజెపికి హటావో దేశ్‌కి బచావో నినాదంతో ఇండియా కూటమిలో భారత కమ్యూనిస్టు పార్టీగా భాగస్వామ్యమై ఉన్నామని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని అమరుల భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో శ్రీరాముని అక్షింతల పేరిట బిజెపి రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న బిజెపిని ఇండియా కూటమితో గద్దెదించి తీరుతావన్నారు. బిఆర్ఎస్, బిజెపిల పాలనలో ప్రజాస్వామ్యవ్యవస్థ నిర్వీర్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల మాదిరిగా వచ్చే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పొత్తుపెట్టుకుంటే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. పొత్తుఉన్నా లేకున్నా స్థానికసంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో సిపిఐ బలంగా ఉన్న అన్ని ప్రాంతాలలో తమ అభ్యర్థులు బరిలో నిలవనున్నట్లు స్పష్టం చేశారు. గడిచిన శాసనసభ ఎన్నికల్లో కెసిఆర్ అహంకారమే బిఆర్ఎస్‌ను ఓడించిందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో ధరఖాస్తులు స్వీకరించడంమంచి పరిణామమని, లబ్దిదారులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ధనవంతులకు లాభం చేసిన ధరణి: విహెచ్

**హైదరాబాద్, జనవరి 10,ప్రభాతవార్త:** ధనవంతలకు మాత్రమే ధరణి వల్ల లాభం కలిగిందని కాంగ్రెస్ పేదలకు ఇచ్చి భూములు అన్యాక్రాంతమైనాయని మాజీ ఎంపి మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు ఆరోపించారు. గాంధీభవన్‌లో బుధవారం విలేకరులతో ఆయన మాటాడుతూ కీసరదాయరలో పేదలకు ఇందిరాగాంధీ హయాంలో 96ఎకరాలు ఇవ్వగా ధరణి కారణంగా ఆ భూములు వారికి చెందకుండా పోయాయని ఆవేదన చెందారు. ఔటర్ రింగ్ రోడ్డులో అక్కడి పేదలు భూములు కోల్పోయారు. కీసర ఔటర్ రింగ్ రోడ్ అనుమతుల్లో పెద్దస్కామ్ జరిగిందని ఆరోపించారు. దానిపై న్యాయ విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టు ఆర్డర్లు ఉన్న లేఔట్ కోసం హెచ్ఎండిఏ అనుమతులు ఇచ్చిందని ఆయన అన్నారు. కీసర ఓఆర్ఆర్ తో భూములు కోల్పోయిన పేద ప్రజలకు న్యాయం చేయాలని అధ్యాయన కమిటీకి లేఖ రాసానని ఆయన తెలిపారు.

# రాజీనామాలు ఆమోదించిన గవర్నర్‌కు కాంగ్రెస్ ధన్యవాదాలు

**హైదరాబాద్, జనవరి10,ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, సభ్యుల రాజీనామాలను ఆమోదించిన గవర్నర్‌కు ధన్యావాదాలు అని టిపిసిసి రాష్ట్ర అధికారప్రతినిధి డా.రియాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. టిఎస్‌పిఎస్ ప్రక్షాళనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలకమండలి రాజీనామాలు ఆమోదించాలని గవర్నర్‌ను కోరడం జరిగిందని గుర్తుచేశారు.

కొత్త కమిటీ ఏర్పాటు చేస్తే నోటిఫికేషన్ విడుదలకు అవకాశాలు ఏర్పడుతున్నాయి. వెంటనే రిక్రూట్‌మెంట్ మొదలు పెట్టాలని నిరుద్యోగ చైతన్య యాత్రను ఎన్నికల సమయంలో నిర్వహించిన ఇంద్రనాయక్ శివానంద్ స్వామి ముఖ్యమంత్రిని కోరారు.



బుధవారం నూతన బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం

## రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,జనవరి10,ప్రభాతవార్త:** అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ పరిధిలోని ఆర్డీవో, తహశీల్దార్, ఎంపిడివో, ఎంఈవో, ఇంజనీరింగ్‌లతో పాటు అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతీ అధికారి కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించాలన్నారు. వారి స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం 10కోట్లు కేటాయించిందని, వాటితో ప్రజలకు అత్యవసరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. నియోజకర్గ వ్యాప్తంగా 305 ఆవాసలు ఉన్నాయని వచ్చే ఎండాకాలం నాటికి తాగునీటి ఎద్దడి లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తహశీల్దార్‌లు, ఎంపిడివోలు పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.

కాగా హుస్నాబాద్ బస్‌డిపోకు నూతనంగా మంజూరైన రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్ డిపో మేనేజరు వెంకటేశ్వర్లుతో కలసి ప్రారంభించారు.

# మహాలక్ష్మితో పెరుగుతున్న రద్దీ, మరో 275 బస్సుల కొనుగోలు

## జులై చివర్లో రోడ్డెక్కనున్న మరో 1000 బస్సులు: మంత్రి పొన్నం వెల్లడి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** టీఎస్‌ఆర్టీసీ బలోపేతంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించింది. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో రద్దీ భారీగా పెరిగింది. ఇటీవలే 80 బస్సులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఆర్టీసీ ఈ సంవత్సరం జూలై నెలలోగా మరో 1000బస్సులను రోడ్డెక్కించేందుకు ప్రణాళిక రూపొందిస్తోంది. ఈమేరకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహాలక్ష్మి పథకం అమలు చేశామన్నారు. ఈ పథకానికి మహిళల నుంచి విశేష స్పందన వస్తుండటంతో విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు దాదాపు 9 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారనీ, మహాలక్ష్మి పథకం కింద రోజురోజుకు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా బస్సులపై పెరుగుతున్న భారాన్ని తగ్గించేందుకు జూలై నెలలోపు వచ్చే 1000 బస్సులకు అదనంగా మరో 275 కొత్త బస్సుల కొనుగోలుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టామని మంత్రి పొన్నం వెల్లడించారు.



బుధవారం గద్దర్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి

# గద్దర్ కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్ (అల్వాల్), జనవరి 10 ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్ కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం కలిశారు. అల్వాల్ భూదేవినగర్‌లోని గద్దర్ నివాసానికి వచ్చిన ఆయన విమల గద్దర్ కూతురు వెన్నెల, కుమారుడు సూర్యకిరణ్‌లను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంపరంగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బట్టి విక్రమార్కను కోరినట్లు తెలుస్తోంది. అనంతరం వెంకటాపురం మహాబోధి పాఠశాలలోని గద్దర్ సమాధి వద్దకు వెళ్లి డిప్యూటీ సీఎం నివాళులర్పించారు.

# పట్టాలు తప్పిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్

### నాంపల్లి రైల్వే స్టేషన్ డెడ్ ఎండ్ వాల్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం

### పలువురికి గాయాలు, పట్టాలు తప్పిన మూడు బోగీలు

### రద్దయిన పలు ఎంఎంటిఎస్ రైలు

### లోకో పైలట్ తప్పిదంతోనే ప్రమాదం





బుధవారం నాంపల్లి రైల్వేస్టేషన్‌లో డెడ్ఎండ్‌ను ఢీకొన్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఇంజన్, పట్టాలు తప్పిన బోగీలు

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 10 ప్రభాతవార్త:** హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌లో చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి వస్తున్న రైలు ఐదో ఫ్లాట్ ఫాంపై నేరుగా వెళ్లి డెడ్ ఎండ్ గోడను ఢీకొట్టింది. దీంతో మూడు బోగీలు పట్టాలు తప్పాయి. కొందరు దిగేందుకు సిద్దంగా ఉన్న ప్రయాణికులు కుదుపుకు కిందపడ్డారు. ఉదయం 8.45 గంటలకు జరిగిన ఈ ఘటనలో పలువురి ప్రయాణికులు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు. మొత్తం మూడు బోగీలు పట్టాలు తప్పాయి. చెనై నుంచి నాంపల్లి రైల్వే స్టేషన్ ఫాట్‌ఫాంపైకి చేరుకునే క్రమంలో రైలు ఒక్కసారిగా కుదుపునకు లోనవ్వడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. స్టేషన్‌లోని డెడ్ ఎండ్ గోడను రైలు ఢీకొట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. ఇదే చివరి స్టేషన్ కావడంతో పెద్ద ప్రమాదం తప్పిందని సీపీఆర్వో రాకేష్ తెలిపారు. డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతోనే రైలు పట్టాలు తప్పిందన్నారు. ఘటన కంటే ముందే చాలా మంది దిగిపోయారని వెల్లడించారు. ఎక్కువగా సికింద్రాబాద్ స్టేషన్‌లోనే దిగిపోయారని చెప్పారు. ఎస్2, ఎస్3, ఎస్ 6 బోగీలు పట్టాలు తప్పాయని కొంత మందికి స్వల్పగాయాలయ్యాయని ఆయన చెప్పారు. ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయని వారిని లాలాగూడ రైల్వే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. చెన్నై నుంచి హైదరాబాద్‌కు చేరుకునే క్రమంలో స్టేషన్‌కు నెమ్మెదిగా వస్తుండటంతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని కొందరికి స్వల్పంగా గాయపడ్డారని చెప్పారు.

**ఎంఎంటీఎస్ రైళ్లు రద్దు:** నాంపల్లి రైల్వే స్టేషన్‌లో జరిగిన రైలు ప్రమాదం దృష్ట్యా స్టేషన్‌లో సహాయక చర్యలు కొనసాగుతుండటంతో పలు ఎంఎంటీఎస్ రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. దీంతో 4,5 ఫ్లాట్ ఫామ్స్ వైపు పోలీసులు ఎవరిని అనుమతించలేదు. ఫ్లాట్‌మామ్స్ 1,2 నుంచి రైళ్ల రాకపోకలు యధావిధిగా సాగుతున్నాయి.

**రైలు ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా:** హైదరాబాద్ నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఉదయం చార్మినార్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో పలువురికి గాయాలయ్యాయి. దీంతో దక్షిణ మధ్యరైల్వే గాయాలకు గురైన వారిని లాలాగూడ రైల్వే ఆసుపత్రికి తరలించారు. అక్కడే వారికి రైల్వే శాఖ ఎక్స్‌గ్రేషియాను అందజేసింది. తీవ్ర గాయాలకు గురైన వారిరి రూ.2.50 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ. 50వేలు అందజేసినట్లు అధికారులు చెప్పారు.

**సత్వరమే రైలు సర్వీసులను పునరుద్ధరించిన దక్షిణ మధ్యరైల్వే:**

చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు నాంపల్లి స్టేషన్‌లోని ఫ్లాట్ ఫారమ్ నెం.5 వద్ద జరిగిన రైలు ప్రమాదం కారణంగా మూడు బోగీలు పట్టాలు తప్పాయి. దీంతో సమాచారం అందుకున్న అధికారులు అలర్ట్ అయ్యారు. దక్షిణ మధ్యరైల్వే అదనపు జీఎం ధనంజయులు నేతృత్వంలో రైల్వే అధికారుల బృందం సహాయక చర్యలను చేపట్టారు. ప్రభావిత కోచ్‌లను తిరిగి రిలైలింగ్ చేసిన తరువాత పరీక్ష కోసం వెంటనే ఆ కోచ్‌లను క్లియర్ చేశారు. సాధారణ రైలు కదలికల కోసం ప్రభావితమైన ట్రాక్‌ను కూడా వెంటనే పునరుద్దరించారు. యాధావిధిగా చార్మినార్ ఎక్స్‌ప్రెస్ కూడా నిర్ణీత సమయానికి బయలుదేరిందని అధికారులు వెల్లడించారు.

# లోకో పైలట్ తప్పిదమే కారణమా?

### నాంపల్లి స్టేషన్‌లో డెడ్ ఎండ్‌వాల్ దాటి వస్తే ఎక్స్‌ప్రెస్ ప్రమాద తీవ్రత పెరిగేదంటున్న పోలీసులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** నగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్‌లో బుధవారం ఉదయం చైన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు స్టేషన్ లో ప్రమాదానికి లోనవడం రైల్వే శాఖతో పాటు పోలీసు విభాగంలోనూ కలకలం రేపింది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్ ఐదవ నంబర్ ప్లాట్ ఫాం డెడ్ ఎండ్‌ను ఢీకొని ఆగిపోగా ఈ క్రమంలో మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ దుర్ఘటనలో కొందరు ప్రయాణీకులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన జరిగినపుడు రైలు అతి తక్కువ వేగంతో వెళుతుండడం, మరికొద్ది క్షణాల్లో ఆగాల్సి వుండగా డెడ్ ఎండ్ వాల్‌ను ఢీకొంది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్ తప్పిదం వల్లే రైల్ ఇంజిన్ డెడ్ ఎండ్ వాల్‌ను ఢీ కొన్నట్లు రైల్వే శాఖతో పాటు రైల్వే పోలీసు విభాగం ప్రాథమిక పరిశీలనలో తేలింది. ఒకవేళ రైలు మరికాస్త వేగంగా వెళ్లి డెడ్ ఎండ్ వాల్‌ను ఢీకొని వుంటే ఇంజిన్ కచ్చితంగా రైల్వే ప్రహారిగోడను బద్దలు కొట్టుకుని బయట వున్న జంగం బస్తీ, ఏక్‌మినార్ మసీదు రోడ్డుపై దూసుకు వచ్చి వుండేదని రైల్వే పోలీసుల పరిశీలనలో తేలింది. మూడవ నంబర్ ప్లాట్ ఫాం నుంచి ఇతర ప్లాట్ ఫాంల డెడ్ ఎండ్ వాల్ వెనుక భాగంలో జంగం బస్తీ, ఏక్ మినార్ మసీదు రోడ్డు వుంది. ఈ మార్గంలో గూడ్స్ వాహనాలు పదుల సంఖ్యలో నిరంతరం నిలిచివుంటాయి. దీంతో పాటు పాదచారులు, ఇతర వాహనదారులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు ఇంజిన్ డెడ్ ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఎండ్ వాల్‌ను ఢీకొని పెద్ద శబ్దం చేస్తూ ఆగిపోయింది. ఈ శబ్దానికి ప్రహారి గోడ బయట వుండే జంగం బస్తీ వాసులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. రైల్వే స్టేషన్‌లో ఏదో ప్రమాదం జరిగి వుంటుందని వారంతా భావించి స్టేషన్ వైపు వచ్చారు. అయితే ప్రమాదం పెద్దది కాకపోవడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. సికింద్రాబాద్ నుంచి నాంపల్లి రైల్వే స్టేషన్‌కు రావడానికి ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ఎంఎంటిఎస్ రైళ్లు ఇప్పటికీ అపసోపాలు పడుతుండడం గమనార్హం. మొదట్లో ఈ మార్గంలో ఒకటే ట్రాక్ వుండగా ఆ తరువాత రెండవ ట్రాక్ నిర్మించారు. అయినప్పటికీ అనేక రైళ్లు నాంపల్లి రైల్వే స్టేషన్‌లోకి వచ్చేందుకు అనేకసార్లు స్టేషన్ బయట పావు గంట నుంచి అరగంటకు పైగా నిలిపి వుండాల్సి వస్తోంది. దీనికి అనేక కారణాలు వున్నా వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించిన ప్రయాణీకులు స్టేషన్‌కు సమీపంలో రైళ్లలో నిరీక్షించాల్సి వస్తోంది. ప్రయాణీకుల విషయం ఎలావున్నా రైళ్లను నడుపుతున్న లోకో పైలట్లపై మానసికంగా ఒత్తిడి పెరుగుతోందని విశ్రాంత రైల్వే అధికారులు అంటున్నారు. తగిన విశ్రాంతి లేక పోవడం, మానసిక ఒత్తిడి వల్ల లోకో పైలట్లు కొన్నిసార్లు చివరి నిమిషంలో తప్పిదాలకు పాల్పడు తున్నారని, ఈ కారణంగానే రైళ్ల ప్రమాదాలకు లోనవుతున్నారని వారంటున్నారు. మూడేళ్ల క్రితం కాచిగూడలో ఎదురుగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలును ఎంఎంటిఎస్ రైలు ఢీకొనగా ఈ ఘటనలో ఎంఎంటిఎస్ లోకో పైలట్ తీవ్రంగా గాయపడి వారం రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది మరణించగా, ఈ ఘటనలో అతడి తప్పు వుందని తేలింది. అంతకు ముందు లక్డికాపూల్ వద్ద ఎంఎంటిఎస్ రైలు పట్టాలు తప్పగా ఇందులో సాంకేతిక కారణాలు వెలుగు చూశాయి. సికింద్రాబాద్ స్టేషన్‌లో కూడా గతంలో పలుమార్లు రైళ్లు పట్టాలు తప్పాయి. అయితే ఈ తరహా ఘటనల్లో అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం కలగలేదు. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు దుర్ఘట నలోనూ సరిగ్గా ఇలాగే జరిగింది. దీనిపై రైల్వే పోలీసులతో పాటు రైల్వే శాఖ వేరు వేరుగా విచారించసాగాయి.

# గంజాయి చాక్లెట్లు పట్టివేత

### ప్రభుత్వ పాఠశాల పరిధిలో కలకలం..ముగ్గురి అరెస్ట్

### చార్మినాల్ గోల్డ్ మునక్కా పేరుతో విక్రయం



గంజాయి చాక్లెట్లతో ముగ్గురిని అరెస్టు చేసిన పోలీసులు

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయం కలకలం సృష్టిస్తోంది. కొత్తూర్ పురపాలిక కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ప్రవర్తనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగోర్ నాయక్ అనుమానాస్పద మార్పును గమనించి సమస్య తీవ్రత దృష్ట్యా జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సమస్యపై దృష్టి సారించి నిఘా పెట్టిన ఎస్‌వోటి పోలీసులు కొత్తూర్‌లోని కిరాణాషాపుల్లో, డబ్బాలలో చాక్లెట్లు విక్రయం జరుగుతుందన్న విశ్వసనీయమైన పూర్తి సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో చార్మినార్ గోల్డ్ పేరిట పసుపు, బంగారు వర్ణంలో గల సుమారు 8కేజీల గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి. చాక్లెట్లను విక్రయిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గంజాయితో తయారు చేసిన మత్తు చాక్లెట్లను విక్రయిస్తున్న ముఠాను కొత్తూర్ పోలీసులు రట్టు చేశారు. వారి నుంచి 8కేజీల గంజాయి చాక్లెట్లు, మూడు సెల్‌పోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని రిమాండ్‌కు తరలిచారు. కొత్తూర్ సీఐ నరసింహ్మారావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న సంతోష్ కిరాణా అండ్ జనరల్ స్టోర్‌లో విక్రయించడానికి సిద్దంగా ఉన్న 8కేజీల మత్తు చాక్లెట్లను మూడు సెల్ పోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే ఒడిశాకు చెందిన వీరేంద్ర బెహార, సోమనాథ్ బెహార, సురిజ్యామిని సాహూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారు ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆలోచనతో వారి సొంత రాష్ట్రంలోని జైపూర్ జిల్లా కొరియన్ తాసిల్‌లోని మంగళపూర్ గ్రామం నుంచి గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను రూ.9లకు తెచ్చి రూ.25కు కొత్తూర్‌లో విక్రయించాలని నిరణయించుకుని తమ కార్యచరణను అమల్లో పెట్టి మత్తుమందుల విక్రయాన్ని ప్రారంభించారు. కానీ కొత్తూర్ పాఠశాలలోని విద్యార్థుల అనుహా అనుచిత ప్రవర్తనను సకాలంలో గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమయస్ఫూర్తితో సకాలంలో పోలీసులను ఆశ్రయించడంతో వారిని పట్టుకోవడంతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తును పూర్తిగా పాడైపోకుండా సకాలంలో అడ్డుకోగలిగారు.

# టీఎస్ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు దిగడం సరికాదు

### ప్రజలకు ఎండి సజ్జన్నార్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తోన్న టీఎస్‌ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు దిగడం సరికాదని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. మహాలక్ష్మి పథకం అమలు తరువాత సిబ్బందిపై పని ఒత్తిడి బాగా పెరిగిందనీ, అయినప్పటికీ చాలా ఓపిక సహనంతో విధులు నిర్వర్తిస్తున్న వారిపై దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా అందోల్‌లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం అద్దె బస్సు డ్రైవర్‌పై కొందరు వ్యక్తులు దాడికి దిగిన ఘటనపై సజ్జన్నార్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ఈ ఘటనలో బైకర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమయ్యాడన్నారు. అయినా తన తప్పేమీ లేదన్నట్లు తిరిగి టీఎస్ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్‌పై దాడి చేసి, దుర్భాషలాడుతూ విచక్షణారహితంగా కొట్టారనీ ఇలాంటి దాడులను యాజమాన్యం సహించదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై అందోల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో, ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆవేశంలో ఆర్టీసీ సిబ్బందిపై దాడి చేసి అనవరసరంగా ఇబ్బందులకు గురి కావొద్దని ఈ సందర్భంగా సజ్జన్నార్ స్పష్టం చేశారు.



# ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌కు రండి సిఎం రేవంత్‌కు మంత్రి జూపల్లి ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్, స్వీట్స్ ఫెస్టివల్‌కు రావాలని సీఎం రేవంత్ రెడ్డిని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానించారు. ఈమేరకుబుధవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి జూపల్లి యువ జనసర్వీసులు, పర్యాటక సాంస్కృతికశాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యార్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణతో కలసి సీఎంను ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్‌కు ఆహ్వానించారు. ఈనెల13నుంచి15వరకు సికింద్రాబాద్‌పరేడ్‌గ్రౌండ్స్‌లో ఫెస్టివల్ జరుగనుంది.

# టీఎస్‌ఆర్టీసీలో కారుణ్య నియామకాలు

## 813 మందికి త్వరలో ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** పది సంవత్సరాలుగా కండక్టర్ కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కారుణ్య నియామకాల కింద 813 మందికి కండక్టర్లుగా తీసుకోవడానికి రంగం సిద్ధం చేసింది . ఈమేరకు టీఎస్ ఆర్టీసీలో పని చేస్తూ విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది వారసులకు కారుణ్య నియామకాల కింద కండక్టర్ పోస్టులను భర్తీ చేయాలని ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

బ్రెడ్ విన్నర్, మెడికల్ ఇన్‌వాలిడేషన్ స్కీం కింద ఉద్యోగుల జీవిత భాగస్వామి, పిల్లలకు ప్రత్యామ్నాయ ఉపాధిని అందించడానికి వారి విద్యార్హతల ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. సర్వీసులో ఉండగా మరణించిన సంస్థ సిబ్బంది కుటుంబాలకు ఇదొక ఊరటగా చెప్పుకోవచ్చు. హైదరాబాద్ 66, సికింద్రాబాద్ 126, రంగారెడ్డి 52, నల్గొండ 56, మహబూబ్‌నగర్ 83, మెదక్ 93, వరంగల్ 99, ఖమ్మం 53, ఆదిలాబాద్ 71, నిజామాబాద్ 69, కరీంనగర్ రీజియన్ల నుంచి మొత్తం 813 కండక్టర్ పోస్టులను సంస్థ భర్తీ చేయనుంది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 10 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టామన్నారు.

దానిలో భాగంగా 813 మంది కండక్టర్లను నియమించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. దీంతో చాలా ఏళ్లుగా కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న కుటుం బాలకు న్యాయం జరుగుతుందనీ, తమ ప్రభు త్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# అనుచిత వ్యాఖ్యల కేసులో మధురై కోర్టుకు హాజరైన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి

### ఎక్స్ వేదికగా మాణికం ఠాగూర్ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** గతంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీగా పని చేసిన మానిక్కం ఠాగూర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో మధురై కోర్టులో బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, కౌషిక్ రెడ్డిలు బుధవారం హాజరయ్యారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఎంపి మానిక్కంఠాగూర్ వెల్లడించారు. ఠాగూర్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా ఉన్నప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఠాగూర్‌పై అవినీతి ఆరోపణలు చేశారన్న విమర్శలున్నాయి. సుధీర్ రెడ్డి, కౌషిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై ఠాగూర్ మధురై హైకోర్టులో (మద్రాస్ హైకోర్టు బెంచ్ ) పరువునష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి కోర్టుకు వారు హాజరైనట్లు ఠాగూర్ తెలిపారు. పలు విచారణలకు ఇద్దరు కూడా హాజరు కాకపోవడంతో కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని ఠాగూర్ తెలిపారు. ఇదిలా ఉండగా, టిపిసిసి చీఫ్‌గా ఎ రేవంత్ రెడ్డిని నియమించిన సందర్భంగా ఠాగూర్ డబ్బులు తీసుకుని పోస్టు ఇప్పించారని ఎల్‌బి నగర్ ఎమ్మెల్యేసుధీర్ రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి ( అప్పుడుకాదు ) ఆరోపించారు.

వారి ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన ఠాగూర్ ఇద్దరికీ వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశారు. వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని క్షమాపణలు చెప్పాలని నోటీసు లో కోరారు. వారిద్దరు స్పందించక పోవడంతో కోర్టులో కేసు వేశారు.

# రూ.9 వేల కోట్ల అప్పునకు గ్రీన్ సిగ్నల్

**మరో రూ.4 వేలకు లభించని అనుమతి**

**ఈ క్వార్టర్‌లో రూ.13 వేల కోట్లకు ఇండెంట్**

**2023-24లో రూ.42,551 కోట్లకు చేరిన అప్పు**

**రుణ పరిమితి ముగిసిందన్న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం చివరి క్వార్టర్‌లో రూ.9 వేల కోట్ల రూపాయల మేర అప్పు తీసుకునేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో వచ్చే 16వ తేదీన రిజర్వ్ బ్యాంక్ వేసే బాండ్ల వేలంలో రూ.2 వేల కోట్లను తీసుకోనుంది. అయితే మరో రూ.4 వేల కోట్ల రూపాయల రుణానికి మాత్రం ఇంకా అనుమతి ఇవ్వలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగో క్వార్టర్‌కు సంబంధించి అప్పులు తీసుకునేందుకు కేంద్రం నుండి అనుమతి లభించిందని రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు.

అదనపు అప్పులపై సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని కోరిన మీదట ఇందుకు తాజాగా అనుమతి ఇచ్చింది. కాగా వివిధ రాష్ట్రాల నుండి అప్పుల కోసం రిజర్వ్ బ్యాంక్‌కు వచ్చిన ఇండెంట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఈ నెల 9వ తేదీన తొలి విడత బాండ్ల వేలంలో తెలంగాణ రాష్ట్రాని చోటు దక్కలేదు. అప్పుల కోసం తొలుత రిజర్వ్ బ్యాంక్‌కు తెలంగాణ పెట్టిన చివరి త్రైమాసికానికి సంబంధించిన రూ.13,000 కోట్ల ఇండెంట్‌లో ఈ నెల 9వ తేదీన రూ.1,000 కోట్లను తీసుకోవాల్సి ఉంది. అయితే అందులో లిస్ట్ కాకపోవడంతో అది తాత్కాలికంగా వాయిదా పడింది. దీంతో ఈ 2023-24 ఆర్థిక సంవత్సరంలోని చివరి త్రైమాసికం జనవరి నుండి మార్చి నెలాఖరు వరకూ బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా వనరులను సమీకరించే విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇరకాటంలో పడే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. ఇప్పటికే కేంద్రం నిర్దేశించిన రుణ పరిమితి ముగియడంతోనే మళ్లీ అప్పులు చేసేందుకు అనుమతి లభించ లేదని తెలుస్తోంది. రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించిన ఇండెంట్ ప్రకారం సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ప్రస్తుత త్రైమాసికంలో రూ.13 వేల కోట్లు చొప్పున రుణాలను సమీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 9వ తేదీన రూ.1,000 కోట్లు, 16వ తేదీన రూ.2,000 కోట్లు, 30న మరో రూ.1,000 కోట్లతో జనవరి నెలలో మొత్తం రూ.4 వేల కోట్లకు తెలంగాణ ప్రభుత్వం బిడ్ వేసింది. మళ్లీ ఫిబ్రవరిలో 13న రూ.1,000 కోట్లు, 20న రూ.1,000 కోట్లు, 27న మరో రూ.1,000 కోట్ల చొప్పున ఆ నెలలో రూ.3,000 కోట్లు, మార్చి 5న రూ.2,000 కోట్లు, 12న రూ.1,000 కోట్లు, 12న రూ.1,000 కోట్లు, 19న రూ.1,000 కోట్లు, 26న మరో రూ.1,000 కోట్లతో ఇదే నెలలో రూ.6,000 కోట్ల సేకరణకు బాండ్ల వేలానికి తెలంగాణ ప్రభుత్వం ఇండెంట్ ఇచ్చింది. దీని ప్రకారం మొదటి విడతగా ఈ నెల 9వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన వేలంలో రూ.1,000 కోట్లను సేకరించాల్సి ఉండగా, అనుమతి రాకపోవడంతో అది సాధ్యం కాలేదు. దీనిపై ఆర్థిక శాఖ అధికారులు స్పందిస్తూ కేంద్రం నుండి అనుమతి ఇంకా రాకపోవడం వల్లే జాబితాలో తెలంగాణ పేరులేకపోయిందన్నారు. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రుణాలు తీసుకునే పరిమితి రూ.57,813 కోట్లకు చేరినట్లున తెలుస్తోంది. గత ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి రూ.15,588 కోట్లు అధికంగా రుణం తీసుకోవడంతో దాన్ని సర్దుబాటు చేయగా, 42,225 కోట్ల రూపాయలకు తగ్గినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో డిసెంబరు చివరి నాటికి తెలంగాణ ఈ పరిమితిని అధికమించింది.

కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ డేటా ప్రకారం తెలంగాణ బడ్జెట్ అంచనాల్లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.38,234 కోట్ల రూపాయల రుణాలకు గాను అక్టోబరు చివరి వరకూ రూ.38,151 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇక నవంబరు, డిసెంబరులో తెలంగాణ మరో రూ.4,400 కోట్లను సెక్యూరిటీల వేలం ద్వారా సేకరించింది. ఈ విధంగా మొత్తం రుణాలు రూ.42,551 కోట్లకు చేరడంతో కేంద్రం నిర్దేశించిన పరిమితి కంటే రూ.300 కోట్లు ఎక్కువగా తేలినట్లు వెల్లడిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో చివరి క్వార్టర్‌లో ఇండెంట్ పెట్టిన రూ.13 వేల కోట్ల రుణం మంజూరు అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని రాష్ట్రానికి అదనపు రుణాలను మంజూరు చేసే అవకాశం కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా రూ.9 వేల కోట్ల మేర అప్పు తీసుకునేందుకు అనుమతినిచ్చింది.

# బిగ్ సిలో సంక్రాంతి వినూత్న ఆఫర్




**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** గత రెండు దశాబ్దాలుగా చరిత్ర సృష్టిస్తున్న బిగ్ సి రెండు తెలుగు రాష్ట్రాల్లో 250కు పైగా స్టోర్లతో మొబైల్ రిటైల్ విక్రయాల్లో దూసుకుపోతోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించినట్లు ఆ సంస్థ సిఎండి ఎం బాలుచౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ షోరూంలో మొబైల్స్ కొనుగోళ్లపై 3 వేల రూపాయల వకూ ఇన్‌స్టంట్ డిస్కౌంట్‌తోపాటు, 4,999 రూపాయల విలువైన స్మార్ట్ వాచ్ ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. దీంతోపాటు, స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 1.10 లక్ష రూపాయల విలువల గల హెల్త్ కేర్ ప్రయోజనాలు ఉచితమన్నారు. అలాగే 75 వేల విలువగల పేటీఎం బెనిఫిట్స్ మొబైల్స్ కొనగోలుపై ఉచితంగా లభిస్తాయని వివరించారు. కాగా ఎదురుచూస్తున్న వివో ఎక్స్100 సిరీస్ మొబైల్స్ మార్కెట్‌లోకి విడుదల చేశామని, వీటి కొనుగోలుపై 10 శాతం ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్‌తో పాటు, 10,999 రూపాయల విలువగల ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్, బడ్స్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. అలాగే రెడిమి నోట్ 13 సిరీస్ మొబైల్స్ కొనుగోలుపై 2 వేల వరకూ క్యాష్ బ్యాక్, 1,500 రూపాయల విలువైన డిన్నర్ సెట్ ఉచితమని చెప్పారు. వీటితో పాటు, ప్రతీ మొబైల్, స్మార్ట్ టివి, ల్యాప్‌టాప్ కొనుగోలుపై ఒక కచ్చితమైన బహుమతి, ఐఫోన్ కొనుగోలుపై 4 వేల వరకూ ఇన్‌స్టంట్ డిస్కౌంట్, వివో, ఒప్పో ఫోన్ల కొనుగోలుపై 10 శాతం వరకూ క్యాష్ బ్యాక్, వన్‌ప్లస్, రియల్‌మి మొబైల్స్ కొనుగోలుపై 3 వేల వరకూ ఇన్‌స్టంట్ డిస్కౌంట్, బ్రాండెడ్ యాసిలరీస్‌పై 51 శాతం వరకూ డిస్కౌంట్, 9,999 రూపాయల విలువ కలిగిన ఫైర్‌బోల్ట్ స్మార్ట్ వాచ్ జోడీ ఆఫర్, ఎటిఎం కార్డుపై వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌ట్యాప్‌లు కొనుగోలు చేసే సదుపాయాన్ని అందచేస్తున్నట్లు వెల్లడించారు.

# రుణ మాఫీకై ప్రత్యేక కార్పొరేషన్

**బ్యాంకుల్లో అప్పులకు సర్కార్ యత్నం**

**ఏక కాలంలో రూ.2 లక్షల వరకూ మాఫీ**

**పంట రుణాల మొత్తం రూ.38 వేల కోట్లు**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రైతుల పంట రుణాల మాఫీ దిశగా రేవంత్‌రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. త్వరలోనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ అమలుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ రైతు రుణ మాఫీ నిమిత్తం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ కార్పొరేషన్ ద్వారా రైతుల రుణాలను మాఫీ చేయనుంది. అంతేకాకుండా రుణ మాఫీ నిమిత్తం అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా బ్యాంకుల నుండి రుణంగా తీసుకోవాలని భావిస్తోంది. ఇందుకు గాను ఈ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ప్రణాళికను ఖరారు చేసే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది, ఈ ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల్లో రుణాలు తీసుకుని వాటితో వ్యవసాయ రుణాలను మాఫీ చేయనుంది. బ్యాంకుల్లో తీసుకొచ్చిన రుణాలను వాయిదాల పద్ధతిలో తిరిగి చెల్లించనుంది. మరోవైపుఏక కాలంలో రైతులకు ఉన్న అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేసేందుకు వ్యవసాయ ఆర్థిక శాఖల అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సుమారు 39 లక్షల మంది రైతులు వాణిజ్య, సహకార బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకున్నట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. ఈ వ్యవసాయ రుణ మాఫీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 25 వేల కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని అంచనా. రాష్ట్రం మొత్తం మీదవివిధ బ్యాంకుల్లోరైతులు తీసుకున్న పంట రుణాలు దాదాపు 35 వేల కోట్ల రూపాయల నుండి38 వేల కోట్ల రూపాయలుగా ఉంటుందని బ్యాంకర్లు నుండి వ్యవసాయ శాఖ అధికారులు సేకరించిన సమాచారం మేరకు తెలియవచ్చింది. ఈ మొత్తం అప్పుల్లో సుమారు 23 నుండి 25 వేల కోట్ల రూపాయల వరకూ పూర్తిగా రైతులకు రుణ మాఫీ చేయాల్సి వస్తుందని అధికారులు లెక్కలు కడుతున్నారు. ఈ మొత్తాన్ని ఏక కాలంలో మాఫీ చేయాలని నిర్ణయించింది. దీంతో అసలుతో పాటు, వడ్డీ కూడా కలిపి మొత్తంగా రెండు లక్షల రూపాయల వరకూ రైతులకు ఉన్న వ్యవసాయ రుణాల నుండిఒకే సారి విముక్తి కలుగనుంది. ఇందుకు గాను రైతుల రుణ మాఫీ మొత్తాన్నిప్రత్యేక కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల నుండి తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీగా ఉండనుంది. ఈ మొత్తం భారాన్నిఒకే సారి కాకుండా దఫదఫాలుగా బ్యాంకులకు ప్రత్యేక కార్పొరేషన్‌తిరిగి తెల్లించనుంది. ఇందులో భాగంగా రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితేఈ మొత్తాన్ని50నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ బ్యాంకులకు కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వంచెల్లించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి.



# ఎగ్జిబిషన్‌లో ఎల్ఐసీ స్టాల్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** హైదరాబాద్ నాంపల్లిలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో ఎల్ఐసీ సంస్థ స్టాల్‌ను ఏర్పాటు చేసింది. దీన్ని బుధవారం జోనల్ మేనేజర్ ఎల్‌కె శాంసుందర్ ప్రారంభించారు. ఈ స్టాల్‌లో ఎల్ఐసీ అన్ని రకాలకు సంబంధించిన సేవలను అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. జీవిత బీమా సంస్థకు చెందిన కొత్త పాలసీలతో పాటు, పాలసీదారులకు ఇత్తర సేవలను సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీకి చెందిన థామస్, జిబికె రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఇండియన్ నేవీ ప్రాజెక్టు పనులు ఫిబ్రవరిలో ప్రారంభం

**సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, నేవీ కమాండర్ కార్తిక్ శంకర్ బృందం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** పరిగి నియోజకవర్గంలో నేవీ ప్రాజెక్టు పనులు ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయి. పరిగి నియోజకవర్గం దామగుండం దేవాలయం ప్రాంతంలో దేవాలయానికి, పర్యావరణానికి ఎలాంటి హానీ, ఇబ్బంది కలుగకుండా అదే స్థలంలో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తూ, అటవీ ప్రాంతంలో ఇండియన్ నేవీ ప్రాజెక్టులో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేవి కమాండర్ కార్తిక్ శంకర్ బృందం, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, బుధవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. నేవి కమాండర్ కార్తిక్ శంకర్‌లో-ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ గురించి ముఖ్యమంత్రికి వివరించారు. నావికాదళంకు చెందిన భారీ పరికరాలను ఇక్కడ నిర్మిస్తారని, దీని ఏర్పాటు వల్ల పరిగి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నేవి కమాండర్ ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిని నేవి అధికారులతో సమన్వయం చేసుకొని పనులు త్వరలో ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్నల్ హిమవంత్‌రెడ్డి, నేవీ సిబ్బంది సందీప్ దాస్, రాజ్‌బీర్ సింగ్, మణిశర్మ, మనోజ్ శర్మ పాల్గొన్నారు.



## రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర స్టికర్ కారుకు స్వయంగా అతికించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి తన సొంత వాహనపై యాత్ర స్టిక్కర్ అతికించి మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా రేవంత్ ట్విట్ చేస్తూ ఈనెల 14న భారతదేశంలో మరో మహాయాత్రకు రాహుల్‌గాంధీ శ్రీకారం చుడుతున్నారు. గాయపడ్డ మణిపూర్ నుంచి ముంబై వరకు భారత్ జోడో న్యాయ్ యాత్రకు సిద్దమవుతున్నారు. నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా నాయకుడి యాత్రకు నా సంఘీభావాన్ని సింబాలిక్‌గా తెలిపేందుకు యాత్ర పోస్టర్‌ను నేనే స్వయంగా నా వాహనానికి అతికించి ప్రతి కార్యకర్తకు కర్తవ్య బోధ చేస్తున్నాను' అని పేర్కొన్నారు.

## ఎయిర్‌స్పేస్ రంగానికి తెలంగాణ స్వర్గధామం

**ద్రిష్టి 10 స్టార్‌లైనర్ యూఏవిని ఆవిష్కరించినబి మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** ఎయిరోస్పేస్ రంగానికి తెలంగాణ స్వర్గదామమని, దేశంలో ఇక్కడ శక్తివంతమైన ఎయిరో స్పేస్ ఎకోసిస్టం ఉందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఎయిరో స్పేస్ ఉత్పత్తుల తయారీకి హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. బుధవారం శంషాబాద్‌లోని ఆదానీ డిఫెన్స్, ఎయిరోస్పేస్ సెంటర్‌లో భారతీయ నేవీ కోసం ఆదానీ సంస్థ దేశీయంగా తయారు చేసిన ద్రిష్టి 10 స్టార్ లైనర్ అనే మానవరహిత ఏరియల్ వాహనం(యూఏవి) ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఎయిరో స్పేస్, విమానయాన, అంతరిక్ష పరిశ్రమలరంగానికి తెలంగాణ ముఖ్యమైనదని మంత్రి తెలిపారు.

## దేశ వ్యాప్తంగా 10 లక్షల టన్నుల కందుల సేకరణ

**తెలంగాణలో 50 వేల టన్నులకు కేంద్రం నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజనులో 10 లక్షల టన్నుల కందులను సేకరించాలని సేకరించాలని కేంద్రం నిర్ణయించింది. జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (నాఫెడ్) ద్వారా ఈ కందులను సేకరించనుంది. ఇందులో తెలంగాణ నుండి 50 వేల టన్నుల కొనుగోలుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర మద్దతు ధరలకు అనుగుణంగా రాష్ట్రంలో కందులను కొనుగోలు చేసే బాధ్యతను తెలంగాణ వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్)ను నోడల్ ఏజెన్సీగా నియమించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 11వ తేదీనుండి రాష్ట్రంలో కందులను కొనుగోలు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మార్క్‌ఫెడ్ అధికారులను ఆదేశించి ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసినట్లు తెలిపారు.

## అభయహస్తం కింద అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం

**కుతుబ్ షాహీ టూంబ్‌లో 13 దేశాల ప్రతినిధులకు సిఎం రేవంత్ అతిథ్యం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** అభయహస్తం కింద అన్ని వర్గాల అభ్యున్నతికి నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆరు హామీలతో సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని తెలిపారు. బుధవారం రాత్రి కుతుబ్ షాహీ టూంబ్‌ల వద్ద 13 దేశాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అతిథ్యం ఇచ్చారు. అమెరికా, ఇరాన్, తుర్కియే, యుఏఈ, యుకె, జపాన్, థాయిలాండ్, జర్మనీ, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, పిన్లాండ్ దేశాల ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారికి సిఎం రేవంత్‌రెడ్డి స్వాగతం పలుకుతూ తమ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యతలను వివరించారు. స్వాతంత్ర సమరయోధులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ తదితర నేతల ఆశయాలను, మాజీ ప్రధాని ఇందిరాగాంధీని స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, పారదర్శకత్వంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. యువత భవిష్యత్తుకు పారిశ్రామిక అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయా దేశాలకు విజ్ఞప్తి చేశారు. అన్ని దేశాలలో సత్సంబంధాలు కొనసాగించటానికి తమ ప్రభుత్వం చిత్తశుద్దితో ప్రయత్నిస్తుందని తెలిపారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృది చేయుటకు ముందుకు రావాలని కోరారు. అందుకు తగిన సూచనలు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎంభట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జయేష్ రంజన్, హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ స్నేహజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీ మరింత బలోపేతం కావాలి

**కాంగ్రెస్ పార్టీకి సినిమా ఇంకా మొదలు కాలేదు: కెటిఆర్ వ్యాఖ్య**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** ప్రజలను వంచించాలని చూస్తోన్న కాంగ్రెస్ పార్టీకి సినిమా ఇంకా మొదలు కాలేదని... అసలు సినిమా ముందుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు వ్యాఖ్యానించారు. విధ్వంసమైన తెలంగాణను పదేళ్లలో కెసిఆర్ వికాసం వైపు నడిపించారని పేర్కొన్నారు. తెలంగాణను వేగంగా అభివృద్ధి చేయాలనే తపనతో ఎక్కువ సమయాన్ని పాలనకే కేటాయించారని పేర్కొన్నారు. పరిపాలనపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించిన ఆయన.. పార్టీకి ఎక్కువ సమయం కేటాయించలేదన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన వరంగల్ లోక్‌సభ సన్నాహక సమావేశంలో నేతలను ఉద్దేశించి కెటిఆర్ ప్రసంగించారు. ఎప్పటికప్పుడు సమావేశమై పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుదామన్నారు. 2014, 2019లో వరంగల్ ఎంపీ సీటు బిఆర్ఎస్ గెలిచిందని, ఈసారి కూడా గులాబీ జెండ ఎగరవేయాలన్నారు. సన్నాహక సమావేశాల్లో పార్టీ బలోపేతానికి ఎన్నో సూచనలు వస్తున్నాయన్నారు. పార్టీ పరంగా లోపాలు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేసుకుందామని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పక్కన బెట్టి విజయం దిశగా పనిచేద్దామన్నారు. ప్రజలు పూర్తిగా తిరస్కరించలేదనే విషయాన్ని మనం గుర్తించుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇద్దామనుకున్నామని, కానీ, గవర్నర్ ప్రసంగం, శ్వేత పత్రాలతో బిఆర్ఎస్, కెసిఆర్ ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం మొదలు పెట్టారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల నుంచి తప్పించుకునేందుకు మన మీద నిందలు వస్తే ఊరుకునేది లేదని, కాంగ్రెస్ నిజ స్వరూపాన్ని వాళ్ల 420 హామీలపై ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. నెలరోజుల్లోనే కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు పేద ప్రజలకు నష్టం కలిగించాయని, ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## పచ్చదనం నిరంతరాయంగా కొనసాగాలి: మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంచే కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు. హరితహారంపై ఇప్పటి వరకు జరిగిన పురోగతి, రానున్న సీజన్ కోసం తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయంలో మంత్రి సమీక్షించారు. అటవీరక్షణ, పచ్చదనం పెంపు నిరంతరాయ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. 33శాతం పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ సమావేశంలో అటవీముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పిసిసిఎఫ్ డోబ్రియాల్, సుభద్ర, కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు దుర్మరణం

**ప్రభాతవార్త ప్రతినిధి సిద్దిపేట:** రోడ్డుప్రమాదంలో ఇరువురు యువకులు దుర్మరణం పాలైన దుర్ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామ శివారులో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కోదండరావుపల్లి గ్రామానికి చెందిన సళ్ళ లకేష్, పిండం వంశీలు మరోబైకఫపై వెళుతుండగా దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో మరో వ్యక్తి తీవ్రగాయాల పాలు కాగా సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు, ఇదే ఘనటలో ఈ ఇరువురు యువకులు అక్కడిక్కడే మృతి చెందారు. ప్రమాదానికి గల కారణాలు తెలియారాలేదు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాపునత చేసి కేసు నమోదు చేసుకున్నారు.

# ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీ తీసుకొస్తాం

**పారిశ్రామిక వేత్తలతో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, ఆ మేరకు మార్పు తీసుకొచ్చి చూపిస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. త్వరలోనే కొత్త పారిశ్రామిక పాలసీని తీసుకొస్తామని వెల్లడించారు. అందరి సలహాలు సూచనలు స్వీకరించనున్నట్లు ప్రకటించారు. బుధవారం ఫ్యాప్సీలో కెఎల్ఎన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎఫ్‌సిసిఐ, ఫిక్కి, సిఏఏ, డిక్కి సంస్థల ప్రతినిధులు ఇతర ప్రముఖ వ్యకులతో ముఖాముఖీ మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రజలు మార్పుకోరుకుంటున్నారని, మార్పు తీసుకొచ్చి చూపిస్తామని, పరిశ్రమ రంగంలోనూ మార్పు వస్తుందని తెలిపారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక విధానపరమైన మార్పులు తీసుకొచ్చాయని, కాంగ్రెస్ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పడటమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచిందని వివరించారు. బిహెచ్ఈఎల్, డిఆర్‌డిఎల్, డిఎల్‌ఆర్ఐన మిథాని వంటి సంస్థలను స్థాపించి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిందన్నారు. తాము రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్నామని, ఆ మేరకు హామిని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అయినప్పటికీ పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తూ మరిన్ని లక్షల మందికి ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తామని, అందుకు పారిశ్రామిక వర్గాలు చొరవ చూపాలన్నారు. యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేసే దిశగా ముందుకెళ్తామని ఫ్లాన్ 2050 గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. రాష్ట్రానికి, యువతకు మేలు చేయబోయే ప్రయత్నాలు అన్ని చేస్తామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలా చేసిందని విమర్శించారు. తమకు రాజకీయ చేయడం అలవాటు లేదని, రాష్ట్రాన్ని ఎలా బాగుచేయాలన్న ఆలోచన, తపనతో ప్రతి క్షణం పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. 1991లో ఈ దేశం అప్పటి పివి నర్సింహారావు నేతృత్వంలో కీలక మలుపు తిరిగిందని, పివి ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రిగా విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా వాళ్లు దేశాన్ని ముందుకు తీసుకుని వచ్చారని కొనియాడారు. ఆదాని కంపెనీ వ్యవహారంలో కొంత మంది కావాలని కాంగ్రెస్‌ని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని వర్గాల పారిశ్రామిక వేత్తలకు అవవకాశం రావలన్నది కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యం అన్నారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఆదానినీ వ్యతిరేకించారు కానీ అభివృద్ధి కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆదానీ పెట్టుబడులు ఉన్నాయని, వాళ్లతో పాటు అనేక కంపెనీలు ఉన్నాయని, రాష్ట్ర అభివృద్ధిపైనే తమ ఆలోచన ఉంటుందని కానీ వేరే కాదన్నారు. కరోనా కారణంగా ఎంఎస్ఈఎస్ పరిశ్రమలు చాలా ఇబ్బందిపడ్డాయని, కానీ అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందించలేకపోయాయని విమర్శించారు.

## హైదరాబాద్‌లో 18 నుండి వింగ్స్ ఇండియా : కొత్త తరం విమానాల ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా-2024 పేరిట విమానాల ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శన ఈ నెల 18 నుండి 21 తేదీ వరకూ బేగంపేట్ విమానాశ్రయంలో నిర్వహించబడుతుందని భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వింగ్స్ ఇండియా ఈ వెంటన్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపింది. వివిధ తయారీదారులు, అనుబంధ విమానయాన సేవలు, అనుబంధ విభాగాలు, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు చెందిన కొన్ని కొత్త తరం విమానాల ప్రదర్శనతో పాటు, వివిధ దేశాలు, ఇతర ఉన్న స్థాయి కంపెనీలతో ఈ ఏడాది ఈ ఈవెంటన్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తుట్నల్లు వెల్లడించింది. ఈ విమానాల ప్రదర్శన కార్యక్రమానికి చివరి రెండు రోజుల్లో దాదాపు లక్ష మందికి పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు, పార్కింగ్ తదితర సదుపాయాలను కల్పించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చామని తెలిపింది.

## తెలంగాణలో అమెజాన్ పెట్టుబడులు

**సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టితో ప్రతినిధుల భేటీ**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి10:** తెలంగాణలో అమెజాన్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు అమెజాన్ ప్రతినిధులు బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, అధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో అమెజాన్ పెట్టుబడుల గురించి అమెజాన్ ప్రతినిధులు సిఎం రేవంత్‌కు వివరించారు.

## సంఘటిత, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు పెంచండి

**సిఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజాస్వామిక వేదిక వినతి**

**హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న కోటి 20 లక్షల మంది సంఘటిత, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజాస్వామిక వేదిక విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వేదిక కన్వీనర్, హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్, కాంగ్రెస్ నేత రాములు నాయక్‌తో కలిసి బుధవారం డాక్టర్ అంబేడ్కర్ సచివాయంలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

# మురారి..లాంటి అద్భుత చిత్రమవుతుంది:

తన తొలి చిత్రం హీరోతో ఆకట్టుకున్న సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు, సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా, తన రెండో సినిమా అశోక్‌గల్లా2.. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో చేస్తున్నారు.. క్రియేటివ్ డైరెక్టర్ హనుమాన్ ఫేం ప్రశాంత్ వర్మ ఈచిత్రానికి కథ అందించారు.. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో

## 'దేవకీ నందన వాసుదేవ' టైటిల్, టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అశోక్ గల్లా



ప్రొడక్షన్ నెంబర్1గా ఎన్నారై (ఫిల్మ్‌డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు.. మేకర్స్ తాజాగా బుధవారం టైటిల్‌ను అనౌన్స్‌చేసి, టీజర్‌ను విడుదల చేశారు. దేవకీ నందన వాసుదవే అనే ఆకట్టుకునే టైటిల్ పెట్టారు. హీరో పాత్రతోపాటు సినిమా ప్రిమైజ్ కూడ పరిచయం చేసేలా ఉంది.. నీ బిడ్డకి మరణ గండం,, లేదా అతని చేతిలో మరోకటి మరణం..అనే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమవుతుంది..బురదలో రౌడీలతో జరిగే ఫైట్ సీక్వెన్స్‌లో హీరో యాక్షన్ ప్యాక్డ్ ఎంట్రీ కట్టిపడేసింది.. హీరో ప్రేమికురాలిగా వారణాసి మానస ఎంట్రీ ప్లజెంట్‌గా ఉంది.. అశోక్‌గల్లాకి ఇది కంప్లీట్ మేకోవర్.. తన తొలి చిత్రంలో స్టైలిష్, క్లాస్‌లుక్‌లో కన్పించిన ఈ యంగ్‌స్టర్ ఇందులో మీసాలు, గడ్డంతో మాస్ అవతార్‌లో కన్పించారు.. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో అశోక్ గల్లా మాట్లాడారు.. టీజర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎన్నో పెద్ద సినిమాలకు మాటలు రాసిన సాయిమాధవ్‌గారు మా సినిమాకు పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు, నాలుగు సినిమాల తర్వాత మాస్ సినిమా చేయాలని అనుకున్నానని, కానీ బాలగారు నన్ను ఇలా ప్రజెంట్ చేసే అవకాశం ఇచ్చారన్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భావిస్తున్నానని అన్నారు. ప్రశాంత్‌వర్మగారు అద్భుతమైన కథ ఇచ్చారన్నారు.. మానస అద్భుతంగా నటించిందన్నారు. కార్యక్రమంలో మానస వారణాసి, దర్శకుడు అర్జున్ జంధ్యాల, దర్శకుడు ప్రశాంత్ వర్మ, సాయిమాధవ్ బుర్రా, నిర్మాత సోమినేని బాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

# రామ్‌చరణ్‌కు 'నేను' పుస్తకం అందజేత

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌ను పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం మర్యాదపూర్వకంగా కలిశారు.. బ్రహ్మానందం జీవితంలోని అత్యంత ఆసక్తికరమైన అంశాలతో, అనుభవాలతో ప్రచురితమైన 'నేను' బ్రహ్మాందం ఆటోబయోగ్రఫీగా విడుదలైన 'నేను' పుస్తకానికి బ్రహ్మానందం అభిమానుల్లోనూ, సినిమా ఇండస్ట్రీలోనూకాకుండా పుస్తక ప్రియుల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది..నేను ఆటోబయోగ్రఫీ గురించి ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కూడ మనసారా అభినందించారు. బ్రహ్మానందం కృషిని ప్రశంసించారు. తాజాగా రామ్‌చరణ్‌కు తన ఆటోబయోగ్రఫీని బహూకరించారాయన.. నేను పుస్తకాన్ని అందుకున్న రామ్‌చరణ్ ఆనందం వ్యక్తం చేశారు. బ్రహ్మానందంగారు తమ జీవితంలోని అనుభవాలను నేనులో రాశారని అనానరు. అత్యద్భుతమైన ఆయన జీవిత ప్రయాణాన్ని ఇందులో సంక్షిప్తంచేశారన్నారు. అక్కడక్కడా చమత్కారంతో, మనసులోని ఎన్నెన్నో విషయాలను ఇందులో రాసుకున్నారని, ఓవైపు జీవిత పాఠాలను నేర్పుతూ, అనుభవాలను పంచుకుంటూ





న్యూ ఫోటో షూట్ మన్నా చౌదరి

**క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ హను-మాన్.. తేజ సజ్జ హీరోగా నటించిన ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈ నేపథ్యంలో హను-మాన్‌లో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటి వరలక్ష్మీశరత్‌కుమార్‌తో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...**

## నా కెరీర్‌లో డిఫరెంట్ రోల్..



**దర్శకుడు ప్రశాంత్ వర్మ కథ , మీ పాత్ర గురించి చెప్పినపుడు ఎలా అన్పించింది?**

ప్రశాంత్‌వర్మగారు ఈ కథ చెప్పినపుడు చాలా నచ్చింది... తప్పకుండా చేయాలనే ఫీలింగ్ కలిగింది.. ఇందులో తేజకి అక్క పాత్రలో నటించాను.. బ్రదర్,సిస్టర్ మధ్య ఉండే సరదా సన్నివేశాలుమంచి వినోదాన్ని పంచుతాయి... చాలా క్యూట్‌గా ఉంటాయి. ప్రేక్షకులుబాగా కనెక్ట్ అవుతారు.. ఇది సూపర్‌హీరో ఫిల్మ్.. ఇందులో తేజ సూపర్‌హీరో నేను కూడ ఒక యాక్షన్ సీక్వెన్స్ చేశాను. అది ట్రైలర్‌లో చూసిఉంటారు.. ఒక మాస్ హీరోకి ఉన్నంత ఎలివేషన్ ఉండే యాక్షన్ సీక్వెన్స్ అది. సినిమా అద్భుతంగా వచ్చింది.. దర్శకుడు ఎంత అద్భుతంగా కథ చెప్పారో అంత అద్భుతంగా సినిమా తీశారు.. ఇంతింతై వటుడింతే.. అన్నట్టుగా ఈచిత్రం ఇంత పెద్ద స్కేల్‌లో గ్రాండ్‌గా రావటం చాలా ఆనందంగా ఉంది... ఆడియన్స్ నుంచి పాజిటివ్ ఎనర్జీ వస్తుంది... తేజ, ప్రశాంత్, నిర్మాత ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా అద్భుతంగా అలరిస్తుందని ఆశిస్తున్నాను.

**షూటింగ్ సమయంలో తేజ, దర్శకుడు ప్రశాంత్‌కు మీరేమైనా ఇన్‌పుట్స్ ఇచ్చారా?**

ప్రశాంత్ చాలా ఫోకస్‌గా ఉంటారు. తనకేం కావాలో పూర్తి క్లారిటీ తనలో ఉంటుంది. తేజ, ప్రశాంత్ మధ్య మంచి సింక్ ఉంది... పైగా ప్రశాంత్ ఒక్కటేక్‌లో ఓకే చెప్పే డైరెక్టర్ కాదు (నవ్వుతూ).. తను అనుకున్నది వచ్చేదాకా రాజీపడడు.. అయితే ఏదైనా బెటర్‌మెంట్‌కి ఉపయోపగడుతుందంటే ఇన్‌పుట్ తీసుకుంటారు.

**మీరు పెద్దస్టార్స్ పెద్ద బడ్జెట్‌లు సినిమాలు చేశారు. హనుమాన్ చేసినపుడు ఎలా అన్పించింది?**

నిజానికి నాకు ఎలాంటి తేడా కన్పించలేదు.. తొలిరోజు సెట్‌లో అడుగుపెట్టినపుడు, ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్స్ ఉన్నాయి. అపుడే సినిమా క్వాలిటీ అర్థమైంది.. ఇది పెద్ద బడ్జెట్ సినిమాలానే తీస్తున్నారని అన్పించింది.

**ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌లో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**

నిర్మాత నిరంజన్‌రెడ్డిగారికి హ్యాట్సాఫ్ చెప్పాలి... హనుమాన్‌ను చాలా అద్భుతంగా నిర్మించారు. .దర్శకుడు విజన్‌ను అర్థంచేసుకునే నిర్మాత ఆయన.

**హీరోయిన్ పాత్రలపై దృష్టిపెట్టకపోవటానికి కారణం?**

నటనలో ఎపుడూ హీరోయిన్, సైడ్ క్యారెక్టర్ అని చూడను.. మొదటి నుంచి ఈ అలవాటు లేదు. వీరసింహారెడ్డి గురించి మాట్లాడినపుడు ప్రేక్షకులకు నా పాత్ర గుర్తుకు వస్తుంది... అది నాకు ముఖ్యం కథలో నా పాత్రకు ప్రాధాన్యత ఉందా లేదా? అనేదే చూసుకుంటాను. కొంతమందికి నా పేరు తెలీదు.. వాళ్లు నన్ను జయమ్మ , భానుమతి అని పిలుస్తారు. ఇదే నాకు అసలైన అవార్డు.

**ప్రీరిలీజ్ ఈవెంట్‌లో చిరంజీవిగారు మీ వర్క్‌ని అభినందించటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారు నన్ను అభినందించటం చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.. ఇన్నాళ్లు పడిన కష్టానికి అవార్డులా అన్పించింది.. ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ మెసేజ్ చేశాను.

**డ్రీమ్‌రోల్స్ చేయాలనే ప్లాన్ ఏమైనా ఉందా?**

నేను ప్లాన్ చేయటం అపేశాను. నేను ప్లాన్ చేసినట్టుగా ఏదీ జరగలేదు (నవ్వుతూ), జీవితంలో జరగాల్సింది జరిగిపోయింది.

**బాలీవుడ్‌కు వెళ్లే ఆలోచనలు ఉన్నాయా?**

నేను ఎపుడూ భాషగురించి ఆలోచించలేదు.. ఎక్కడ మంచి రోల్ దొరికితే అది చేస్తాను. హిందీలో కొన్ని అవకాశాలు వచ్చాయి. కానీ పాత్రలు అంత ఆసక్తికరంగా అన్పించలేదు.

**నాన్నగారు మీ చిత్రాలు చూస్తారా?**

నా ప్రతిసినిమా చేస్తారు.. కోటబొమ్మాళిలో నా పాత్ర ఆయనకు బాగా నచ్చింది

**కొత్త ప్రాజెక్టులు?**

సురేష్‌గారి మ్యాక్స్ సినిమా చేస్తున్నాను.. ధనుష్ డి-50లో చేస్తున్నాను.. ఇంకొన్నిప్రాజెక్టులు జరుగుతున్నాయి.

# 'మెకానిక్' ఆడియో సక్సెస్‌మీట్

టీనాశ్రీ క్రియేషన్స్ బ్యానర్‌పై మణిసాయితేజ, రేఖ నిరోషా జంటగా నటించిన చిత్రం మెకానిక్... ముని సహేకర దర్శకత్వం వహిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, పాటలు కూడ రాశారు.. ఎం.ఆగ మునెయ్య (మునాన) నిర్మాత. నందిపాటి శ్రీధర్‌రెడ్డి, కొండ్రాసి ఉపేందర్ సహ నిర్మాతలు..ఈనెల 26న విడుదల కానుంది.. ఈచిత్రం ఆడియో హిట్ అయ్యింది. ఈసందర్భం గా యూనిట్ ఆడియో సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది... ప్రముఖ రచయిత లక్ష్మీభూపాల, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. లక్ష్మీభూపాల మాట్లాడుతూ, విడుదలకు ముందే ఒక చిన్న సినిమా ఆడియో 10లక్షల వ్యూస్‌కు చేరువలో ఉందంటే మాటలు కాదన్నారు.. కచ్చితంగా ఇది వందకు వందశాతం జన్యూన్ ఆడియో సక్సెస్‌మీట్ అని అన్నారు.. కలలు కనటమే కాదు. వాటిని నిజం చేసుకోవటానికి శ్రమకూడ అవసరం అన్నారు. ఈసినిమా యూనిట్ కూడ తాము కన్న కలను నిజం చేసుకుందని ఈ సక్సెస్‌మీట్ చెబుతోందన్నారు. యూనిట్ అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, కొన్ని సినిమాల సక్సెస్ అని విడుదలైన తర్వాతే తెలుస్తుందన్నారు.. మరికొనిన సినిమాల సక్సెస్ విడుదలకు ముందే కన్ఫర్మ్ అవుతాయన్నారు.. అలాంటి సక్సెస్ సాధించబోతున్న సినిమా మెకానిక్ అని అన్నారు. కార్యక్రమం లో నిర్మాత మున్నా, దర్శకుడు ముని సహేకర, కోప్రొడ్యూసర్స్‌లో ఒకరైన కొండ్రాసి ఉపేందర్, హీరో మణిసాయితేజ, హీరోయిన్ రేఖ నిరోషా తదితరులు మాట్లాడారు.



# ఫిబ్రవరి 9న 'లాల్ సలామ్'

సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం లాల్ సలామ్.. భారీ చిత్రాలతో పాటు డిఫరెంట్ చిత్రాలను రూపొందిస్తునన ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ ఈచిత్రాన్మి నిర్మిస్తోంది.. ప్రపంచ వ్యాప్తంగా ఈసినిమాను ఫిబ్రవరి 9న విడుదల చేస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ప్రేక్షకులముందుకు రానుంది... విడుదల తేదీని ప్రకటిస్తూ మేకర్స్ పోస్టర్‌ను విడుదల చేశారు.. జైలర్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత రజనీకాంత్ నటిస్తున్న సినిమా కావటంతో ఈచిత్రంపై మంచి బజ్ ఏర్పడింది.. అంతేకాకుండా ఆయన భాషా చిత్రం తర్వాత ముంబై బ్యాక్‌డ్రాప్‌లో చేసిన సినిమా ఇది.. ఈచిత్రంలో మెయినుద్దీన్ అనే పవర్‌ఫుల్ పాత్రలో కన్పించబోతున్నారు. మంచి క్రికెటర్స్, ఫ్రెండ్స్ అయిన హిందూ, ముస్లిం యువకులు, వారెంతగానో ప్రేమించే క్రికెట్ ఆటను మతం పేరుతో గొడవలు పడుతూ ఉంటే ఆ గొడవలను మెయినుద్దీయన్ బాయ్ ఎలా సర్దుఆటు చేశారు.. ప్రజల మధ్య ఎలాంటి సఖ్యత కుదిర్చారనేది లాల్ సలామ్ సినిమా ప్రధాన కథాంశంగా రూపొందింది.. ఈచిత్రంలో విష్ణు విశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటించారు..



# 'ఊరు పేరు భైరవకోన' రిలీజ్ డేట్

హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్‌ల ఫాంటసీ అడ్వంచర్ ఊరు పేరు భైరవ కోన, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తునానరు.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్‌స బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుత్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం రిలీజ్ డేట్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల



చేస్తున్నట్టు తెలిపారు. సందీప్ కిషన్ మంత్రదండం పట్టుకుని కన్పించిన రిలీజ్ డేట్ పోస్టర్ చాలా క్యూరియాసిటీని పెంచింది.. ఊరు పేరు భైరవకోన సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ ఉండబోతోందని తెలుస్తోంది.. టీజర్ సినిమా ప్రిమైజ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. ఈచిత్రానికి శేఖర్‌చంద్ర సంగీతం అందించారు.. వర్ష బొల్లమ్మ, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతిష్ఠాత్మక చిత్రం ' ది గోట్ లైఫ్'

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త చిత్రం గోట్ లైఫ్ (ఆడు జీవితం).. హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, ఆరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ ల్ బలూసి, రిక్ అదే ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈసినిమాను అవార్డు విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించారు.. విజువల్ రొమాన్స్ బ్యానర్ ది గోట్ లైఫ్ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా భారీ బడ్జెట్‌తో నిర్మించింది.. ఏప్రిల్ 10న ది గోట్ లైఫ్ సినిమా పాన్‌ఇండియా స్థాయిలో మలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.. ఇవాళ ఈసినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు.. తన స్నేహితులు పృథ్వీరాజ్ సుకుమారన్‌కు, ది గోట్ లైఫ్ మూవీ టీంకు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ, నా ఫ్రెండ్ ప్రభాస్ చేతులమీదుగా ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవటం హ్యాపీగా ఉంది.. ఈ ప్రాజెక్టు ఒప్పుకున్నపుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు అన్నారు. ఐదేళ్లు ది గోట్ లైఫ్ సినిమా కోసం కేటాయించానని అన్నారు. మానసికంగా, శారీరకంగా నజీబ్ క్యారెక్టర్‌లా మారిపోయానని అన్నారు..ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీలేకుండా కష్టపడ్డానని అన్నారు.. ఈసినిమాకు పనిచేస్తున్న పుడు మేం ఎంతగా ఎంజాయ్ చేశామో, రేపు థియేటర్లలోనూ ప్రేక్షకులు కూడా అంతే హ్యాపీగా ఫీలవుతారని అన్నారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవి కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఈచిత్రంలో చూపించబో తున్నారని అన్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావటం విశేషం.



# 'షార్ట్‌కట్' షో రీల్, పోస్టర్ రిలీజ్

ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆట సందీప్ హీరోగా షర్మిళ కంచి సమర్పణలో డివల్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆర్‌కె క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై రామకృష్ణ కంచి రచన దర్శకత్వంలో తోట రంగారావు, పున్నపు రజనీకాంత్ నిర్మించి డార్క్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'షార్ట్‌కట్'... (విజయానికి హద్దుల్లేవు..అనేది ట్యాగ్ లైన్).. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈచిత్రం షో రీల్, పోస్టర్ విడుదల వేడుక ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హీరో శివాజీ హాజరయ్యారు... బిగ్‌బాస్ సీజన్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ తో పాటు కంటెస్టెంట్స్, మల్కాజీగారి ఎసిపి తదితరులు పాల్గొన్నారు.. హీరో శివాజీ మాట్లాడుతూ, సందీప్ మంచి ఆటగాడు అని అన్నారు. బయట డాన్స్‌మాస్టర్‌గానే కాదు, బిగ్‌బాస్‌లో కూడ బాగా ఆడాడు అని అన్నారు. మంచి వ్యక్తి అన్నారు. కష్టపడటం అంటే ఇష్టపడే వ్యక్తి అన్నారు. ఈసినిమాలో అతను డాన్స్‌లేకాదు.. మంచి యాక్షన్ సీన్లు కూడ చేశాడని అన్నారు. హీరోగా కూడ తప్పకుండా సక్సెస్ అవుతాడనే నమ్మకం ఉందన్నారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్‌గా వస్తున్న ఈచిత్రాని కి పనిచేసిన యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. చిత్ర నిర్మాతల్లో ఒకరైన తోట రంగారావు మాట్లాడుతూ, సందీప్‌గారు ఈచిత్రంలో నటించటానికి ఒప్పుకోవటం మా అదృష్టమన్నారు. మంచి పేరు తెచ్చే క్యారెక్టర్ ఈసినిమాను కేవలం డబ్బుకోసమే కాకుండా సమాజా నికి మంచి




మెసేజ్ కూడ ఇవ్వాలని నిర్మించామని తెలి పారు.. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు.. సంగీత దర్శకుడు ధృవన్ సూపర్ బ్యాగ్రౌండ్ ఇచ్చారనానరు.. అందరికీ నచ్చే చిత్రమవుతుందని గట్టిగా నమ్ముతున్నామని తెలిపారు. కారర్యక్రమంలో దర్శకుడు రామకృష్ణ కంచి మాట్లాడుతూ, దాదాపు 25 ఏళ్లనుంచి పరిశ్రమలో ఉన్నానని, చాలా శాఖ ల్లో పనిచేశానని తెలిపారు. ఆ అనుభవాన్ని మొత్తం కలిపి ఈ షార్ట్‌కట్ తీయటం జరిగింద న్నారు.. ప్రస్తుతం యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ జీవితాన్ని ఎలా నాశనం చేసకుంటున్నారు.. ఈ దందా వెనుక జరగుతున్న చీకటి కోణాలు ఏంటి? అనేవి ఈచిత్రంలో చూపించటం జరిగింద న్నారు. నిర్మా తలు మేకింగ్‌లో ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.

# మిసెస్ ఇండియాగా 55 యేళ్ల మహిళ !



అందాల పోటీల్లో పాల్గొనేవాళ్లంతా టీనేజర్లు, పెళ్లికానీ వాళ్లే ఉంటారు. ఇటీవల ఇంకాస్త ముందడుగు వేసి పెళ్లైన వాళ్లు కూడా పాల్గొని స్ఫూర్తిగా నిలిచారు. కానీ వాటన్నింటిని దాటి ఐదు పదుల వయసులో అది కూడా ఇద్దరు పిల్లల తల్లి అందాల పోటీల్లో పాల్గొని సత్తా చాటి శభాష్ అనిపించుకుంది. చెప్పాలంటే ఆమె గెలుపు చారిత్రాత్మక విజయానికి నాంది పలికింది.

వివరాల్లోకెళ్తే.. జమ్మూ నగరానికి చెందిన 55 ఏళ్ల రూపికా గ్రోవర్ మోడల్ మిసెస్ ఇండియా వన్ ఇన్ ఏ మిలియన్ 2023 అందాల పోటీల్లో గెలిచి చరిత్ర సృష్టించింది. సక్సెస్‌కి వయోపరిమితి ఉండదని ప్రూఫ్ చేసింది. ప్రతి మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది. ఆమె నటి, వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్. ఆమె నటన, మోడలింగ్ ప్రపంచంలోకి చాలా నిర్భయంగా అడుగుపెట్టి తానెంటో ప్రూఫ్ చేసుకున్నధీశాలి. బాలీవుడ్ దిగ్గజ నటులు అమితా బచ్చన్, రణవీర్‌సింగ్ వంటి లెజెండరీ నటులతో కలిసి పనిచేసింది. అంతేగాదు ఆమె ఇద్దరు పిల్లల తల్లి కూడా.

ఇక రూపిక గ్రోవర్ ఫిట్‌క్లాసిక్, బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ క్లాసిక్, టాలెంటెడ్ క్లాసిక్ వంటి టైటిళ్లను కూడా దక్కించుకున్న టాలెంటెడ్ మహిళ. ఇద్దరు పిల్లల తల్లిగానూ అలాగే తన కెరీర్ పరంగా ఆచంచలంగా దూసుకుపోతూ మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ఆమె కనబర్చిన ఆచంచలమైన నిబద్ధత, అంకితబావాలే ఆ విజయాల పరంపరను తెలియజేస్తున్నాయి. ఆమె విజయగాథ ఎలాంటి పరిస్థితులలోనైరనా తమ గ్రామని వదులుకోకుండా కృషి చేయలని తెలుపుతోంది. దేనిలోనైన విజయ సాధించాంటే అటెన్షన్ ఉంటే చాలు వయసుతో సంబంధం లేదని చాటి చెటి చెప్పింది. ఇక ఈ మిసెస్ ఇండియా వన్ ఏ మిలియన్ అనేది దేశంలో వివాహిత మహిళ కోసం ప్రత్యేకంగా కండెక్ట్ చేస్తున్న అందాల పోటీ. ఇది మహిళలంతా విజేతలే అనే లక్ష్యంగా ఈ పోటీలను పెడుతోంది. తమ కలలను వాస్తవంలోకి తీసుకురాలేకపోయిన మహిళలకు ఇదోక గొప్ప వేదిక. ఈ పోటీల్లో రూపికాగ్రోవర్ చారిత్రాత్మక విజయాన్ని సాధించి మహిళలందరికి ప్రేరణగా నిలిచింది. ఆమెలాంటి ఎందరో మహిళలు ధైర్యంగా తమ కలలను నెరవేర్చుకునేందుకు రూపికా గ్రోవర్ గెలుపే స్ఫూర్తినిస్తుంది. ❑

# జనం మెచ్చిన యువరాణి

దేశంలో రాచరిక వ్యవస్థ కనుమరుగైనప్పటికీ.. రాజ స్థాన్‌లో మాత్రం దాని ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూ ఉంది. ఆ వంశాలకు చెందిన వారు రాజకీయాల్లో అడుగు`పెట్టడం కొత్త కాదు కానీ.. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఎంపికైన జైపుర్ రాజకుమారి దియాకుమారి నేపథ్యం మాత్రం ప్రత్యేకం. అందుకే ఇప్పుడామె పేరు మాత్రం దేశమంతా మారు మోగిపోతోంది.



యువరాణులంటే ఎండపొడ ఎరుగని సుకుమారులనీ, కాలు కందనివ్వని సౌకర్యాలెనో వారి సొంతమని గొప్పగా చెప్పుకొంటాం. చూపు తిప్పుకోనివ్వని ఈ అందాల రాకుమారి దియామాత్రం కాస్త భిన్నం. తన చుట్టూ వైభోగాలెన్నున్నా.. ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం నిత్యం వీధుల్లో తిరుగుతూనే ఉంటారు. జైపుర్ రాజకుటుంబానికి చెందిన దియా తాతయ్య మాన్‌సింగ్ ఆ సంస్థానానికి చివరి మహారాజు, తండ్రి సవాయ్ భవానీ సింగ్ భారతీయ సైన్యంలో బ్రిగేడియర్ హోదాలో పనిచేశారు. దియా వీరి నుంచి వీరత్వాన్నీ, రాచరికపు ఔదార్యాన్నీ పుణికి పుచ్చుకున్నారు. ముగ్గురు పిల్లల తల్లైన ఆమె.. విడాకుల తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఇంకోవైపు వేల కోట్ల రూపాయల ఆస్తుల నిర్వహణను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. వీటిల్లో ఆమె నివాసమైన జైపుర్ సిటీప్యాలెస్, అంబర్‌లోని జైగఢ్ ఫోర్ట్‌తో పాటు రెండు ట్రస్ట్‌లు రెండు పాఠశాలలు, మూడు హోటళ్లు, క్రీడా, వినోద క్లబ్‌లలో పాటు మరెన్నో వ్యాపారాలూ ఉన్నాయి.

**మహిళా సాధికారత కోసం...**

ప్రజల మనసుల్లో స్థానం సంపాదించు కున్నప్పుడే రాచరికంలోనైనా, ప్రజాస్వామ్యం లోనైనా మనుగడ సాధించగలరని నమ్ముతారు దియా. అందుకే, మహిళా సాధికారతను పెంపొందించడానికీ, సాంస్కృతిక కళలకు పూర్వవైభవం తీసుకురావడానికీ కృషి చేస్తున్నారు. మరుగున పడిన కళలకు పునరుజ్జీవం ఇవ్వాలనే ఆలోచనలతో తన తండ్రి ప్రారంభించిన 'ఫ్రెండ్స్ ఆఫ్ మ్యూజి యం'కు ప్రోత్సాహం అందిస్తున్నారు. వైభవం కోల్పోయిన గుణిజనఖానా సంప్రదాయాన్ని పునరుద్ధరించారు. రాజస్థాన్ ఐ బ్యాంక్ సొసైటీ, హెచ్ఐవి నిర్మూలన కోసం సంస్థలను ఏర్పాటుచేయడంలో కీలకంగా వ్యవహరించారు. తన పేరు మీద 'ప్రిన్సెస్ దియా కుమారి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. ఇందుకోసం స్వయం సహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జి) ఏర్పాటు చేసి, నైపుణ్య శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలనూ, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. పల్లెలు స్వయం సమృద్ధి చెందేలా కార్యక్రమాలెన్నో రూపొందించారు. కమ్యూనిటీ హెల్త్ ఇనిషియేటివ్ 'కో ఎయిడ్'ను తీసుకొచ్చి ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాలను చేపడుతున్నారు. వేలమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ❑

# 26వ పాశురం

**మాలే! మణివణ్ణా! మార్గళి నీరాడువాన్,**
**మేలైయార్ శెయ్‌వనకళ్ వేండువన**
**కేట్టియేల్, ఞాలత్తైయెల్లామ్ నడుంగ ముఅల్వన,**
**పాలన్నవణ్ణత్తు ఉన్‌పాఞ్చశన్నియమే,**
**పోల్వనశంగమ్‌గళ్ పోయ్‌ప్పాడుడైయనవే,**
**శాలప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే,**
**కోళవిళక్కే కొడియే వితానమే,**
**ఆలినిలైయాయ్! అరుళేలో రెమ్బావాయ్.**

## తిరుప్పావై



**భావం:** ఆశ్రితులను కాపాడువాడా. మణినిపోలిన శరీర కాంతి గలవాడా. మంచి స్వభావము కలవాడా, మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగల పాంచజన్యమును పోలిన శంఖములు, పెద్దదైన 'పర' యనువాద్యము మంగళ గానము చేయు భాగవతులు, మంగళ దీపములు, ధ్వజమున్ను మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణుణ్ణి ప్రార్థిస్తున్నారు.

**ఫలం:** 'పరమపదం లభిస్తుంది' ❑

# వ్యధ

# తక్షణం చికిత్స చేయించండి ..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా చిన్నమాట చెప్పినా, సలహా ఇచ్చినా చున్నీతో గొంతు బిగించుకుని చనిపోతానంటుంది. చిన్నతనం నుంచి కొంత మొండితనం ప్రదర్శించేది. బిటెక్‌లో చేరినప్పటి నుంచి ఆత్మహత్య చేసుకుంటానని అంటోంది. కాలేజి నుంచి ఇంటికి రాగానే తన గదిలోకి వెళ్ళిపోతుంది. ఎవరితోను ఏ విషయం మాట్లాడదు. ఆమెకు ఎదురు చెప్పితే విరుచుకుపడుతుంది. ఇంటర్ వరకు బాగానే చదివింది. ఇప్పుడు బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. రాను రాను ఆమె ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. స్నేహితులతో కూడ సరిగా మాట్లాడదు బంధువులు ఇంటికి వచ్చినా పట్టించుకోదు. ఉదయం బద్ధకంగా నిద్రలేచి, బలవంతంగా సిద్ధమై కాలేజికి వెళుతుంది. ఇంటికి రాగానే గదిలో బందీ అవుతుంది. ఆమెలో ఏదో మాసిక సమస్య ఉందని భావించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లడానికి ప్రయత్నించాము. అయితే తనకు ఏ రోగమూ లేదని, ఎక్కడికీ రానని గట్టిగా చెప్పింది. బలవంతం చేస్తే చున్నీ గొంతుకు బిగించుకుంటుందన్న భయంతో వదిలేశాము. మాకు ఇద్దరూ అమ్మాయిలే ఈమె పెద్దది, చిన్నమ్మాయి పదవతరగతి చదువుతుంది. చిన్నమ్మాయి చాలా చలాకీగా ఉంటుంది. ఇంటికి రాగానే ఇంటి పనుల్లో సాయం చేస్తుంది. మావారు ఒక సంస్థలో మేనేజరుగా ఉన్నారు. ఇంటిలో ఎలాంటి సమస్యలు లేవు. అలాగే మా ఇరుకుటుంబాలలో ఎవరికి ఇలాంటి మానసిక స్థితిలేదు.ఆమె మాత్రం ఎందుకు ఇలా ప్రవర్తిస్తోందో అర్థం కావడం లేదు. ఆమె ఎత్తు అయిదు అడుగుల మూడు అంగలాలు, బరువు 55 కిలోలు ఉంది. నెలవారీ రుతు క్రమం కొద్ది ఆలస్యం అవుతుంది. ఆమె ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఈ సమస్యకు తగిన సూచనలు పరిష్కారమార్గాలు చెప్పండి. - ఒక సోదరి, నాయుడుపేట



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో మానసిక సమస్య ఉందని భావించాలి. అందరిలా కాకుండా అసహజంగా లేదా తేడాగా ప్రవర్తించడాన్ని సమస్యగానే భావించాలి. అయితే వ్యక్తిత్వం, ప్రవర్తనాలోపం, మానసిక సమస్యల ఒక్కోసారి ఒకేలాగ కనిపిస్తుంది. అలాంటి వారిని చూసినపుడు వారు అంతే అనేవారు కొందరు ఉంటారు. వ్యక్తిత్వం, ప్రవర్తన వారి దృక్పథం, ఆలోచనా విధానం, నమ్మకం, విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. మానసిక రుగ్మతలు తలెత్తిన వారిలో హార్మోన్ల అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. హార్మోన్ల లోపం వల్ల వారి ప్రవర్తన, ఆలోచనల్లో తేడాలు కనిపిస్తాయి. కొంత మంది విచిత్రంగా, మరికొంత మంది విపరీత ధోరణి ప్రదర్శిస్తు ఉంటారు.కాబట్టి మానసిక నిపుణులు వివిధ పరీక్షలు చేస్తే ప్ప లోపం ఎక్కడ ఉందో కచ్చితంగా చెప్పలేము. వ్యక్తిత్వం, ప్రవర్తనలో లోపం ఉండే కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకుని రావచ్చు. అయితే పుట్టుకతో వచ్చేకొన్ని లక్షణాలను మార్చడం కొంత కష్టమనే చెప్పాలి. రుగ్మతలు ఉంటే మాత్రం చికిత్స తప్పనిసరి. చికిత్సలో కూడ రకాలు ఉంటాయి. మందులు అవసరంలేని చికిత్సలు, మందులతో కూడిన చికిత్సలు ఉంటాయి. ఒక మోస్తరు రుగ్మతలను మందులు లేకుండా తగ్గించే వీలుంటుంది. దీనికి కొన్ని రకాల పద్ధతులుంటాయి. అయితే సమస్య కొంత తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అంటే మందులు కూడా వాడాలి. కొన్ని రుగ్మతలకు దీర్ఘకాలం మందులు వాడాల్సి ఉంటుంది. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె ఏదో తీవ్రమైన మానసిక రుగ్మతతో బాధ పడుతున్నదని భావించాలి. సహజంగా మనషులు ఎవరూ ఒంటరిగా గదిలోనే ఉండటానికి ఇష్టపడరు. అలా ఎవరైనా ఉన్నారు అంటే తీవ్రమైన డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా ఇతర రుగ్మతలు ఉన్నాయని భావించాలి. ప్రతి దానికి ఆత్మహత్య చేసుకుంటానని చెదిరించడం, గదికే పరిమితం కావడం మానసిక రుగ్మత లక్షణంగానే భావించాలి. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించి, చికిత్స ప్రారంభించండి. ❑

# ఫ్లవర్ రంగోలీ





పూలు పూసే... ముగ్గుల్లో..
తెలుగువారికి పండగంటే సంక్రాంతే. ఈ పెద్దపండక్కి ముగ్గులతోనే నిండుదనం. వాకిలినే కాదు. ఇంటి మొత్తాన్ని రంగవల్లులతో నింపేద్దాం అనుకొనే వారికోసం రూపొందించినవే ఈ రంగోలీ ఫ్లవర్ మ్యాట్స్. కృత్రిమ పూలతో తయారుచేసిన ఈ మ్యాట్స్‌ని హాల్, వరండా, మెట్లపై ఉంచితే ఇంటికి పండగ కళ ఇట్టే వచ్చేస్తుంది.
మీకూ సమయం కలిసొస్తుంది
మరెందుకు ఆలస్యం..







# ఇవి సంక్రాంతికే ఎందుకు చేసుకుంటారు?

పండుగలంటే పెద్దవాళ్లు పూజలలో బిజీ అయిపోతరు. పిల్లలు ఆటలకి సిద్ధమైపోతారు. కానీ సంక్రాంతికి మాత్రం చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ.. అరిసెల చుట్టూ మూగుతారు. ఏ పండుగలోనూ కనిపించని అరిసెలు ఒక్క సంక్రాంతికి మాత్రమే ఎందుకు గుర్తొస్తాయి?

సంక్రాంతి అంటే పంటల పండుగ అని తెలిసిందే! ఈ సమయంలోనే ధాన్యం చేతికొస్తుంది. కానీ చేతికొచ్చిన ధాన్యాన్ని వాడుకోవడం కుదరదు. ఎందుకంటే కొత్త బియ్యం ఓ పట్టాన జీర్ణం కాదు. దాన్ని తినడం వల్ల కడుపు నొప్పి ఖాయం. ఇదే సమయంలో మార్కెట్లోకి వచ్చే బెల్లం పరిస్థితీ ఇంతే! అందుకే కొత్త బియ్యాన్ని దంచి, దానికి కొత్త బెల్లాన్ని జోడించి అరిసలు చేసుకుంటారు.



బియ్యాన్ని దంచడం వల్ల, బెల్లాన్ని ముదురుపాకం పట్టడం వల్లా.. ఏ తేడా చేయవు. తెలుగు రాష్ట్రంల్లో బెల్లం, బియ్యం కలిపి అరిసలు చేసుకుంటారు. తెలంగాణలో బియ్యపు పిండితోనే సకినాలు చేసుకుంటారు. అరిసెలైనా, సకినాలైనా.. వీటిలో నువ్వులు కూడా ఉండాల్సిందే దీనికి ఓ కారణం లేకపోలేదు. సంక్రాంతికి చలి చాలా ఎక్కువగా ఉంటుంది. రథసప్తమి నుంచి నిదానంగా, ఉక్కపోత మొదలవుతుంది. ఇలా మారుతున్న వాతావరణానికి తగినట్లు మన శరీరాన్ని సిద్ధం చేసేందుకు.. నువ్వులు ఉపయోగపడతాయి. అందుకే సంక్రాంతి జరుపుకొనే బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్థాన్‌లలో కూడా నువ్వులతో చేసిన పిండి వంటలనే తింటారు. తమిళనాడులో సంక్రాంతికి కొత్త బియ్యం బెల్లాన్ని కలిపి చక్కెర పొంగలిని చేసుకుంటారు. అక్కడ సంక్రాంతిని 'పొంగల్'అని పిలుచుకోవడానికి కారణం ఇదే! ఒడిషాలో కూడా కొత్త బియ్యంతో చౌలా అనే పిండివంటను చేసుకుంటేనే సంక్రాంతి పూర్తయినట్లు లెక్క. ఒకే పండుగని దేశంలో చాలా చోట్ల చేసుకుంటున్నా.. ప్రతి ప్రాంతంలోనూ ఒకేరకమైన ఆహారాన్ని ఉపయోగించి వేర్వేరు పిండివం టలు చేసుకోవడం ఒక్క సంక్రాం తికే కనిపి స్తుంది. అంటే మన పెద్దలంతా ఒకేలా ఆలోచించే వారన్న మాట. సంక్రాంతికి అరిసెలతో పాటు గారెలు కూడా చేసుకుంటారు. ఇలా గారెలు వండుకోవ డం వెనుక కూడా ఓ కారణం కనిపిస్తుంది. మినుము లతో చేసే గారెలు, సంక్రాంతి సమయంలో ఉండే చల్లదనాన్ని ఎదుదర్కొనేందుకు సాయ పడతాయి. సంక్రాంతి తర్వాత మాఘ మాసంలో మొదలయ్యే పొలం పనులు, పెళ్లి పనులలో పాల్గొనేందుకు తగినంత శక్తినిందిస్తాయి. ఇదీ సంక్రాంతి పిండి వంటలు చేసుకో వడం వెనుక ఉన్న కారణం ❑

# రాజీ పడకుండా లాగించేద్దాం !

శీతకాలంలో మన జీర్ణవ్యవస్థ మందకొడిగా ఉంటుంది. అందువల్లే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసు కోమంటారు పోష కాహార నిపుణులు.



అలాగని నోరు కట్టేసుకోనక్కర్లేదట. బరువు అదుపులో ఉంచుతూ, రుచిలో రాజీ పడ కుండ ఉన్నాయంటూ వాటిని మనకోసం సూచిస్తున్నారు.


- వేయించిన గుమ్మడి గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం మెండుగా ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంతో పాటు శరీరానికి కావాల్సిన వెచ్చదనాన్నీ అందిస్తాయి. ఇందుకోసం రెండు చెంచాల గుమ్మడి గింజల్లో పావుచెంచా ఆలివ్ నూనె వేసి దోరగా వేయించాలి. ఆపై కొద్దిగా దాల్చినచెక్క పొడి, కొంచెం ఉప్పు చల్లి తింటే సరి. ఈ సాయంకాలం స్నాక్ నోటికి భలే రుచినిస్తుంది.
- శీతగాలికి సాయంకాలం కారంగా తినాలనిపిస్తోందా? డ్రైఫ్రైట్స్‌ని కాస్త నెయ్యిలేకుండా వేయించి పైన కొంచెం దాల్చినచెక్క, జాజికాయ, జీలకర్ర పొడి, కొద్దిగా ఉప్పు చల్లి తినండి. నోటికి రుచిగా ఉండటమే కాదు అతి ఆకలినీ నియంత్రిస్తాయి.
- కరకరలాడేలా స్నాక్స్ తినాలనిపిస్తే.. చిలకడదుంపలను గుండ్రని ముక్కలుగా కోసి ఆలివ్ నూనె వేసి వేయించండి. చివరగా సముద్రపు ఉప్పు చల్లితే సరి. ఎంత బాగుంటాయో. బి 12 పుష్కలంగా ఉండే ఈ దుంప ఆరోగ్యాన్నీ కాపాడుతుంది.
- ఉడికించిన సోయాబీన్స్‌పై కాస్త ఉప్పు, కారం చల్లి తింటే సరి. వీటిల్లోని ప్రొటీన్లు, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగించి బరువును అదుపులో ఉంచుతాయి.
- బాదం పాలల్లో చెంచా చొప్పున నానబెట్టిన చియాగింజలు, దానిమ్మ, ఖర్జూరం వేసి సాయంత్రం వేళ తీసుకోండి. తియతీయని ఈ డిజర్ట్‌లో పోషకాల మోతాదు ఎక్కువే. ముఖ్యంగా ఇందులో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను, శక్తినీ అందిస్తాయి. ❑

# చిలగడదుంప కట్‌లెట్

**కావలసినవి :** చిలగడ దుంపలు - పావుకేజీ (ఉడికించి, తొక్కతీసి, మెత్తగా చేయాలి), పచ్చి మిర్చి-4 (ముక్కలు చేయాలి), కొత్తిమీర- అరకప్పు, పుదీనా - గుప్పెడు అకులు, సెనగపిండి- ఒక కప్పు, ఉప్పు- తగినంత, నూనె -తగినంత.

**తయారీ :** స్టౌమీద బాణలిలో నూనె కాగాక పచ్చి మిర్చి వేసి వేయించాలి. - ఉడికించిన చిలగడ దుంప ముద్ద వేసి బాగా వేయించాలి - కొత్తిమీర వేసి మరోమారు కలపాలి - సెనగపిండి, ఉప్పు జతచేసి మరోమారు కలియబెట్టి దింపేయాలి. - చేతికి కొద్దిగా నూనెరాసు కోవాలి. - తయారుచేసి ఉంచుకున్న మిశ్ర మాన్ని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుని వడలా ఒత్తి పక్కన ఉంచాలి. - స్టౌ మీద పాన్ ఉంచి నూనె వేసి వేడయ్యాక, తయారుచేసి ఉంచుకున్న కట్‌లెట్‌లను వేసి రెండు వైపులా దోరగా కాల్చుకోవాలి - టొమాటో సాస్‌తో తింటే రుచిగా ఉంటాయి. ❑

# ముత్యాల ముగ్గు



చుండేరి ఆకాంక్ష
హైద్రాబాద్



15 చుక్కలు
3 వరుసలు, 3 వరకు సరి చుక్కలు




# అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు భారత్ రెడీ

## నేడు మొహాలిలో తొలి టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనను విజయంతోముగించిన టీమిండియా స్వదేశంలో మరో పోరుకు సిద్ధం అయింది. ఆఫ్ఘనిస్తాన్‌తో గురువారం ప్రారంభం అవుతున్న మూడు టి20ల సిరీస్‌తో టీమిండియా పట్టుసాధించేలక్ష్యంతో ఉంది. మొహాలి వేదికగా జరిగే తొలి టి20తో ఈ సిరీస్‌ప్రారంభం అవుతుంది. ఈఏడాదిజూన్‌లో జరిగే టి20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడుతున్న ఏకైక టి20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వన్డేప్రపంచకప్ నేపథ్యంలోనే 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీ, ఈసిరిస్‌తో టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారు. అయితే తొలి టి20కి కోహ్లీ దూరం అయ్యాడు. 16 మందితో కూడి జట్టును సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. కెఎల్‌రాహుల్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. గాయాలబారినపడిన సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్ పాండ్యా, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలు ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. మానసిక సమస్యలతో బ్రేక్‌తీసుకున్న ఇషాన్‌కిషన్‌కు కూడా ఈసిరీస్‌కు ఛాన్స్ రాలేదు. ఆతనిప్లేస్‌లో సంజుశాంసన్‌ను తీసుకున్నారు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్‌లు బరిలోకి వస్తారు. గిల్‌కు బదులు యశస్వికే ఛాన్స్ ఇచ్చారు. ఇక శుభ్‌మన్ గిల్ ఫస్ట్‌డౌన్‌లో బానయటింగ్‌కు వస్తాడు. ఆతనికి తిలక్‌వర్మనుంచి పోటీ ఉంది. ఇద్దరిలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. వికెట్‌కీపర్‌గా సంజూ శాంసన్ బరిలోకి వస్తుంటే ఆరోస్థానంలో రింకూసింగ్, ఏడోప్లేస్‌లో ఆల్‌రౌండర్‌శివమ్‌దూబేలు వస్తున్నారు.

స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్; స్పెషలిస్టు స్పినర్ కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు. పేసర్లుగా అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లకు ఛాన్స్ వచినచంది. శుబ్‌మన్‌గిల్, తిలక్‌వర్మకు ప్రాధాన్యత ఇస్తే యశస్వితోపాటు శివమ్‌దూబే బెంచ్‌కేపరిమితం అవుతాడు. భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, రవిబిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లుంటారు.





## ఐసిసి టెస్టు ర్యాంకుల్లో స్టార్ క్రికెటర్ల జోరు

**దుబాయి:** ఐసిసి టెస్టు ర్యాంకుల్లో భారత స్టార్ ఆటగాళ్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు దూసుకొచ్చారు. కేప్‌టౌన్‌లో సఫారీలను ఆటాడేసుకున్న బౌలర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, సిరాజ్‌లు కూడా మెరుగైన స్థానాలు సాధించారు. గతవారం విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. ఇపుడు మరో మూడు ర్యాంకులను మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో కొనసాగాడు. కేప్‌టౌన్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 46 పరుగులుచేసాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ చాలా రోజుల తర్వాత టాప్ పదిస్థానాల్లోకి వచ్చాడు. నాలుగు స్థానాలు ఎగబాకి పదోర్యాంకుకు చేరాడు. ఇదే టెస్టులో సెంచరీ సాధించిన ఐడెన్ మార్‌క్రమ్ ఏకంగా తొమ్మిదిస్థానాలు ఎగబాకి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో కేన్ విలియమ్స్ 864 పాయింట్లుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో భారత ఆటగాళ్ల హవా కొనసాగిస్తున్నారు. టాప్ పదిలో ముగ్గురు టీమిండియా పేసర్లు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ 863 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాపై అదరగొట్టిన జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం మెరుగుపడి నాలుగోర్యాంక్‌సాధించాడు. రవీంద్ర జడేజా ఒకస్థానం కిందకువెళ్లి ఐదోర్యాంకులో ఉన్నాడు. రెండో టెస్టులో అదరగొట్టిన సిరాజ్ ఏకంగా 13 స్థానాలు మెరుగుపడి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 434 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ 341 పాయింట్లతో తొలిరెండుస్థానాల్లో ఉన్నాడు.

## అఫ్ఘాన్‌తో తొలి టి20కి కింగ్ కోహ్లీ దూరం

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ తన ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోజరిగే తొలి టి20కి ఆతడు దూరం అవుతున్నాడని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ చెప్పాడు. టి20 ప్రపంచకప్ 2022 తర్వాత పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా తరపున కోహ్లీ ఒక్క మ్యాచ్‌కూడా ఆడలేదు. ఆ టోర్నీలో భారత్ సెమీస్‌లోనే నిష్క్రమించిన నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మతో కలిసి టి20 జట్టుకు దూరంగా ఉన్నాడు. ఐపిఎల్‌తో టి20ల్లో టచ్‌లోనే ఉన్నా టీమిండియా తరపున సిరీస్ ఆడలేదు. కోహ్లీ ప్లేస్‌లో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్ వంటి ఐపిఎల్ ఆటగాల్లు అరంగేట్రంచేసారు. టి20 ప్రపంచకప్ జట్టులో చేరే లక్షనయంగా ముందుకు సాగుతున్నారు. స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కు ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండానయ, నంబర్‌వన్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ గాయాలకారణంగా దూరం కావడంతో సెలక్టర్లు రోహిత్ కోహ్లీతోచర్చలుజరిపారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రంగంలోకి దిగి వీరిద్దరి పునరాగమనానికి ఒప్పించాడు. అందుకు తగినట్లుగానే ఆఫ్ఘన్‌తో సిరీస్‌కు ప్రకటించిన జట్టులో రోహిత్, కోహ్లీపేర్లుకనిపించాయి. వీరి రీ ఎంట్రీని కొందరు సమర్థిస్తుంటే మరికొందరు విమర్శిస్తున్నారు. గురువారం నుంచి ఈ సిరీస్ మొదలవుతోంది. అయితే వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తొలిమ్యాచ్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. చివరి రెండు టి20లకు అందుబాటులోకి వస్తాడని తెలిపాడు. రోహిత్‌శర్మ మాత్రం ఆదినుంచే ఈసిరీస్‌లో భాగస్వామి అవుతాడని ద్రవిడ్‌వెల్లడించాడు.

## ఆటలోనే పోటీ.. శత్రువులం కాదు..

### -ఆసీస్ కెప్టెన్ ఆలీసా హీలీ



**మెల్‌బోర్న్:** భారత్‌లో ఆస్ట్రేలియా మహిళాజట్టుపరనయటన ముగిసింది. ఏకైక టెస్టులో టీమిండియా విజయం సాధిస్తే వన్డేలు, టి20లత సిరీస్‌లను ఆసీస్‌కైవసంచేసుకంది. కంగారూల జట్టుమూడో టి20మ్యాచ్‌లో గెలిచి సిరీస్ దకినకంచుకున్నది. ఈక్రమంలోనే కెప్టెన్ ఆలీసా హీలీ భారత మహిళల క్రికెట్‌జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఆసక్తికరంగా మాట్లాడింది. మైదానంలో తనపై హర్మన్‌ప్రీత్ విసిరిన బంతిపై మీడియా ప్రశ్నలకు హీలీ స్పందిస్తూక్రికెట్ అంటే పోటీ ఉండే గేమ్. మైదానంలో మా ఇద్దరిపాత్రలువేరు. మాదేశాలు గెలిపించేందుకు కెప్టెన్లుగా మేం చేయాల్సింది చేస్తాం. ఇదంతా అకనకడివరకే. మైదానం వెలుపలికి వచ్చామంటే మా మధ్య ఏమీ ఉండదు. అందరూ అనుకుంటున్నట్లు మేం శత్రువులం కాదని నవ్వుతూ జవాబిచ్చింది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా చివరిమ్యాచ్‌లో భారత్‌పై ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. టెస్టులో బ్యాటింగ్‌చేస్తున్న హీలీని రనౌట్‌చేసే లక్ష్యంతో హర్మన్‌ప్రీత్ బంతిని విసిరింది. బంతి హీలీ తలను తాకుతుండగా ఆమె బ్యాట్‌తో అడ్డుకుంది. దీనితో హీలీని ఔట్‌గా పరిగణించాలని హర్మన్ అప్పీలుచేసింది. ఫీల్డ్ అంపైర్ తిరసనకరించారు. ఈ తీరుతో హర్మన్, హీలీలమధ్య శత్రుత్వం ఉన్నట్లు వార్తలు వచ్చేసాయి.

## ఉప్పల్ స్టేడియంలో బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుక

**న్యూఢిల్లీ:** బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుకలను ఈసారి హైదరాబాద్‌లో ఏర్పాటుచేస్తోంది. ఈనెల 23వ తేదీ హైదరాబాద్‌లో ఈ వేడుక నిర్వహించాలని బిసిసిఐ కౌన్సిల్ నిర్ణయించింది. టీమిండియాతోపాటు ఇంగ్లండ్ జట్టు ఆటగాళ్లు కూడా వస్తారు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఈనెల 25నుంచి ఉప్పల్‌వేదికగా భారత్ ఇంగ్లండ్‌మధ్య తొలిటెస్టు జరుగుతుంది. అవార్డుల వేడుక సమయానికి ఇంగ్లండ్ ఆటగాళ్లు హైదరాబాద్‌లోనే ఉంటారు.

అందుకే వారినికూడా ఆహ్వానిస్తున్నారు. బోర్డు కార్యదర్శిజైషా అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు లేఖలు రాసారు. ఈప్రతిష్టాత్మక కార్యక్రమం దేశంలోని అత్యుత్తమ క్రికెటర్ల విజయాలను గుర్తించి వారిని గౌరవించే వేదిక. బిసిసిఐ వార్షిక అవార్డులు మాకు ఎప్పటికీ ప్రత్యేకస్థానమే. అద్భుతమైన క్రికెట్‌పట్ల శ్రేష్ఠత, అంకితభావం, అభిరుచికి ప్రతీకగా నిలుస్తాయి. క్రికెట్ హీరోలను అందించడంలో మీరుచేసిన సహకారానికి ధన్యవాదాలు అని జైషా పేర్కొంటూ అవార్డుల వేడుక అంశాన్ని బహిరంగపరిచారు.

## నేపాల్‌క్రికెటర్‌కు ఎనిమిదేళ్ల జైలు



**ఖాట్మండు:** మైనర్‌పై అత్యాచారం కేసులో నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ సందీప్ లామిచానేకు ఎనిమిదేళ్ల జైలుశిక్ష పడింది. ఈ కేసులో ఆతడిని గత డిసెంబరులో దోషిగా తేల్చిన ఖాట్మండు జిల్లాకోర్టు తీర్పు వెలువరించింది. 2022 ఆగస్టులో ఖాట్మండులోని ఒక హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారంచేసాడని ఓమైనర్ బాలికకోర్టును ఆశ్రయించింది. దీనితోపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. అరెస్టు అయిన సందీప్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎనిమిదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పింది. లెగ్‌స్పిన్నర్ లామిచానే నేపాల్‌జాతీయ జట్టులోస్టార్‌క్రికెటర్‌గా ఎదిగాడు. కెప్టెన్‌గా బాధ్యతలునిర్వహించాడు. మైనర్‌పై అత్యాచార ఆరోపణలు రావడంతో ఆతడిపై నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ సస్పెండ్‌చేసింది. ఆతడు మొత్తం 51 వన్డేలు ఆడి 112 వికెట్లు, 52 టి20ల్లో 98 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌లో ఆడిన తొలి నేపాలి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2018, 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడి 13 వికెట్లు తీసాడు.

# వాణిజ్యం

## నేవీకి 'దృష్టి 10 స్టార్‌లైనర్' డ్రోన్లు..

**ముంబై, జనవరి 10:** భారత్ నౌకా దళ శక్తి సామర్థ్యాలను మరింత పెంపొందించేలా నేవీ చేతికి సరికొత్త డ్రోన్ అందుబాటులోకి వచ్చింది. సముద్రంలో నిఘా కోసం ప్రత్యేకంగా డిజైన్ చేసిన దృష్టి డ్రోన్‌ను బుధవారం చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్ ఆవిష్కరించారు. నౌకాదళ అవసరాలకు అనుగుణంగా ఈ మానవరహిత వైమానిక వాహనంను ప్రత్యేకంగా డిజైన్ చేయించామని వివరించారు. ఈ డ్రోన్‌తో నౌకాదళ నిఘా సామర్థ్యం మరింత పెరుగుతుందని హరికుమార్ తెలిపారు. హైదరాబాద్‌లోని అదానీ ఎయిరోస్పేస్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇంటెలిజెన్స్, నిఘా, గూఢచర్య (ఐఎస్ఆర్) కార్యకలాపాలలో దేశ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు, సముద్ర జలాల్లో భారత ఆధిపత్యం కొనసాగేందుకు తాజా ఆవిష్కరణ తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఐఎస్ఆర్ టెక్నాలజీలో స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందన్నారు. 'దృష్టి' చేరికతో భారత నౌకా దళం శక్తి సామర్థ్యాలు



మరింత పెంపొందుతాయని, నిఘా, గూఢచర్యం విషయంలో నేవీ మరింత పట్టు సాధిస్తుందని చెప్పారు. రక్షణ రంగానికి సంబంధించి చిన్న తరహా ఆయుధాల తయారీ విభాగంలో తొలి ప్రైవేట్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీని హైదరాబాద్‌లో అదానీ గ్రూప్ చేపట్టనుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దేశీయంగా డ్రోన్ల తయారీ, నిర్వహణ చేపట్టనున్నట్లు అదానీ గ్రూప్ ఓ ప్రకటనలో తెలిపింది. రక్షణ శాఖ అవసరాలకు అనుగుణంగా డ్రోన్లను తయారు చేయడంతో పాటు కౌంటర్ డ్రోన్ వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొంది. దృష్టి డ్రోన్ ప్రత్యేకతల విషయానికి వస్తే, ఏకధాటిగా 36 గంటల పాటు గాలిలోనే ఉంటూ నిఘా పెట్టగల సామర్థ్యం దీని సొంతం. దీంతోపాటు 450 కిలోల వరకు పేలోడ్‌ను మోసుకెళ్లేలా ఈ క్రడోన్ తట్టుకుంటూ, ఎలాంటి వాతావరణంలోనైనా గాల్లోకి లేచేలా ఈ డ్రోన్‌ను తయారు చేసినట్లు తెలిపింది.

## ఎప్పటికీ రిలయన్స్ గుజరాతీ కంపెనీయే..


**ముంబై, జనవరి 10:** ప్రస్తుతం దేశంలోని బడా వ్యాపారులందరూ కలిసి పెట్టుబడులపై ప్రకటనలు చేస్తున్న ఈవెంట్ వైబ్రంట్ గుజరాత్ సమ్మిత్ 2024. ఇందులో భాగంగా ముఖేష్ అంబానీ తన మూలాలను గుర్తు చేసుకున్నారు. ధీరూభాయ్ స్థాపించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎప్పటికీ గుజరాతీ కంపెనీగానే మిగిలిపోతుందని అంగీకరించారు. వైబ్రంట్ గుజరాత్ సమ్మిట్ యొక్క ప్రతి ఎడిషన్‌లో తాను పాల్గొన్నానన్నారు. తన చిన్న తనంలో తండ్రి ధీరూభాయ్ చెప్పిన మాటలను గుర్తుచేసుకుంటూ, గుజరాత్ మీా మాతృ భూమి, గుజరాత్ ఎప్పుడూ అలాగే ఉండాలని చెప్పారన్నారు. 7 కోట్ల మంది గుజరాతీల




కలలను నెరవేర్చేందుకు రిలయన్స్‌లోని ప్రతి వ్యాపార సంస్థ ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. తానొక గుజరాతీ అయినందుకు గర్విస్తున్నానని అంబానీ ప్రసంగంలో అన్నారు. రానున్న కాలంలో రిలయన్స్ గణనీయమైన పెట్టుబడులు పెట్టేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. 2030 నాటికి రాష్ట్రంలోని సగం గ్రీన్ ఎనర్జీ అవసరాలను తీర్చడంలో ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ధీరూభాయ్ అంబానీ గిగా కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతోందని, రిలయన్స్ జియో ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన 5జి మౌలిక సదుపాయాలను పూర్తిచేసిందన్నారు. 5జి ఎనేబుల్డ్ ఎఐ విప్లవాలు గుజరాత్ ఆర్థిక వ్యవస్థను ఉత్పాదకత, మరింత సమర్థవంతంగా, ప్రపంచవ్యాప్తంగా పోటీగా మారుస్తాయని అన్నారు. రానున్న కాలంలో ఎఐ సాంకేతికత వైద్యులు, ఉపాధ్యాయులు, రైతులకు మేలు చేకూరుస్తుందన్నారు. అలాగే రిలయన్స్ రిటైల్ నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందచేస్తుందని, గుజరాత్‌లోని రైతులకు సాధికారత కల్పిస్తుందని అంబానీ హామీ ఇచ్చారు.

## గుజరాత్‌లో అదానీ రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు..

**ముంబై, జనవరి 10:** బిలియనీర్, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ 2024లో బుధ వారం ప్రసంగించారు. ఈ క్రమంలో రానున్న 5 యేళ్ల కాలంలో పెట్టుబడులపై కీలక ప్రకటన చేశారు. పోర్ట్స్ నుంచి పవర్ వరకు అనేక రంగాల్లో వ్యాపారం చేస్తున్న సంస్థ లక్ష ఉద్యోగాల కల్పనలో భాగంగా రూ.2 లక్షల కోట్లను గుజరాత్‌రాష్ట్రంలో ఇన్వెస్ట్ చేయనున్నట్లు గౌతమ్ అదానీ ప్రకటించారు. మునుపటి సమ్మిట్‌లో 2025 నాటికి తమ సంస్థలు రూ.55వేల కోట్లకుపైగాపెట్టుబడులు రాష్ట్రంలో పెడతాయని అన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ.50వేల కోట్ల మార్కును దాటినట్లు అదానీ వెల్లడించారు. దీని ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా 25వేల ఉద్యోగాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌ను బలోపేతం చేయడానికి అదానీ గ్రూప్ సోలార్ ప్యానెల్స్, గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్స్, విండ్ టర్బైన్‌లతో సహా గ్రీన్ సప్లై చెయిన్‌లను విస్తరిస్తున్నట్లు అదానీ పేర్కొన్నారు. అతిపెద్ద సమగ్ర, పునరుత్పాదక ఇంధన పర్యావరణ వ్యవస్థను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. గుజరాత్ కచ్ఛ్‌లోని ఖవ్దా జిల్లాలో ప్రపంచంలోనే 30 గిగావాట్ల సామర్థ్యం కలిగిన అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను అదానీ గ్రూప్ నిర్మిస్తోందని పేర్కొన్నారు. 2014 నుంచి భారత్ జిడిపి 185 శాతం, తలసరి ఆదాయం 165 శాతం పెరిగాయని అదానీ వెల్లడించారు. గుజరాత్ సమ్మిట్ విజయవంతమైన కార్యక్రమమని అన్నారు. గత కొంత కాలంలో కొనసాగుతున్న ప్రపంచ రాజకీయ వైరుధ్యాలు, కరోనా మహమ్మారి ఉన్న పరిస్థితుల్లోనూ విజయం సాధించడాన్ని కొనియాడారు. అలాగే జి20 గ్రూప్ ఆఫ్ నేషన్స్‌లో గ్లోబల్ సౌత్‌ను చేర్చినందుకు అదానీ గ్రూప్ బాస్ కూడా ప్రధాని నరేంద్రమోడీని అభినందించారు. జనవరి 12 వరకు కొనసాగనున్న సమ్మిట్ థీమ్ 'గేట్‌వే టు ఫ్యూచర్'గా ఉంది.



## అతిపెద్ద స్టీల్ కర్మాగారం అక్కడే: లక్ష్మీ మిట్టల్

**గాంధీనగర్, జనవరి 10:** స్టీల్ మ్యానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆర్సెలర్ మిట్టల్ చైర్‌పర్సన్ లక్ష్మీ మిట్టల్ వైబ్రెంట్ గుజరాత్ సమ్మింట్ వేదికగా అతిపెద్ద ప్రకటన చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద కర్మాగారం ఏర్పాటుపై కామెంట్ చేశారు. కంపెనీ గుజరాత్ హాజీరాలో ప్రపంచంలోనే అతిపెద్ద స్టీల్ తయారీ కేంద్రాన్ని 2029 నాటికి నిర్మిస్తుందని ప్రకటించారు. ఉక్కు తయారీ మొదటి దశ 2026 నాటికి పూర్తవుతుందని, రెండవ దశ అవగాహన ఒప్పందం (ఎంఒయు) ద్వారా గుర్తించబడినది అన్నారు. రెండవ దశ 2029 నాటికి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. దీని పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యం 24 మిలియన్ టన్నులుగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హాజీరాలో ఏర్పాటవుతున్న కేంద్రం ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు తయారీ సైట్‌గా మారిందన్నారు. ఈ విస్తరణ కార్యక్రమాన్ని 2021లో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 2022లో ఆర్సెలర్ మిట్టల్ ఆర్మ్ ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ దేశం స్టీల్ ప్లాంట్ సామర్థ్యాన్ని 15 ఎంటికి పెంచడానికి సుమారు 60వేల కోట్ల రూపాయల పెట్టుబడిని ప్రకటించిన విషయం విదితమే. ఉక్కు తయారీలో నూతన సాంకేతికత, కొత్త యుగ యంత్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తిని పెంచడం దీని లక్ష్యంగా ఉంది. హాజీరాలో ఉక్కుతయారీ ప్రదేశాన్నివిస్తరించడం పారిశ్రామిక వృద్ధికి భారత నిబద్ధతకు అనుగుణంగా ఉందని అన్నారు. ఉక్కు మాత్రమే కాక పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో కూడా కార్పొరేషన్ పెట్టుబడులు పెడుతుందని ఆర్సెలర్ మిట్టల్ చైర్‌పర్సన్ చెప్పారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 10:** వరుసగా మూడో సెషన్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, దేశీయంగా వెల్లువెత్తిన కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో బుధవారం సెన్సెక్స్ 271.50 పాయింట్లు పెరిగి 71,657.71 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 73.90 పాయింట్లు పెరిగి 21,618.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.04 రూపాయలుగా నిలిచింది. సిప్లా, రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఓఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, భారత్ పెట్రోలియం, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## భారీగా క్షీణించిన బిట్‌కాయిన్

**వాషింగ్టన్, జనవరి 10:** హ్యాకింగ్ కారణంగా బిట్‌కాయిన్ ధర మంగళవారం ఒడుదుడుకులకు గురైంది. అమెరికా మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ కమిషన్ (ఎస్ఇసి) ఎక్స్ ఖాతాను (అమెరికా కాలమానం ప్రకారం) మంగళవారం సాయంత్రం దుండగులు హ్యాక్ చేశారు. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లపై తప్పుడు పోస్టు పెట్టారు. 'అన్ని రిజిస్టర్డ్ నేషనల్ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసుకోవడానికి బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లకు అనుమతి మంజూరు చేస్తున్నాం' అని దానిలో పేర్కొన్నారు. ఆ పోస్టు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. దీనిపై ఎస్ఇసి, చైర్మన్ గ్యారీ జెన్సలర్ తన వ్యక్తిగత ఎక్స్ ఖాతాలో స్పందించారు. ఎస్ఇసి ఖాతా హ్యాక్ అయినట్లు ప్రకటించారు. దానితో తప్పుడు పోస్టు పెట్టినట్లు వివరణ ఇచ్చారు. బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లను ఎస్ఇసి



అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఆ పోస్టును కూడా తొలగించామన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. వాస్తవానికి అమెరికాలో స్పాట్‌బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌లకు అనుమతిపై ఈ వారం ఎస్ఇసి నుంచి కీలక ప్రకటన వస్తుందని ఇన్వెస్టర్లు అంచనా వేస్తున్నారు. చాలా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు ఇప్పటికే దీనిపై ఎస్ఇసికి పలు మార్లు విజ్ఞప్తి చేశాయి. అదే సమయంలో ఎక్స్‌లో పోస్టు రావడంతో మార్కెట్లో బిట్‌కాయిన్ ధర ఏకంగా 2 వేల డాలర్లు పెరిగి, 48 వేల డాలర్లకు చేరింది. ఆ తర్వాత ఎస్ఇసి చైర్మన్ వివరణతో తిరిగి 46 వేల డాలర్లకు చేరుకొంది.

## 'క్యూబా' లో 500% పెరిగిన పెట్రోల్ ధర

**హవానా, జనవరి 10:** కరీబియన్ దేశం క్యూబా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ద్రవ్యలోటును తగ్గించుకునేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే పెట్రోల్ ధరలను 500శాతానికిపైగా పెంచుతున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించడంతో దేశ ప్రజలు షాక్‌కు గురయ్యారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ పెంపు అమల్లోకి రానున్నట్లు క్యూబా ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం అక్కడ లీటర్ పెట్రోల్ ధర 25 క్యూబన్ పెసోలుగా (అక్కడి డబ్బుల పేరు) ఉండగా, తాజా నిర్ణయంతో అది 132 పెసోల అంటే భారత్ కరెన్సీలో దాదాపు రూ.450కు పైమాటే. ఇక ప్రీమియం పెట్రోల్ ధర 30 పెసోల నుంచి 156 పెసోలకు పెరగనుంది. దీనిపై క్యూబా ఆర్థిక మంత్రి రెగ్యురో మాట్లాడుతూ, 'రానున్న రోజుల్లో డీజిల్, ఇతర ఇంధన ధరలు కూడా పెరగనున్నాయి. నివాస సముదాయాలకు విద్యుత్ ఛార్జీలను కూడా 25శాతం పెంచుతున్నాం' అని వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి చమురు కొనుగోలు చేసేందుకు విదేశీ కరెన్సీని పెంచుకోవాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం కొన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని అమెరికా డాలర్లతో మాత్రమే ప్రజలు కొనుగోలు చేసేలా నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. క్యూబాలో గతంలో ఇంధనాన్ని సబ్సిడీ ధరలకు విక్రయించేవారు. కరనా మహమ్మారితో అక్కడి ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఇటీవలి కాలంలో ఈ దేశంపై అమెరికా ఆంక్షలను కఠినతరం చేసింది. ఫలితంగా సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.